VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

"విశాలాంధ్ర" చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44–00	రు. 58–00
6 నెలలకు	22–00	29–00
3 నెలలకు	11–25	14–50
నెలకు	3–75	5–00

నంపుటి 19 సంచిక 20] విజయవాడ 8—4—1969 మంగళవారం [6 పేజీలు 12 పై.

సికింద్రాబాద్‌లో తిరిగి ఆర్.టి.సి. బస్సులపై దుండగుల దాడి

పోలీసులచే మరో 137 మంది ఆందోళనాకారుల అరెస్టు

హైదరాబాద్, ఏప్రిల్ 7

సికింద్రాబాద్‌లో నేడు ప్రత్యేక తెలంగాణా ఉద్యమానికి చెందిన దుండగులు ఒక ఆర్. టి. సి బస్సుకు నిప్పుపెట్టారు మరో ఆరు బస్సులను ధ్వంసం చేశారు.

పోలీసులు నేడు నగరంలోని వివిధ ప్రాంతాలలోను మరో 137 మంది ఆందోళనా కారులను అరెస్టు చేశారు.

గత శుక్రవారం పోలీసు కాల్పులు జరిగినతోట తెలంగాణా ఆందోళనాకారులు నేటి ఉదయం ఒక ఆర్. టి. సి. బస్సుకు నిప్పంటించారు.

ఈ ప్రాంతంలో ఉద్రిక్తత వ్యాపించి వుంది. సాయుధపోలీసులుకాపలాకాస్తున్నారు.

బస్సుకు ఎక్కువనష్టం జరగకముందే మంటలు ఆర్పివేసినట్లు పోలీసులు చెపుతున్నారు.

బస్సుల రాకపోకలు రద్దు

హైదరాబాదు. సికింద్రాబాదులలోనికొన్ని ప్రాంతాలలో ఆర్. టి. సి. బస్సులపైకాళ్ళు విసిరిన సంఘటనలు జరిగినందువల్ల బస్సులను నడపడం ఉపసంహరించుకున్నారు

రెండు డబుల్ డెక్కర్లు. నాలుగు యితర బస్సులగాజు కిటికీలను ఆందోళనాకారులు ధ్వంసం చేశారు.

ఈ సందర్భంగా పోలీసులు నలుగురిని కస్టడీలోకి తీసుకున్నారు.

వరంగల్‌లో అరెస్టులు

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంకింద వరంగల్‌లో ఈ రోజు ఉదయం 18 మందిని పోలీసులు అరెస్టు చేసారు. వీరిలో ఇద్దరు మున్సిపల్ కౌన్సిలర్లు. కొంతమంది వ్యాపారస్తులు ఉన్నారు.

ప్రజా సమితి కార్యకర్తలు, విద్యార్థి నాయకులను పోలీసులు నిన్న సాయంత్రం 22 మందిని అరెస్టు చేశారు. హన్మకొండ పందయితీ సమితి అధ్యక్షులు శ్రీ ఎం. సత్యనారాయణకూడా ప్రివెంటివ్ డిటెన్షన్‌చట్టం కింద అరెస్టయ్యారు.

తెలంగాణ ఉద్యమ నాయకుల్ని అరెస్టు చేసి నందున నిరసనగాను, సికింద్రాబాద్ కాల్పులలో మరణించిన వారికి సానుభూతిగా నేడు వరంగల్, హన్మకొండ, భాజీపేటలలో పూర్తి హర్తాళ్ జరిగింది

అన్ని వ్యాపార సంస్థలు, దుకాణాలు మూతపడ్డాయి.

పోలీసు ఉన్నతాధికారులు పట్టణం నలుమూలల్ని సందర్శిస్తున్నారు. సాయుధ పోలీసుల కావలా ఎక్కువచేశారు.

అజాంజాహీ మిల్లు కార్మికులు ఈ రోజు పనిలోకి ప్రవేశించలేదు. సికింద్రాబాద్‌లో జరిగిన పోలీసు కాల్పులను. వివక్షణా రహితంగా జరిగిన అరెస్టులను ఖండిస్తూ వరంగల్ జిల్లా, పట్టణ కమ్యూనిస్టు కార్యదర్శులు శ్రీయుతులు కొంరయ్య, గోపాలరావు, ఎం. కాళిదాసు ఒక తీర్మానం చేసారు. రాష్ట్రప్రభుత్వం రాజీనామా చేయాలని డిమాండు చేశారు.

మున్సిపల్‌కౌన్సిలర్ శ్రీ భూపతి కృష్ణమూర్తి, అమరనాథ్, ఇతర తెలంగాణా వాదులు అరెస్టయిన వారిలో వున్నారు.

ఆర్. టి. సి బస్ దగ్ధం

ఖమ్మం, ఏప్రిల్ 7

కొవ్వూరు - హైదరాబాద్ ఆర్. టి. సి. బస్సును గతరాత్రి యిక్కడ ప్రత్యేక తెలంగాణా వాదులు దగ్ధంచేశారు.

ఒక మల్టీపర్పస్ హైస్కూలు రికార్డు రూంను కూడా తగులపెట్టారు. పట్టణంలో పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది.

ఖమ్మంలో అఖిలపక్ష సదస్సు వాయిదా

అధికారులు అనుమతిని నిరాకరించిన ఫలితంగా

ఏప్రిల్ 8 వ తేదీన (రేపు) యిక్కడ జరుగనున్న అఖిలపక్ష సదస్సు వాయిదా పడింది.

పట్టణంలో 144 వ సెక్షన్ ఉన్నదని, అందుచేత సదస్సుకు అనుమతిని జిల్లా కలెక్టరు, పోలీసు అధికారులు నిరాకరించారు. సిరిమాహాలులో సమావేశం జరుపడానికికూడా అనుమతి యివ్వలేదు.

అందుచేత సదస్సును వాయిదా వేయడం తప్పనిసరి అయిందని సదస్సు నిర్వాహకులు తెలియజేశారు.

పరీక్షల వాయిదాకై డిమాండ్

హైదరాబాదు, ఏప్రిల్ 7

తెలంగాణా హైస్కూళ్ళలో పబ్లిక్ పరీక్షలను వాయిదా వేయాలని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్, హైదరాబాదు స్టూడెంట్సు యూనియన్ నేడొక ప్రకటనలో డిమాండ్ చేశాయి.

గత 3 మాసాలుగా, విద్యార్థులను తప్పు మార్గానవట్టించిన ఆందోళన ఫలితంగా పాఠశాలలు వాస్తవంగా మూతబడివున్నాయి. సిలబస్ పూర్తికాలేదు. అందుచేత పబ్లిక్ పరీక్షలను, వార్షిక పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.

బ్రహ్మానందరెడ్డిపై సభా హక్కుల తీర్మానం

— లోక్ సభలో

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

తెలంగాణా సమస్యపై పార్లమెంటరీ కమిటీ నియామకం విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చేశారని చెప్పబడుతున్న ప్రకటనపై శ్రీ మధులిమాయె లోక్ సభలో నేడొక హక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఆయన ప్రతిపాదనను సభలోని 25 మంది సభ్యులు లేచి బలపరచారు. అనుమతిమీద సభ్యులు తమ విధి నిర్వహణను కొనసాగించకుండా ఆంధ్ర ముఖ్యమంత్రి ప్రకటన అటంకం కలిగించిందని శ్రీ లిమాయే వాదించారు.

తెలంగాణా పరిస్థితులను ఎరికలించేందుకు గాను పార్లమెంటు సభ్యులతో ఒక కమిటీని నియమించాలన్న ప్రతిపాదనపై మాట్లాడుతూ అలా చెయ్యడం రాష్ట్ర వ్యవహారాల్లో జోక్యం కలిగించు కోవడమేనని ఆంధ్ర ముఖ్యమంత్రి చెప్పినట్లు వెలువడిన వార్తను శ్రీ లిమాయే పేర్కొన్నారు.

తెలంగాణా ప్రజల ప్రయోజనాల రక్షణకై ఏర్పాటుచెయ్యబడిన తెలంగాణా ప్రాంతీయ కమిటీచేసిన సూచనలను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నలుమార్లు తిరస్కరించిందనీ, తద్వారా, నిర్దిష్టమైన అంశాలపై ప్రాంతీయ కమిటీ సలహాలివ్వవలసిందిగా 1958 లో వెలువడిన రాష్ట్రపతి ఉత్తర్వును ధిక్కరించారనీ శ్రీ లిమాయే విమర్శించారు.

ప్రభుత్వానికి ప్రాంతీయ కమిటీకి మధ్య అభిప్రాయభేదాలేవైనా వచ్చినప్పుడు, ప్రభుత్వాజ్ఞలను ప్రాంతీయ కమిటీ వ్యతిరేకించిన సందర్భాల్లో గవర్నరు తన అధికారాలను వినియోగించి ప్రభుత్వాజ్ఞలను రద్దుచేసే అవకాశం వుంది. రాష్ట్రపతి సలహాతో గవర్నరుపై యీ ప్రత్యేక బాధ్యత ఉంది.అయ్యా, యిక్కడేనండీ పార్లమెంటు ప్రసక్తివచ్చేది, అన్నారు లిమాయే.

పరిస్థితిని తగులబెట్టిన బ్రహ్మానందరెడ్డి గారు. దాన్ని పార్లమెంటు చక్కబరచకుండా అడ్డుకోజాలరని అన్నారాయన.

శ్రీ లిమాయే ప్రసంగానికి కాంగ్రెస్ సభ్యులు పలుమార్లుఅడ్డుతగిలారు. ఒకదశలో యీవేవి రికార్డులో నమోదు చేయబడవని డిప్యూటిస్పీకరు శ్రీ ఖాడిల్కార్ అన్నారు స్పీకరు నిరోధించినా తాను మాట్లాడాలని శ్రీ కె. నారాయణరావు పట్టుబట్టారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిపై ప్రతిపాదించిన సభహక్కుల తీర్మానం లోక్‌సభ మూజువాణీ ఓటింగుతో వీగిపోయింది.

ప్రత్యేక తెలంగాణా వ్యతిరేక సదస్సు

నల్లగొండ జిల్లా చిట్యాలలో

హైదరాబాద్, ఏప్రిల్ 7

నల్లగొండజిల్లా చిట్యాలలో, సకలేకల్లు పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీరావు దండ్రారెడ్డి అధ్యక్షతన నిన్న (8 వ తేదీన) చిట్యాలలో విశాలాంధ్ర సమైక్యతా సాధన సదస్సు జరిగింది.

ఈ సదస్సులో 600 మంది వరకు ప్రతినిధులు పాల్గొన్నారు.

శాసనసభలో మార్క్సిస్టుపార్టీ పక్ష నాయకులు శ్రీ భీమిరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రత్యేకతెలంగాణా రాష్ట్రముకావాలనే ఆందోళనవెనుక భూస్వాములు తదితర దోపిడీదారులు వుండటాన్నిబట్టి చూస్తే ఇది ప్రజా సమస్యల పరిష్కారానికి జరిగినఆందోళనకాక పాలకవర్గంలో పదవుల పరిష్కారాలకు సంబంధించినసమస్యగా తెలుస్తుంది.

ప్రత్యేక తెలంగాణా ఏర్పడిన మాత్రాన ప్రజల సమస్యలు పరిష్కారమవవు. కనుక సకల పాపాలకు కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించాల్సివుంది. విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీకావాలని ఆంధ్రప్రదేశ్‌లో ఆందోళన చేస్తే 32 మంది తమ నిండుప్రాణాలను ఇచ్చినప్పటికీ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు జాతరచేయలేదు. అలాంటిది రాష్ట్రమునుంచి చేయబడి చిన్నదోన తెలంగాణా రాష్ట్రము ఏర్పడితే ఈ రాష్ట్ర ప్రజల హక్కులను ఈ బడా భూస్వామ్య, పెట్టుబడిదారులు మన్నిస్తాయా?

అందువలన తెలంగాణా హక్కుల రక్షణలు అమలు జరగాలన్నారు.

పరిశ్రమలు ప్రాజెక్టులు నెలకొల్పబడాలన్నారు. నిరుద్యోగము రూపుమాపేటట్లు చేయాలన్నారు. విశాలాంధ్రలో గల నాలుగున్నర కోట్ల ప్రజలు సమైక్యముగా పోరాడి సమిష్టిగా తమ రాష్ట్రాన్ని అందునా వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధిచేయాలని, అందుకు అటంకముగావున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదింపి, విశాలాంధ్ర రాజ్యాన్ని స్థాపించడముద్వారానే సాధ్యమౌతుంది

నల్లగొండజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ధర్మభిక్షం ప్రసంగిస్తూ తెలంగాణా రక్షణలు అమలు జరుగ లేదన్నారు. అభివృద్ధి సాధించబడ లేదన్నారు. అందుకు ఈ ప్రభుత్వానిదే బాధ్యత అని అన్నారు.

ఆనాడు విశాలాంధ్ర ఏర్పడాలని ప్రజలంతా ఆందోళన చేస్తుంటే ప్రత్యేక తెలంగాణా కావాలన్న శక్తులేవైతే వున్నాయో, ఇప్పుడు ఆ శక్తులే పరల పేర్పాటం నినాదాలు లేవదీశారని, వారి కోరిక ప్రకారము ఏర్పడిన తెలంగాణాలో తిరిగి తమ పూర్వకాలపు దొరల పరిపాలన జులుం సాగించుకొనాలని వుప్పొంగుతున్నారని అన్నారు.

ఆ తరువాత శాసనసభ్యులు శ్రీ రాఘవరెడ్డి ప్రత్యేక తెలంగాణా ఏర్పాటువల్ల సంభవించే దుష్ఫలితాలను వివరించారు.

సదస్సులో శ్రీయుతులు రామచంద్రారెడ్డి, కె. రామచంద్రారెడ్డి జి వెంకటేశంలు కూడా మాట్లాడారు.

తీర్మానం

ప్రత్యేక తెలంగాణా నినాదాన్ని వ్యతిరేకిస్తూ విశాలాంధ్ర సమైక్యతను బలపరుస్తూ కాంగ్రెసు ప్రభుత్వము గద్దె దిగాలని పేర్కొంటూ శ్రీ రాఘవరెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానమును సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది.

నిషేధాజ్ఞల ధిక్కారానికి ప్రజాసమితి పిలుపు

హైదరాబాద్, ఏప్రిల్ 7

బుధవారంనాడు జరిగే ప్రజా సత్యాగ్రహం సందర్భంగా నిషేధాజ్ఞలను ధిక్కరించి, అరెస్టు కావలసిందిగా తెలంగాణా ప్రజాసమితి నేడొక్కడ ప్రజలకు పిలుపిచ్చింది.

సమితి అడ్‌హాక్ కమిటీ జరిపిన సత్వర సమావేశంలో ప్రజాసమితి కార్యకర్తలు చిన్న బారికలతో బాటు విద్యార్థుల అరెస్టులను ఖండించింది

గురువారం నాడు తెలంగాణా సమస్యపై చర్చలు జరిపేందుకుగాను ప్రధాని ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి చర్చల్లో లోక్‌సభ స్పీకర్ శ్రీ నీలం సంజీవరెడ్డి పాల్గొనడంలో నిజౌచిత్యాన్ని ఎన్. ఎన్. పి. నాయకుడు శ్రీ బద్రి విశాల్‌పిట్టీ ప్రశ్నించాడు.

అలా జరిగినట్లయితే స్పీకరు నిష్పాక్షికత వట్ల అనుమానాలు రేకెత్తుతాయనీ. కాగా, ప్రధాని స్పీకరు పదవిస్థానాన్ని వివాదాస్పదం చెయ్యరాదనీ శ్రీ పిట్టీ అన్నాడు.

నిరశన విరమణకు శ్రీ కొండా లక్ష్మణ్ నిర్ణయం

హైదరాబాదు, ఏప్రిల్ 7

తాను సాగిస్తున్న నిరవధిక నిరాహార దీక్షను రేపటి నుంచి విరమిండానికి నిర్ణయించుకున్నట్లు శ్రీ కొండా లక్ష్మణ్ నేడు ప్రకటించాడు.

శాంతి భద్రతల రక్షణలో విఫలమైన రాష్ట్రప్రభుత్వం

వెంటనే బర్తరఫ్ చేయాలని శ్రీ సత్యనారాయణరెడ్డి ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 7

ఢిల్లీలో ఈ నెల 10 వ తేదీన ప్రధాని ఏర్పాటు చేస్తున్న ముఖ్య మంత్రుల సమావేశంపై ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి వ్యాఖ్యానిస్తూ, రాష్ట్ర మంత్రులు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయడమే ఢిల్లీ చర్చలు ఫలవంతం కావడానికి మొదటి వరతని పేర్కొన్నారు.

రాజ్యాంగాన్నిసవరించకుండా తెలంగాణా రక్షణలకు చట్టబద్ధమైన హామీలుకల్పించడం సాధ్యం కాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు అయోమయ పరిస్థితిని కల్పించిందని, కనుక కేంద్రప్రభుత్వం ముందుకువచ్చి రాజ్యాంగాన్ని సవరించి రాజకీయ, ఆర్థిక, పరిపాలనా గ్యారంటీలను అమలు జరపాలన్నారు.

ప్రత్యేక తెలంగాణావాదుల దౌర్జన్యాలు అంతకంతకూ మితిమీరుతున్నాయని, రాజకీయంగా రాష్ట్ర పరిపాలన స్థంభించిపోయిందని శ్రీ రెడ్డి పేర్కొంటూ, రాష్ట్రంలో శాంతి భద్రతలు నెలగొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ధైర్యం లేదన్నారు.

ప్రస్తుత పరిస్థితులలో, తెలుగు ప్రజలు ఐక్యతను రాష్ట్రసమగ్రతనుపరిక్షించేందుకు, తెలంగాణా ప్రజా న్యాయ సమ్మతమైన కోర్కెలకు ప్రస్తుత మంత్రి వర్గాన్ని తొల

(మిగతా 3 వ పేజీలో)

ప్రధానితో ప్రదేశ్ కమ్యూనిస్టు నాయకులచర్చలు

రాష్ట్రపరిస్థితిపై

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి నేటి ఉదయం ప్రధాని ఇందిరా గాంధీని కలుసుకుని ప్రత్యేక తెలంగాణా ఉద్యమ పరిణామాలపై చర్చలు జరిపారు.

ఆంధ్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు రావి నారాయణరెడ్డి. రాజశేఖరరెడ్డి వై. వి. కృష్ణారావు, మక్దుం మొహిద్దీన్ ప్రధానిని కలుసుకున్నారు.

జంటనగరాల్లో శాంతి సంఘాల ఏర్పాటు

హైదరాబాద్, ఏప్రిల్ 8

ఖైరతాబాద్‌లో గురువారం, శుక్రవారం జరిగిన సమావేశంలో తెలుగునాడు శాంతి సమితి పేరిట జంట నగరాలలోని పేర్వేరు ప్రాంతాలలో శాంతి భద్రతల రక్షణకు శాంతి సంఘాలు ఏర్పడ్డాయి. ఈ సమావేశాలకు పేర్వేరు కాలనీలకు, ప్రాంతాలకుచెందిన ప్రముఖులు, అడ్వకేట్లు, ఇంజనీర్లు, వ్యాపారస్తులు, విద్యాధికులు హాజరైనారు.

రాష్ట్ర సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ పసల సూర్యచంద్రరావు అధ్యక్షత వహించారు. నగరంలో శాంతి భద్రతల పరిస్థితి దిగజారిపోయి అందరకు భయాందోళనలు కలిగిస్తున్న విషయాన్నిగురించి వీరు చర్చించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న మృదు వైఖరే ఈ దౌర్జన్య విధ్వంసక చర్యలకు కారణమని వీరు భావించారు.

కేంద్ర సారథ్య సంఘంలో శ్రీ కె. వి. రెడ్డి, శ్రీ వి. ఆర్ కృష్ణంరాజు, శ్రీ వి గోవిందచౌదరి, శ్రీ డి. కె. రావు, శ్రీ టోయి భీమన్న, శ్రీ ఆర్. వి. రామారావు, శ్రీ జి. చంద్రశేఖరం సభ్యులు.

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం

నగర కమ్యూనిస్టు సమితి విమర్శ

హైదరాబాద్, ఏప్రిల్ 7

రాష్ట్రాన్ని యెదుర్కొంటున్న కీలక సమస్యల విషయంలోయింతకాలంతాత్సారం చేసి, శ్రీ దేవన్‌గారి ఆశీర్వాదంతో చివరకు యిప్పుడు కాలంచెల్లిన అరెస్టులు మొదలైన నిర్బంధ విధానాలకు పూనుకొంటున్న రాష్ట్ర ప్రభుత్వం నాలుగుకోట్ల తెలుగువారి విశ్వాసాన్ని కోల్పోయిందని నగర సమితి తన తీర్మానం పేర్కొంది. తెలంగాణా, ఆంధ్రప్రాంతాల ప్రజల దృష్టిలో బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం గడ్డెమీద ఉండటమే దుస్సహంగాను సమస్యా పరిష్కారానికి ప్రధానమైన ఆటంకంగాను తయారైందని నగర కమ్యూనిస్టు సమితి విమర్శించింది.

వెనుకబడిన యీ ప్రాంతపు కార్మిక ప్రజల ప్రయోజనాలవల్ల ఆకర్షితులైన విద్యార్థులు, యువజనులు, చిత్తశుద్ధికలిగిన వర్తకులు, పారిశ్రామికులు యీ సత్యాగ్రహంలో విరివిగాపాల్గొని, యీప్రభుత్వాన్ని గద్దెదించటానికి తోడ్పడ వలసిందిగా నగర సమితి విజ్ఞప్తి చేసింది.

ఈ నెల 4 వ తేదీన పోలీసు కాల్పుల్లో అసువులు బాసిన ముగ్గురు వ్యక్తుల కుటుంబాలకు నగరసమితి తన సానుభూతి తెలియజేసింది. ఈ దుర్ఘటనపై విచారణ జరగాలని డిమాండ్ చేసింది.

అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు

ప్రత్యేక తెలంగాణా ఆందోళనకై

హైదరాబాదు, ఏప్రిల్ 7

ప్రత్యేక తెలంగాణాకొరకు ఆందోళన గావిస్తున్న వివిధసంస్థలకు చెందిన 30 మంది ప్రతినిధులతో అడ్‌హాక్ కమిటీ ఏర్పడింది. దీనికి పోషకులు సూజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి పోషకులు.

ఈ అడ్‌హాక్‌కమిటీకి అధ్యక్షులుగా ప్రాంతీయకమిటీ మాజీ అధ్యక్షులు శ్రీ కె. అచ్యుతరెడ్డి ఎన్నికయ్యారు.

ఈ ఉద్యమాన్ని ప్రజాఉద్యమంగా మార్చడానికి కృషిచేస్తామని శ్రీ కె. అచ్యుతరెడ్డి ప్రకటించారు.

తెలంగాణా రక్షణలను అమలు పరిస్తే ప్రస్తుత తెలంగాణా ఆందోళన పరిష్కారం కాగలదా అన్న విషయంపై తెలంగాణా కాంగ్రెసు వాదులు కొందరు సమావేశమై నేడు సుదీర్ఘ చర్చలు జరిపారు.

ఇంతవరకూ నాము మాత్రంగా వున్న ఈ కమిటీ, తెలంగాణా ఆందోళన ప్రారంభమైన తరువాత ప్రముఖంగా నేడు సమావేశమైంది

నిక్కిద్రాబాదులో గత శుక్రవారం జరిగిన కాల్పులను ఖండిస్తూ, కాల్పులపై న్యాయ విచారణ జరపాలని కమిటీడిమాండుచేసింది.

ప్రాంతీయ కమిటీ చైర్మన్ శ్రీ జె. చొక్కారావు సమావేశానికి అధ్యక్షత వహించారు. కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, తెలంగాణాకు చెందిన మంత్రులు, శాసనసభ్యులు సమావేశానికి హాజరయ్యారు

సమావేశం అసంపూర్తిగా ముగిసింది కార్యవర్గం తిరిగి నేటి సాయంత్రం సమావేశమవుతుంది.

పలంటీర్ల సమీకరణకై సిద్దిపేట శాఖ కృషి

సిద్దిపేటలో నిన్న జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు బద్దం ఎల్లారెడ్డి (పార్లమెంటు సభ్యుడు). అరుట్ల రామచంద్రారెడ్డి, మెదక్ జిల్లాపార్టీ కార్యదర్శి శ్రీ గురవారెడ్డిగారలు రాష్ట్ర పరిస్థితులను, 12 అంశాల పార్టీ కార్యక్రమాన్ని సభ్యులకు వివరించారు.

సమావేశానికి శ్రీ బి. బాలిరెడ్డి అధ్యక్షత వహించారు

తెలంగాణా ఎస్. జి. వో. సంఘ అధ్యక్షులు శ్రీ కె. ఆర్. ఆమోస్ అరెస్టువల్ల జనరల్‌బాడీ సమావేశం నిరసనను తెలియజేసింది అరెస్టులు ప్రస్తుత సమస్యను పరిష్కారమార్గం కావనికూడ అభిప్రాయపడింది.

శాంతి భద్రతలు అదుపులో లేవు

ఆశాభావం

హైదరాబాదు, ఏప్రిల్ 7

ప్రస్తుత తెలంగాణా సమస్యకు పరిష్కారమార్గాన్ని కనుగొనడంలో ఢిల్లీలో జరుగుతున్న ఉన్నతస్థాయి చర్చలు పరిష్కారాన్ని సాధిస్తాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నేడిక్కడ తన ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

ఢిల్లీనుంచి తిరిగివచ్చిన శ్రీ బ్రహ్మానందరెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఢిల్లీ సమావేశానికి అవసరమైన వారిని ఆహ్వానించే విషయం ప్రధానికి సంబంధించినదని, ప్రస్తుత పరిస్థితులు వివరంగా, నిర్దిష్టంగా, ప్రయోజనపూరితంగా చర్చించడానికి బహుశా కొద్దిమంది వ్యక్తులతో అంటే ఇరవై డజనుమందితో కూడిన సమావేశం కావచ్చునని ఆయన అన్నారు.

కొంతమంది సూచించినట్లుగా తెలంగాణా వ్యక్తిముఖ్యమంత్రిగా ఉంటే పరిస్థితి తేలికపడుతుందా అన్నదిక్కుప్రశ్నకు సమాధానమిస్తూ అదిచాల వ్యక్తిగతమైనదని ఆయన చెప్పారు.

తెలంగాణా సమస్యకు రాజకీయ పరిష్కారాన్ని గురించి అడుగగా ఉన్నయం వెనుకాడితే రాజకీయాలు ఉన్నాయనే విషయం స్పష్టంగా బయటపడతున్నదని ముఖ్యమంత్రి అన్నారు

నిన్న జరిగిన అరెస్టులు ఢిల్లీ చర్చలతో సంబంధంలేదని, పరిస్థితిని శీఘ్రపరచడానికి చేసిన అరెస్టులు కావని శాంతి, భద్రతలను కాపాడటానికే ఈ అరెస్టులు సాగించామని ఆయన తెలిపారు.

లోక్‌సభ స్పీకరు శ్రీ సంజీవరెడ్డి రాష్ట్రంలో తప్పనిసరిగా వర్తించిన తత్వని, పరిష్కారానికి తన స్నేహితులతో మాట్లాడుతున్నట్లు రాష్ట్రంలో ఆశాజనక వాతావరణం నెలకొనేటట్లు చేయడానికి తనకేమీ అభ్యంతరంలేదని ఆయన అన్నారు.

తెలంగాణా ప్రాంతంలో లారీ రవాణాకు తీవ్రఆటంకం

లారీ యజమానుల ఆందోళన

విజయవాడ, ఏప్రిల్ 7

ప్రత్యేక తెలంగాణా ఉద్యమం వలన ఆంధ్ర-తెలంగాణాల మధ్య లారీరవాణాకు తీవ్ర అవరోధం ఏర్పడింది తెలంగాణా మీదుగా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ లకు వెళ్లే లారీ రవాణా కూడా చాలావరకు దెబ్బతిన్నది

ఆంధ్రప్రాంతం నుండి తెలంగాణా జిల్లాలకు, నాగపూర్, చోలాపూర్ తదితర ప్రాంతాలకు జనవరా సంచులు. కొబ్బరి, సిమెంటు, ఇనుము, పూరగాయలు, ఎండ్లు వగైరాలు లారీలద్వారా సైదమెత్తున ఎగుమతి అవుతాయి. ఆ ప్రాంతాల నుండి ఆంధ్ర జిల్లాలకు అవసరాలు, ధనియాలు ఉల్లిపాయలు, మిర్చి, పిండి మున్నగునవి లారీల ద్వారా వస్తాయి.

ప్రత్యేక తెలంగాణా ఆందోళన సందర్భంలో అనేకపర్యాయాలు లారీలను అటకాయించడం, తగులబెట్టటంతో లారీలకు అరక్షిత పరిస్థితి ఏర్పడి - సరకు ఎగుమతి దిగుమతులు బాగా తగ్గిపోయాయి.

గత మూడు రోజులుగా ఈ ఆందోళన ఉధృతం అవడంతో హైదరాబాద్, వరంగల్, నాగపూర్, చోలాపూర్ మొదలైన ప్రాంతాలకు లారీరవాణా పూర్తిగా స్తంభించిపోయింది

వరంగల్ ప్రాంతం నుండి ఆంధ్ర ప్రాంతానికి వచ్చే అవరాలు మున్నగునవాటిని ఈ అరక్షిత పరిస్థితుల వలన లారీమీద పంపకుండా రైళ్ళ ద్వారానే పంపుతున్నారు.

లారీరవాణా ఈ విధంగా దెబ్బతినడంతో. లారీయజమానులుతీవ్రాందోళనచెందుతున్నారు

ప్రధానికి కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుల లేఖ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

రాష్ట్ర పరిస్థితిపై ఏప్రిల్ 10 వ తేదీన జరుగనున్న ఉన్నతస్థాయి సమావేశానికి ప్రముఖమైన వ్యక్తులను ఆహ్వానించకుండా వదిలివేసినందుకు ముగ్గురు కాంగ్రెసు పార్లమెంటుసభ్యులు ప్రధానికి రాసిన లేఖలో తమ విచారాన్ని వ్యక్తం చేశారు.

సమావేశానికి శ్రీయుతులు కొండా లక్ష్మణ్, కె. అచ్యుత రెడ్డి, పి. నరసింగరావు, డి. సంజీవయ్య గారలను ఆహ్వానించాలని వారు కోరారు.

శ్రీయుతులు జె రమాపతి, జె రామేశ్వరరావు, ఆర్. సురేందర్ రెడ్డిలు తమ లేఖలో పీని వదిలివేయటంతో కాంగ్రెస్‌లోని ఒక వర్గానికి ప్రాతినిధ్యం లేకుండా పోతుందని అన్నారు.

రాష్ట్రపతి పాలనకై రిపబ్లికన్ పార్టీ డిమాండ్

బొంబాయి, ఏప్రిల్

ఆంధ్రప్రదేశ్‌లో మామూలు పరిస్థితి నెలకొల్పడానికి రాష్ట్రపతి పాలనను విధించాలని రిపబ్లికన్ పార్టీ జాతీయకార్యనేత డిమాండ్ చేసింది.

తెలంగాణా సమస్యపై, ఇటీవల జరిగిన సంఘటనలను పరిశీలించడానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఒక ఉన్నత కార సంస్థను నియమించాలని ఆ తీర్మానంలో కేంద్రాన్ని కోరారు.

జెకోస్లోవాక్ సేనల జోక్యానికి సమర్థన

కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి తీర్మానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

గత ఆగస్టులో జెకోస్లోవేకియాలో వార్సా రాజ్యాల సేనలు జోక్యంచేసుకోవటం ఆ పరిస్థితులలో అవివార్యమూ, సమర్థనీయమూ అని కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితినేడు తీర్మానించింది.

ఆ తర్వాత జరిగిన సంఘటనలు పై విషయాన్ని ధృవపరుస్తున్నాయని కూడా జాతీయ సమితి తన తీర్మానంలో తెలియజేసింది.

జాతీయ సమితి సమావేశం గత మూడు రోజులుగా జరుగుతున్నది.

కొన్ని నెలల క్రితం పార్టీ అంతరంగిక చర్చల నిమిత్తం పంపిణీ చేయబడిన రెండు అధికార పత్రాల ప్రాతిపదికపైన జాతీయ సమితి, రెండురోజులపాటు చర్చలు జరిపిన అనంతరం, ఆ సమస్యపైన 150మాటలతో కూడిన ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

జెకోస్లోవేకియా సమస్యపై జాతీయ

[మిగతా 3 వ పేజీలో]



ఆంధ్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీస్

ఆంధ్రా సర్కిల్ టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ సిబ్బంది యూనియన్ కార్యదర్శి దరఖాస్తుపై

హైదరాబాదు, ఏప్రిల్ 7

న్యాయమూర్తులు శ్రీ జగన్మోహనరెడ్డి, శ్రీ సాంబశివ రావులతో కూడిన ఆంధ్ర హైకోర్టు డివిజన్ బెంచ్ ఆంధ్ర ప్రభుత్వానికి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజుకు, నలుగురు యితరులకూ అడ్వకేట్ జనరల్ ద్వారా మొన్న (4-4-69) ఒక నోటీసు జారీచేసింది. ఈ నెల 14 తేదీలోగా జవాబివ్వవలసిందిగా ఆ నోటీసులో ఆదేశించింది.

వాది తరపున అడ్వకేటు శ్రీ యల్లా ప్రగడ సత్యనారాయణ వాదించారు.

అఖిల భారత టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ కి వ తరగతి ఉద్యోగుల యూ నియన్ ఆంధ్రా సర్కిల్ (హైదరాబాద్) కార్యదర్శి శ్రీ సి. సూర్యనారాయణ 1968 లో దాఖలు చేసిన 4203 వ రిట్ దరఖాస్తులో అత్యవసర సర్వీసుల నిర్వహణ ఆర్డినెన్సు చెల్లదని నవాదించారు.

ఆ దరఖాస్తుపై తీర్పు చెప్పేలోగా ఆ సంఘ సభ్యు లెవరిపైనా క్రిమినల్ కేసు లేవీ పెట్టరాదని హైకోర్టు తన 15033/1968 నంబరు ఉత్తర్వులో ఆదేశాలిచ్చింది. అంతే కాకుండా. హైకోర్టు ఆజ్ఞల తంతిద్వారాను లేఖరూపంలోను రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి, పోలీసు సూపరింటెండెంటుకు, తదితరులకు తెలపబడ్డాయని కూడ శ్రీ సూర్యనారాయణ చెప్పారు.

హైకోర్టు జారీచేసిన యీ ఆదేశాలను ధిక్కరించి, గుంటూరులోను, అమలాపురం లోను తమ సంఘ సభ్యులపై ఆర్డినెన్సును ధిక్కరించారన్న ఆరోపణపై కేసులు పెట్టబడ్డాయని ఆయన అన్నారు.

ఈ కోర్టు ధిక్కరణ కేసులో గుంటూరు, కాకినాడ పోలీసు సూపరింటెండెంట్లు, గుంటూరు, అమలాపురం పోలీసు సర్కిల్ స్పెక్టర్లు యితర ప్రతివాదులు.

కోర్టు ధిక్కరణ దరఖాస్తులో హైకోర్టు ఉత్తర్వులను విశాలాంధ్ర, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, తదితర పత్రికలు ప్రముఖంగా ప్రకటించాయనీ, అజ్ఞలలోబాటు యీ వార్తలు కూడ ప్రతివాదుల దృష్టికి తీసుకు రాబడ్డాయనీ కూడా వాది తన దరఖాస్తులో పేర్కొన్నారు.

రాగి గనుల అభివృద్ధికి

లోక్‌సభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలోనున్న రాగి గనుల అభివృద్ధికి ప్రాథమిక పరిశీలన లను త్వరలో పూర్తి చేయనున్నట్లు గనులు, ఖనిజాల శాఖ స్టేట్ మంత్రి శ్రీ జగన్నాథ రావు నేటి లోక్ సభలో తెలియజేశారు.

అగ్నిగుండాల రాగి, ఖనిజ ప్రాంతంలో, సీసము, రాగి లభించే మూడు పెద్ద గనులు వున్నట్లు భూ గర్భ పరిశోధక శాఖవారు జరిపిన పరిశోధనల వల్ల తెలిసిందని డాక్టర్ కనేవ్‌సేన్ మొదలగువారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

బండ్ల మెట్ల ప్రాంత అభివృద్ధికి హిందూస్తాన్ రాగి సంస్థవారు ప్రాథమిక నివేదికను తయారు చేశారన్నారు. ఆ నివేదిక ప్రకారం బండ్లమెట్ల ప్రాంతంలో రోజుకు 5 వందల టన్నుల సీసపు ఖనిజాన్ని వుత్పత్తి చేయవచ్చునన్నారు. స్మెల్టర్ ప్లాంటుతో కలిసి ఈ ప్రాజెక్టు వ్యయం 5 కోట్ల 69 లక్షలవుతుందని, స్మెల్టర్ ప్లాంటులేకపోతే 4 కోట్లు 19 లక్షలవుతుందన్నారు.

'విమానం నుండి' వీడి ప్రయాణించే రోటోసీట్

వాషింగ్టన్, ఏప్రిల్ 6

విమానంనుండి విడిపోయాక 80 కి. మీ. దూరం పోగల విమాన కుర్చీలను తయారు చేసే పథకానికి అమెరికావిమానశాఖ 1,00 000 డాలర్లను కేటాయించింది.

యుద్ధ రంగాలలో విమానం దిగడానికి వీలులేనప్పుడు, మరో అవకాశ మున్నచోట దిగడానికి, విమాన సిబ్బంది సంకేతాలను స్వీకరించడానికి యీ సీటు ఉపయోగ పడగలదు. 'నేవర్' అని పేరుపెట్టబడిన ఈ 'రోటోసీట్' గ్రీజున తిరుగ గలదు

సీటు సు లేవడానికి 15½ అడుగుల వ్యాసం గలిగిన రోటర్, ముందుకు పోవడానికి చిన్న యంత్రం అమర్చ బడివుంది.

మరో 9 మంది నేపాల్ కాంగ్రెస్ వాదులకు క్షమాదానం

భాట్మండు, ఏప్రిల్ 7

9 మంది ప్రముఖ నేపాలీ కాంగ్రెసు కార్యకర్తలకు రాజు మహేంద్ర నేటి ఉదయం క్షమాదానం చేశారు.

దీంతో దాదాపు 300 మంది నేపాల్ కాంగ్రెసు నాయకులు, కార్యకర్తలు రాజు వల్ల విడుదల పొందారు.

1960 డిసెంబరు తర్వాత నేపాలీయులకు, నేపాల్‌దాతికి వ్యతిరేకంగా వున్నారనే కారణంతో వీరిని కేసులలో యిరికించారు. యింకా విడుదల కావలసినవారిలో కొయిరాల మంత్రివర్గంలో పనిచేసిన భద్రకాళీ, భారత్ సమషర్‌లు వున్నారు.

కెండుఆకుల బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

1969 ఒరిస్సా కెండుఆకుల బిల్లును రాష్ట్రపతి ఆమోదించారు 1969 ఏప్రిల్ 6 వ తేదీతో అంతమయ్యే ఒరిస్సా కెండుఆకుల సవరణ ఆర్డినెన్సును కొనగించవలసిందిగా ఈ బిల్లు కోరుతుంది.

మందుబిళ్ళలకు బదులు రాళ్ళముక్కలు

ప్రభుత్వ మందులషాపులో

కలకత్తా, ఏప్రిల్ 7

ప్రభుత్వ మందుల షాపులలో మందు బిళ్ళలకు బదులు రాతిముక్కలు అమ్ముతున్నారని పశ్చిమ బెంగాల్ ఆరోగ్య మంత్రి శ్రీ నాని భట్టాచార్య నేడు పత్రికా విలేకర్లతో పేర్కొన్నారు.

గత వారం బూమార్ షూట్ పట్టణంలోని ఒక ప్రభుత్వ మందుల షాపును సందర్శించగామందు పెట్టెలలో మందుబిళ్ళలకు బదులు అవే సైజులలో రాతి ముక్కలను చూసి తాను విభ్రాంతులైనట్టు ఆయన తెలియజేశారు.

మందు పెట్టెలలోకి రాళ్ళముక్కలు అసలు ఎలా వచ్చాయో పరిశీలించడానికి ఒక విచారణ కమిటీని త్వరలో ఏర్పాటు చేయనున్నామన్నారు.

పశ్చిమ దినాజ్‌పూర్ జిల్లా వైద్యాధికారిని ఈ విషయంపై పూర్తి నివేదిక ఇవ్వమని కోరినట్టు శ్రీ భట్టాచార్య పత్రికా విలేకర్లకు తెలియజేశారు.

సేలంలో ఉక్కు గుండ్ల కర్మాగారం

సేలం, ఏప్రిల్ 7

సేలంలో చిన్న ఉక్కు బుల్లెట్ల (గుండ్ల) నిర్మాణ పథకానికి ప్రాథమికంగా రు. 50 లక్షలు కేటాయించుటకు తమిళనాడు ప్రభుత్వంనిర్ణయించింది. ఈ విషయాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ యం. కరుణానిధి నిన్న యిక్కడ ప్రకటించారు.

ఉక్కు ఉండలు తయారుజేసే కర్మాగార నిర్మాణానికి కావలసిన సరంజామా సంతటినీ దస్తూర్ అండ్ కంపెనీవారు పరిశీలిస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు

ఈ ప్రాజెక్టును చేపడితే సేలం ఉక్కు కర్మాగారం కంటే వేగంగా పని చేయగలదని ఆయన చెప్పారు.

కరీంనగర్ జిల్లాలో అరెస్టులకు ఖండన

హైదరాబాదు ఏప్రిల్, 7

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద కరీంనగర్ జిల్లాలో విద్యార్థి నాయకులను, లాయర్లను, తదితర ప్రజా నాయకులను మూకుమ్మడిగా అరెస్టు చేసినందుకు శ్రీయుతులు సి హెచ్ రాజేశ్వరరావు కమ్యూనిస్టు శాసనసభ్యులు, డాక్టరు సి హెచ్. వెంకట రామారావు, (కరీంనగర్ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి) డి. హనుమంతరావు, (కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్) డి. గోపాలరావు, (కరీంనగర్ వందయతీసమితి అధ్యక్షులు) వెంకటేశ్వర్లు (అడ్వొకేటు), కరీంనగర్‌లోని పలువురు ప్రముఖులు నేడు ఒక ప్రకటనలో ఖండించారు.

మూకుమ్మడిగా యీ విధంగా అరెస్టులు చేయడంవల్ల సమస్య పరిష్కారం కాకపోగా మరింత తీవ్రతరంకానుంది. ప్రస్తుతసమస్యకు రాజకీయపరిష్కారాన్నికనుగొనడానికిబదులు, ప్రభుత్వం శాంతి భద్రతలకు చెందిన సమస్యగా చూస్తోందని వారు తెలియ చేశారు.

అరెస్టు చేయబడిన వారందరిని వెంటనే విడుదల చేసి, తెలంగాణాలో ఏర్పడిన తీవ్రపరిస్థితి లకు రాజకీయ పరిష్కారమార్గం కనుగొనాలని విజ్ఞప్తి చేశారు.

కిలో 85 పైసలకు బదులు, రాజమండ్రిలో బియ్యం కిలో 1.10 నుంచి 1.25 పైసల వరకు అమ్ముతోంది.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమం స్వార్థశక్తుల ప్రేరేపణ

సమైక్యరాష్ట్రమే మేలని ఆదిలాబాదు జిల్లా కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానం

హైదరాబాద్, ఏప్రిల్ 7

కొందరు అసంతృప్తి చెందిన వర్గాలవారు ప్రేరేపించిన ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఉద్యమాన్ని నిరసిస్తూ, రాష్ట్ర ప్రజలు ప్రశాంతంగా అదిలాబాద్ జిల్లా ప్రజలు అట్టి నిష్ప్రయోజన కరమైన ఆందోళన ప్రేరేపణకు లొంగిపోరాదని కోరుతూ ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యవర్గం నిర్మల్‌లో సమావేశమై ఒక తీర్మానం ఆమోదించింది.

సమావేశానికి శ్రీ ఎ. హనుమానులుగౌడ్ అధ్యక్షత వహించారు.

సమైక్య ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంపై దురదృష్టవాన్నికార్యవర్గంపునరుద్ఘాటించింది.

పెద్ద మనుషుల ఒప్పందంలోని హామీలన్నింటిని రాజ్యాంగ సంబంధమైన తదితర సముచిత చర్యలద్వారా అమలుచేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ మరో తీర్మానం కూడా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యవర్గం ఆమోదించింది.

రవాణా, సివిల్‌సరఫరాలు, విద్యుచ్ఛక్తి విషయాలలో వెనుకబడినదైన ఆదిలాబాద్ జిల్లాను నిర్లక్ష్యం చేయరాని సరియైన నిధులు కేటాయించలేదనీ నిరసిస్తూ జిల్లా కు అదనంగా ఇందుకు రు. 1 కోటి కేటాయించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

పోడంపాడు ప్రాజెక్టులో గోదావరి ఉత్తర కాలువను చేర్చనందుకు ఆందోళన వెలిబుచ్చి ఇందుకు అవసరమైన చర్యలు గైకొనవలసిందని స్వర్ణ ప్రాజెక్టును శీఘ్ర గతిలో పూర్తి చేయాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం జిల్లా కాంగ్రెసు కార్యవర్గం చేసింది.

రాష్ట్రంలో విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా తీవ్ర ప్రచారం సాగించుటకు కార్యవర్గం నిర్ణయించింది.

సత్యనారాయణరెడ్డి ప్రకటన

(1వ పేజీ తరువాయి)

గింబడమే పరిష్కార మార్గమన్నారు.

ప్రత్యేక తెలంగాణా వాదుల విచ్ఛలవిడి దౌర్జన్యాలను శ్రీ సత్యనారాయణరెడ్డి ఉదహరిస్తూ 700 ఆర్. టి. సి. బసులు దాదాపు తిన్నాయని, దాదాపుగా 100 మంది ఆర్ టి. సి వని వారలు గాయపడ్డారని పేర్కొన్నారు. ఇదికాక, రైల్వేస్టేషన్లు, పోస్టాఫీసులు, ప్రభుత్వ ఆస్తులు తెలంగాణా వాదుల దౌర్జన్యాలకు ఆట పట్టయ్యాయన్నారు ఈ సందర్భంగా అందవా వేయబడిన ఆస్తి నష్టం రు 5 కోట్లు వుంటుందన్నారు. ఈ విధంగా ఆస్తులను ధ్వంసం చేయడంవల్ల వారికి ఒరిగేదేమిటని ప్రశ్నించారు.

శాంతి భద్రతలు నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వానికి స్థైర్యం లేకపోవడం చేత ప్రజల ప్రాణాల్ని, ఆస్తుల్ని రక్షించ లేక పోయిందన్నారు.

అందుచేత నాల్గున్నర కోట్లు తెలుగు ప్రజల బక్కతనం, రాష్ట్ర సమగ్రతను పరిరక్షించేందుకు ప్రస్తుత మంత్రివర్గాన్ని కూలదోయడం అత్యవసరమన్నారు.

పోలీసు కాల్పులకు బార్ అసోసియేషన్ ఖండన

నిజామాబాద్‌లో ఈనెల నాలుగవ తేదీన రాత్రి పోలీసులు జరిపిన కాల్పులను ఖండిస్తూ నగర క్రిమినల్‌కోర్టు బార్‌అసోసియేషన్ ఒక తీర్మానం చేసింది. కాల్పులలో మృతిచెందిన ముగ్గురికి సానుభూతి తెలియజేస్తూ, సంతాప సూచకంగా బార్‌అసోసియేషన్ సభ్యులు రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు.

రాష్ట్రంలో ప్రస్తుత మంత్రివర్గాన్ని బర్తరఫ్‌చేసి రాష్ట్రపతిపాలన ఏర్పాటు చేయాలని తీర్మానంలో డిమాండ్ చేశారు.

శ్రీ మీర్జా హైదర్‌బేగ్ సమావేశానికి అధ్యక్షత వహించారు. అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎం. ధర్మ తీర్మానాన్ని ప్రతిపాదించాడు.

శ్రీ మహాదేవ్‌సింగ్ వింతధోరణి

ఢిల్లీలో నడవ తేదీన ప్రధాని ఏర్పాటు చేసే తెలంగాణా నాయకుల సమావేశం తెలంగాణా ప్రాంతాన్ని ప్రాతినిధ్యం వహించదని, ఒకవేళ ఏదైనా నిర్ణయంచేస్తే దానికి తాము బద్ధులమై వుండబోమనిజార్ఖండ్ సంఘ నాయకుడు శ్రీ వి. ఎస్. మహాదేవ్ సింగ్ పేర్కొన్నారు.

ఈయన ప్రత్యేక తెలంగాణావాది.

ప్రజల వాంఛలను కేంద్ర నాయకులు తెలుసుకోవాలనుకొంటే వారు స్వయంగా హైదరాబాద్‌గాని, తెలంగాణా జిల్లాలకుగాని వచ్చి ప్రజలను కలుసుకోవచ్చునన్నారు.

ప్రత్యేక తెలంగాణా ప్రజల డిమాండ్‌పై ఎటువంటి సంప్రదింపులుగాని, రాజీలుగాని వుండవన్నారు.

మరో 16 మంది జనసంఘ్ కార్యకర్తల అరెస్టు

హైదరాబాద్, ఏప్రిల్ 7

నిషేధాజ్ఞలుధిక్కరిస్తూ రాజభవనంముందు రెండవ రోజు ధర్నా జరుపుతున్న 16 మంది జనసంఘ్ కార్యకర్తలను పోలీసులు నేడు కస్టడీకి తీసుకున్నారు. వీరిలో శాసన మండలి సభ్యుడు శ్రీ వై. సి. రంగారెడ్డి కూడా వున్నారు.

బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాన్ని భర్తరఫ్‌చేయాలని, కేంద్రఉన్నతాధికార కమిషన్ ఏర్పాటుచేయాలని డిమాండ్‌చేస్తూ జనసంఘ కార్యకర్తలు ధర్నా చేస్తున్న సంగతి పాఠకులకు విదితమే.

ప్రత్యేక తెలంగాణా పరిష్కార మార్గంకాదని శ్రీ తుమ్మల చౌదరి ప్రకటన

విజయవాడ, ఏప్రిల్ 7

తెలంగాణా ప్రాంతానికి కాంగ్రెసు పాలకులు చేసిన అన్యాయాలకు ప్రత్యేక తెలంగాణారాష్ట్రం సమాధానంకాదనీ ఆంధ్ర ప్రదేశ్ సంయుక్త సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ తుమ్మల చౌదరి నేడిక్కడ ఒక ప్రకటన తెలిపారు.

అధికారాలను దుర్వినియోగంచేసి నిర్బంధ విధానాన్ని ప్రయోగిస్తే సమస్యా పరిష్కారానికి తోడ్పడదని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు.

తెలంగాణా ప్రాంతానికి అన్యాయాలు చేసిన కాంగ్రెసు నాయకులలో జరిగే ఉన్నత స్థాయి బదిలీలు వైపరీత్యం చెందుతాయని అన్నారు.

తెలంగాణాకు స్వయం పాలన కలిగిస్తూ రాజ్యాంగ సవరణకు చర్యలు తీసుకొనక పోతే పోరాటం శక్తులు బలపడి చివరికి రాష్ట్ర విభజనకు దారితీయవచ్చునని ఆయన చెప్పారు

పలు రాష్ట్రాలలో వరదనివారణ చర్యలు

కేంద్రం యోచిస్తున్నట్టు డాక్టర్ కె. ఎల్. రావు ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

నాలుగవ పంచవర్ష ప్రణాళిక కాలంలో గుజరాతు, బీహారు, ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో వరద నివారణకు కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు ఏర్పాటు చేయడానికి యోచిస్తున్నదని కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి మంత్రి డాక్టర్ కె. యల్. రావు నేడు లోక్‌సభలో పేర్కొన్నారు.

రాష్ట్రాలలో వరదనివారణ చర్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయా రాష్ట్రాలనుంచి ప్రతిపాదనలకోసం కేంద్రం ఎదురుచూస్తున్నదన్నారు.

ఈ సమస్యపై పరిశీలన జరపడానికి గుజరాతు ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటుచేసిందనీ ఆ కమిటీ నివేదిక త్వరలో నేకేంద్రానికి అందుతుందన్నారు. బీహారులోని కోసీనది ఉధృత వరదలనుంచి ప్రదేశాలను కట్టుదిట్టం చేయడానికి కేంద్రం చర్యలు తీసుకొందన్నారు.

గండక్, కోసీ, గంగానది వరదలపై ఈ కమిటీ పరిశీలన జరిపి అనేక సిఫార్సులు చేసిందన్నారు, కాని ఆ సిఫార్సులను అమలు చేయడానికి తగిన నిధులు సేకరించవలసి వుంటుందన్నారు.

నర్మదానది ప్రాజెక్టుపై నిర్ణయం త్వరితంగా తీసుకోవాలని గుజరాత్‌కు చెందిన అనేకమంది సభ్యులు డిమాండు చేశారు. ఈ ప్రాజెక్టు విషయం జాప్యం జరగడానికి కారణం మధ్యప్రదేశ్ ప్రభుత్వంలో మార్పు రావడమేనని డాక్టర్ రావు సమాధానమిచ్చారు. ప్రస్తుత ప్రభుత్వంతో కేంద్రం ఈ విషయాలను చర్చిస్తుందన్నారు.

వస్తుప్రదర్శన శాలలూ వనితల చేతి సంచులూ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

నేడు మనదేశంలోని వస్తుప్రదర్శనశాలలు 'పెద్దపుల రంగుగుండి ప్రేమలేఖవరకు' వుండే వనితల చేతిసంచులను పోలి ఉన్నాయని కేంద్రవిద్యామంత్రి డా॥ వి. కె. ఆర్. వి. రావు నేడిక్కడ అభివర్ణించారు.

భారత వస్తు ప్రదర్శనశాల సంస్థ రజతోత్సవ సందర్భంగా జరిగిన మహాసభకు ప్రారంభోత్సవంచేస్తూ చేతికిదొరికినఅపూర్వ వస్తువులవల్లా వస్తు ప్రదర్శనశాలల్లో చేర్చేస్తే సరిపోదనీ, వస్తుసంబంధ కార్యక్రమంలో వివక్షణతోకూడిన నైపుణ్యం ఉండాలని ఆయన తెలియజేశారు.

ఇతరదేశాల వస్తుప్రదర్శనశాలల స్థాయికి మన వస్తుప్రదర్శనశాలా రింకా లేదుకాలేదని కూడా డాక్టర్ రావు అన్నారు.

పోలీసు ఇన్‌స్పెక్టర్ మరికొందరు పోలీసుల అరెస్టు

అవినీతి చర్యలకు పాల్పడుతున్నందుకు

బొంబాయి, ఏప్రిల్ 7

విష్ణునారాయణ్‌జాదవ్ అనే నిటి పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరును, ఆయన బృందంలోని మరి ఆరుగురిని మహారాష్ట్ర నేర నిరోధక శాఖవారు అరెస్టుచేశారు.

శనివారం రాత్రి శాంతాక్రజ్ విమానాశ్రయంవద్ద ఒక వ్యాపారస్తుని వద్దనుండి రు. 2 వేలు అక్రమంగా డిమాండు చేశారనే ఆరోపణపై వారిని బంధించారు.

మొబైల్ వ్యాన్‌లో గస్తీ తిరుగుతున్న యీ పోలీసులు, దొంగతనంగా దిగుమతి చేయబడిన బట్టలను తీసుకవెళుతున్న వ్యాపారస్తునిదారును శాంతాక్రజ్ పోలీస్ స్టేషన్‌వద్ద అపివేశారు. 2 వేలరూపాయలు యివ్వకపోతే బట్టరీత్యా తర్యతీసుకుంటామని సబ్ ఇన్‌స్పెక్టరు వ్యాపారస్తుని బెదిరించారు. రు. 4 వేల 1 వంద విలువైన జపాన్‌దొక్కా గుడ్డలు 2 మూటలను కాయలోనుండి తొలగించారు.

వ్యాపారస్తుని పోలీసులు కస్టడీలోవుంచి బట్టల మూటలను తీసుకొని సబ్‌ఇన్‌స్పెక్టర్ వెళ్ళిపోయారు. వ్యాపారస్తుడు ఈ విషయాన్ని నేర నిరోధకశాఖ వారికి తెలియజేయగా దాడు పోలీసులను బంధించారు. బట్టల మూటలను అదే రోజు రాత్రి సబ్ ఇన్‌స్పెక్టర్ స్నేహితుని ఇంట్లో ఎట్టుకున్నారు.

గాంధీ, నెహ్రూలపై దుష్ప్రచారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయానికి చెందిన కొద్దిమంది విద్యార్థులు మాత్రమే మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూలపై నీలాపనిందలువేసిన ప్రచురణలలో చిక్కుకున్నారని కేంద్ర విద్యామంత్రి డా॥ వి. కె. ఆర్. వి. రావు నేడు లోక్‌సభకు తెలియజేశారు.

ఒక నావలీర్‌లో విమర్శించడంమేరకే యీ విద్యార్థులు బాధ్యులని మంత్రి చెప్పారు నిజానికి యీ విషయం ఒక చిత్రపటానికు చేసినదని ఆయన అన్నారు.

యీ సమస్యను క్రమశిక్షణా కమిటీకి విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు నివేదించారని కొన్ని సూచనల తీర్మానాలకు సమాధానంగా మంత్రి చెప్పారు, యీ కమిటీని వంప్రదించకుండా వైస్ ఛాన్సలర్ ఎలాంటి చర్యలు తీసుకోవడానికి అర్హులుకారు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

ఆకాశ కంపెనీలో ఇనుము, ఉక్కు ఉత్పత్తి ఈ యేడాది మార్చిలో ఫిబ్రవరి కన్నా పెరిగింది

ఫిబ్రవరిలో ఉక్కు ఉత్పత్తి 118 వేల మెట్రిక్ టన్నులుకాగా, మార్చిలో 147 వేల మెట్రిక్ టన్నులు.

ఇనుము ఉత్పత్తి ఫిబ్రవరిలో 142 వేల టన్నులుకాగా, మార్చిలో 154 వేల టన్నులకు పెరిగింది

చంద్రశేఖర్ సన్మానంపై వివాదం

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యవర్గ సమావేశంలో

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

గతవారం అహ్మదాబాదు విమానాశ్రయంలో యువ కాంగ్రెస్ నాయకుడు శ్రీ చంద్రశేఖర్‌కు చేయబడిన సన్మానం నేడు కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యవర్గ సమావేశంలో ప్రత్యేక వివాదాస్పదమైన అంశంగా తయారైంది.

అహ్మదాబాదు కార్పొరేషన్‌కు ఎన్నికలు జరగనుండగా చంద్రశేఖర్‌వంటి కాంగ్రెసు వాదులుకాంగ్రెస్ వ్యతిరేకవ్యక్తులను కలుసుకోవడం సక్రమమేనాఅని ఒకవ్యక్తి ప్రశ్నించాడు. ఇనాస్కాంతాలో మే నెలారంభంలో జరగనున్న ఎన్నిక కూడా దెబ్బతింటుందని ఆ సభ్యుడు తెలియజేశారు. శ్రీ ఎస్. కె పాటిల్ ఆ నియోజకవర్గంలో పోటీచేస్తున్న విషయం పాఠకులకు విదితమే.

లోగడ అనేక సమావేశాల్లో సంయుక్త వేదికల మీద కాంగ్రెసు, ప్రతిపక్ష నాయకులు ప్రసంగించిన పటేలు తలవని ప్రధాన ఇందిరాగాంధీ తెలియజేశారు, తన సహచర కాంగ్రెసు వాదికి కష్టం కలిగించే సన్మానాలలో కాంగ్రెసువాదులు పాల్గొనరాదని ఆమె తెలిపారు.

హరిజనులకు వ్యతిరేకంగా పూరీ శంకరాచార్య చేసిన ప్రసంగంపై కార్యవర్గం చర్చించింది.

తెలంగాణా సమస్యపై గురువారం జరగనున్న ఉన్నతస్థాయి సమావేశానికి ఎక్కువ మందిని ఆహ్వానించాలనే అంశాన్ని పరిశీలించాలనికూడా ప్రధాని అంగీకరించారు.

ఢిల్లీలో డాక్టర్ల సమ్మెవల్ల ఏర్పడిన పరిస్థితిపైన సమావేశం చర్చించింది.

డాక్టర్ల సహకారంతో సమ్మెపరిష్కరించగలవనే ఆశాభావాన్ని కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ కె. కె. షా ప్రకటించారు.

చట్టావ్యాపారాన్ని నిషేధించే సమస్య

అటార్నీ జనరల్‌కు పారిశ్రామిక అభివృద్ధిశాఖ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

ప్రభుత్వంచే నిర్దేశంచబడిన సరకులలో మినహా మిగతావస్తువులన్నింటిలో చట్టవ్యాపారాన్ని నిషేధించడానికి ఉన్న రాజ్యాంగబద్ధ చెల్లుబడి విషయమై పరిశీలన జరుపవలసిందిగా అటార్నీ జనరల్‌ను పారిశ్రామిక మంత్రిత్వశాఖ కోరింది.

1966 లో ప్రభుత్వానికి చట్టా వ్యాపారానికి సంబంధించిన పరిశీలనా కమిటీ సమర్పించిన నివేదికలో చట్టా వ్యాపారాన్ని నిషేధించాలని సిఫార్సు చేశారు. నడుకుల చేట్టా వ్యాపారులలో చట్టవిరుద్ధ చర్యలను అనుమతించకూడదని ప్రకటించడానికి ఈ కమిటీ తన సుముఖతను వ్యక్తంచేసింది.

ఈ విషయాన్ని న్యాయమంత్రిత్వ శాఖ సంప్రతించి నివేదించగా చట్టవ్యాపారాన్ని సార్వత్రికంగా నిషేధించడం వ్యాపార స్వేచ్ఛపై అసమంజసమైన ఆంక్ష విధించడం కావచ్చునని న్యాయమంత్రిత్వశాఖ అభిప్రాయ పడినట్లు తెలుస్తున్నది.

దేశప్రజలకు శ్రీ రనడే విజ్ఞప్తి

పనాజి, ఏప్రిల్ 7

దేశంకోసం ఎలాంటి త్యాగాలు చేయటానికైన సంసిద్ధులు కావలసిందిగా గోవా స్వాతంత్ర్యయోధుడు శ్రీ మోహన్ రనడే ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

గోవా ఉపాధ్యాయులు శ్రీ రనడేకు మార్మ గోవాలో ఏర్పాటుచేసిన అభినందన సభలో మాట్లాడుతూ, ఆక్రమణ దాడుల నుండి భారతీయ భూభాగాలను తిరిగి వశపరచుకొనటమే మన ప్రధాన కర్తవ్యమన్నారు.

పోర్చుగీసు జైలులోవున్న డాక్టర్ మన్సీరెన్‌హా విడుదలకు విజ్ఞప్తి చేశారు. శ్రీరనడే గోవాలో స్థిరపడుటకు నిశ్చయించినట్లు తెలుస్తూంది.

6 లక్షల విలువగల దొంగ వస్తువుల పట్టివేత

సూరత్, ఏప్రిల్ 7

గత వారాంతంలో డామన్ ప్రాంతంలో రు. 6 లక్షల విలువగల దొంగ వస్తువులను పట్టుకొన్నట్లు యిక్కడికి అందినసమాచారం వల్ల తెలుస్తూంది.

రిజర్వు పోలీసుల సహకారంతో కస్టమ్స్ అధికారులు దాడిజరిపారు. వారిపై రాళ్ళు రువ్వుతున్న గుంపులను చెదరగొట్టేనిమిత్తం పోలీసులు గాలిలోకి తుపాకులు పేల్చారు.

దొంగవస్తువులతో పాటు కారులు, విదేశీ దారం, వెండివున్నట్లు తెలుస్తూంది. కొన్ని వస్తువులను కూరగాయలబుట్టలనుండి బయటికి తీశారు.

స్వీడన్ ఉత్తర ప్రాంతంలో తీవ్ర హిమపాతంవల్ల 15 మంది యాత్రికులు మరణించారు.

6 గురు శిశువులు, ఒక మహిళ సజీవ దహనం :

కరీంనగర్ జిల్లా గ్రామం అగ్ని ప్రమాదంలో

హైదరాబాద్, ఏప్రిల్ 7

కరీంనగర్‌జిల్లా పొట్టియల్ గ్రామంలో గత శనివారం జరిగిన అగ్నిప్రమాదంలో 6 గురు శిశువులు, ఒక మహిళ సజీవ దహనమైన ఘటన నేడిక్కడకు తెలియవచ్చింది.

9 పాకలు దగ్ధమయ్యాయి.

ప్రజా సహకారంలేని ప్రత్యేక తెలంగాణా ఉద్యమం

హైదరాబాద్, ఏప్రిల్ 7

"ప్రత్యేక తెలంగాణా ఉద్యమం ఎంత కృషిచేసినప్పటికీ ఆ ఉద్యమానికి ఏమాత్రం కూడా ప్రజా సహకారం లభించలేదనీ, అందుకు కారణాలు స్పష్టంగానే వున్నాయనీ ప్రజా సమైక్య సంఘటన అధ్యక్షులు శ్రీ డి. ప్రతాపరెడ్డి నేడొక ప్రకటనలో స్పష్టం చేశారు.

సామాన్య ప్రజల ప్రయోజనాలకు ప్రత్యేక తెలంగాణా ఉద్యమం హానికరమూ, ఆత్మహత్యా సదృశమని భావించి ప్రజలు ఆ ఉద్యమానికి తమ సహకారం నిరాకరించారు.

రిక్షాడ్రైవర్లు వీధుల్లో నెత్తిమీదులద్వారా అమ్ముకునేవారు. కిళ్ళీషాపుల యజమానులు, చిన్న చిన్న వర్తకులు కంట్రాక్టర్లు, ఒకటి మిటి, సామాన్యప్రజల అభిమానం ఆసరాతో జీవనయాత్ర నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ తమ తమ ఆదాయాలలో తీవ్రంగా నష్టపోతారు.

తెలంగాణా ప్రాంతంలో వ్యవసాయాభివృద్ధి జరగలేదని ప్రత్యేక తెలంగాణా వాదులు చేసిన ప్రకటనలపట్ల రైతాంగం ఆశ్చర్యం ప్రకటిస్తున్నారు.

నిరుత్సాహపడిన రాజకీయ వేత్తలు, భూస్వాములు యిప్పటికైనా తాము ప్రారంభించిన ప్రత్యేక తెలంగాణా ఉద్యమానికి స్వస్తిచెప్పి, రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేయడానికి జరిపే దుష్టప్రయత్నాలను మానుకోవాలనీ, తమ ఆందోళనలో విద్యార్థులను, అమాయక ప్రజలను బలి పశువులుగా వినియోగించు కోరాదనీ విజ్ఞప్తి చేశాడు.

న్యాయవిచారణకు శ్రీ బాకర్ అలీ మీర్జా డిమాండ్

నిజామాబాద్‌లో జరిగిన కాల్పులపై న్యాయవిచార జరపాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ బాకర్ అలీ మీర

ఐక్యతకు చిచ్చు పెట్టిన కాంగ్రెసు

గద్దెనుండి దింపాలని

మెట్టు సభలో కమ్యూనిస్టు నాయకుని ఉద్ఘాటన

మెట్టు ఏప్రియల్ 7

ఆంధ్రప్రదేశ్ ఐక్యతను చిచ్చుపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెనుండి దింపాలని ఐక్యతను కాపాడేందుకు ప్రజాస్వామిక శక్తులు ముందుకు రావాలనికోరుతూ మెట్టు గ్రామంలో జరిగిన బహిరంగసభ తీర్మానించింది

నెల్లూరుజిల్లా గూడూరు తాలూకా మెట్టు గ్రామంలో ఈ నెల 3 వ తేదీ రాత్రి 8 గంటలకు శ్రీ బాళ్ళ రమణయ్య (గ్రామ కమ్యూనిస్టు నాయకులు) అధ్యక్షతన బహిరంగసభ జరిగినది.

నెల్లూరుజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యవర్గసభ్యులైన పి. వేదావలం సభలో మాట్లాడుతూ, తెలంగాణా కిచ్చిన రక్షణలను వుల్లంఘించిన ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని లేవనెత్తిన విద్యార్థులకు దర్యలను తీవ్రంగా విమర్శించారు. జిల్లా రైతు సంఘ కార్యవర్గం శ్రీ జి. ఏ పద్మనాభయ్య గ్రామ సంచాయితీ సమస్యలమీద మాట్లాడారు.

గూడూరు డివిజను వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ పి హెచ్, రమణయ్య కూడా మాట్లాడారు.

స్వర్ణముఖి నదిమంచి గ్రామ చెరువుకు వచ్చే కాల్వకు తూములు ఏర్పరచి పూడిక తీయించ వలసిందిగా జిల్లా కలెక్టరు వారిని కోరుతూ తీర్మానాలు చేశారు. (వి.వి)

రాజన్నపేట తాలూకా కమ్యూనిస్టుసమితి తీర్మానం

మోత్కూరు, ఏప్రిల్ 7

రామన్నపేట తాలూకా కమ్యూనిస్టుసమితి సమావేశం మార్చి 27, 28, 29 తేదీలలో శ్రీ ఉపయ్యగౌడు అధ్యక్షతన మోత్కూరులో జరిగింది.

సమావేశానికి 20 మంది సమితి సభ్యులు హాజరయ్యారు. నల్లగొండజిల్లా వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు, జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గసభ్యులు శ్రీ చింతలపూడి రాములు పాల్గొన్నారు.

ప్రత్యేక తెలంగాణావాదాన్ని ప్రతిపాదించి ప్రజాభిప్రాయాన్ని కోల్పోయిన బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం రాజీనామా చేయాలని ఈ సమావేశం తీర్మానించింది. ఏప్రిల్ 15 నుండి 25 వరకు వ్యవసాయ కార్మిక పాదయాత్ర చేపనాలతట్టం, అమలు జర్పాలని తీర్మానించారు.

కనిగిరి తాలూకాలో చౌకడిపోలు పెట్టాలి

శ్రీ సయ్యద్ హనీఫ్ డిమాండ్

కనిగిరి, ఏప్రిల్ 7

కనిగిరితాలూకాలో తక్షణం చౌకడిపోలు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఉప సర్పంచ్, జిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ సయ్యద్ హనీఫ్ క్రింది ప్రకటన చేశారు.

నెల్లూరుజిల్లా కనిగిరి తాలూకా కరువు ప్రాంతమని. వర్షాభావంవల్ల చాలా సమస్యలు వాటిల్లుతాయని ప్రభుత్వానికి ఎన్ని అర్జీలద్వారా తెలియజేసినా నిర్లక్ష్యం ప్రదర్శించడం జరిగింది.

దాని ఫలితంగా ధాన్యం ధరలు మిన్నుముట్టాయి. అవి దొరకక ప్రజలు నానా యిబ్బందులు పడాల్సి వస్తున్నది

కనుక వెంటనే ప్రభుత్వం చౌకడిపోలు పెట్టి, అన్నిరకాల ధాన్యాన్ని సరసమైన ధరలకు అందించాలని అయన డిమాండ్ చేశారు.

'ఇస్కస్'కు పెండ్లి కానుక

అంగలూరు, ఏప్రిల్ 7

ప్రముఖభాగవతారిణి శ్రీమతి జ్యోతిర్మయాంబ పుత్రిక చి॥సౌ॥ రూప్సీలక్ష్మీబాయిని, కృష్ణాజిల్లా అంగలూరుకి చెందిన శ్రీ టీకి గురుబ్రహ్మం పుత్రుడు చి॥ నరసింహారావుకి ఏలూరులో వివాహము జరిగిన సందర్భంగా వధువు తండ్రి శ్రీ వెంకటరావు ఇస్కస్‌కు ప్రదేశ్ సమితి సభ్యురాలు శ్రీ కొడాలి ఉమామహేశ్వరరావు ద్వారా రు. 25 విరాళం అందజేశారు.

వి. ఆర్. కాలేజిని ప్రభుత్వం వెంటనే స్వాధీనంచేసుకోవాలి

నెల్లూరు, ఏప్రిల్ 7

వెంకటేశ్వర యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ శ్రీ రామమనరావు ఈనెల 2 వ తేదీన నెల్లూరు వచ్చిన సందర్భంగా వి. ఆర్. కాలేజి విద్యార్థులు కాలేజి అధ్వాన్న పరిస్థితిపై కరపత్రంచేసి, కాలేజిని వెంటనే ప్రభుత్వం స్వాధీనంచేసుకోవాలి లేక కనీసం వెంటనే కమిటీ ఎన్నికలు జరపాలని, రాయవారం వెళ్ళారు.

దీనికి సమాధానంగా వైస్ ఛాన్సలర్ జూన్ నెల రెండవ కాలేజి కమిటీ ఎన్నికలు జరుగుతుచేస్తానని వాగ్దానం చేశారు. లేకపోయిన కాలేజి ప్రస్తుత కమిటీని గుర్తింపనని చెప్పారు

విశాఖ నర్సింగ్ సూపరింటెండెంటును బదిలీ చేయాలి

శ్రీ కె. గురుమూర్తి ప్రకటన

విశాఖపట్నం, ఏప్రియల్ 7

విశాఖజిల్లా కమ్యూనిస్టు నాయకులు. ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె గురుమూర్తి ఈ క్రింది విధంగా ప్రకటిస్తున్నారు

నర్సింగ్ విద్యార్థిని కుమారి రుక్మిణి ఆత్మహత్యా ప్రయత్నానికి దారితీసిన సంఘటనతో సహా నర్సింగ్ విద్యార్థినులపై అధికారులు సాగిస్తున్న పేచీపు వర్యలపై దర్యాప్తు జరిపించేందుకు రాష్ట్ర ఆరోగ్యమంత్రి విశాఖకు రానున్న వార్తను పురస్కరించుకొని, కుమారి రుక్మిణి ఆత్మహత్యా ప్రయత్న ఉదంతానికి సంబంధించిన సమాచారాన్ని గల్లంతు చేసేందుకు సాక్ష్యాధారాలు లేకుండా చేసేందుకు గత కొన్ని రోజులుగా కె. జి హెచ్. అధికారులు ప్రయత్నాలు సాగిస్తున్నారు. కుమారి రుక్మిణి అస్పత్రిలో అడ్మిట్ అయివున్న సమయంలో రాయబడిన కేస్‌షీట్లును తారుమారు చేయించేందుకు కూడా విఫల యత్నాలు సాగించినట్లు తెలియవస్తున్నది.

అస్పత్రిలోని అవినీతిపరులు ఆర్. ఎం. వో.మ తమ వర్యలకు సాధనంగా వినియోగించు కుంటున్నారు. కుమారి రుక్మిణి బదిలీకి కూడా ఆర్. ఎం. వో.మ పాదనం చేసినట్లు వెల్లడైంది. తమకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పగూడదనే ఆందోళనకొద్దీ, నర్సింగ్ విద్యార్థినులలో భయాన్ని కల్గించేందుకు కుమారి రుక్మిణిని బదిలీ చేయించారు.

మంత్రి జరపబోయే విచారణ నిష్పక్షపాతంగా జరగాలంటే వెన్వెంటనే నర్సింగ్ సూపరింటెండెంట్ శ్రీమతి అబ్రహాంను, నర్సింగ్ ట్యూటర్లు శ్రీ ఎ సత్యనారాయణ శ్రీ సుబ్రహ్మణ్యం, క్లర్కు కృష్ణమూర్తి ప్రభృతులను వెన్వెంటనే బదిలీ చేయవలసి వుంది

రోగులచే బట్టలుతికిస్తున్న పిచ్చాసుపత్రి అధికారి

ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ మెంటల్ అస్పత్రి బ్రాంచిలో సభ్యులుగా వుంటూ, యూనియన్ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటున్నాడనే కక్షతో దుష్టవ్యతిరేకంగా డ్రోబీ శ్రీ కొండలరావును గత నెల రోజులుగా సస్పెన్షన్‌లో ఉంచిన మెంటల్ అసుపత్రి సూపరింటెండెంట్, అస్పత్రిబట్టలను రోగులచేత ఉతికిస్తున్నాడు.

అస్పత్రి స్వీపర్లను, తన ఇంటిలో నౌకర్లుగా ఉపయోగించుకుంటూ, అస్పత్రిని పరిశుభ్రం చేసే పనిని రోగులకు వప్పగిందటం-వంటి చేష్టలకు అలవాటు పడిన సూపరింటెండెంట్, రోగులచేత బట్టలు ఉతికించటంలో ఆశ్చర్యమేమీలేదని అక్కడి ఉద్యోగులు వ్యాఖ్యానిస్తున్నారు. సూపరింటెండెంట్ నిషిద్ధ వర్యలను మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ తీవ్రంగా ఖండిస్తున్నది,

రాజమండ్రి వార్తలు

రాజ్యలక్ష్మి స్త్రీల కళాశాల దినోత్సవం

రాజమండ్రి, ఏప్రిల్ 7

రాజ్యలక్ష్మి స్త్రీల కళాశాల దినోత్సవం ఈ నెల 4 వ తేదీ సాయంత్రం డిప్యూటీ ఇనస్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు శ్రీ అబ్దుల్ సలాంఖాన్ అధ్యక్షతను జరిగింది.

ఆయన బాలికలను వైజ్ఞానిక సాంకేతిక విషయాలలో ఎక్కువశ్రద్ధ కనబరచాలని కోరారు.

కుమారి కె. రుక్మిణి ప్రిన్సిపాల్ రిపోర్టు చదువుతూ ప్రస్తుతం కళాశాలలో 28 మంది విద్యార్థినులు ఉన్నారన్నారు.

శ్రీమతి కాజా అబ్దుల్ సలాంఖాన్ అతిలో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

ఎకడమిక్ లెక్చరర్ శ్రీ కె. లీలాసుందరి వందన సమర్పణ చేశారు.

మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల ఉపాధ్యాయుని నీతిమాలిన చర్య

రాజమండ్రి 5 వ వార్డు మునిసిపల్ ఎలిమెంటరీ స్కూలులోని తిరపతి అనే ఉపాధ్యాయుడు మీనాక్షి అనే 9 సంవత్సరాల బాలికను మొన్న స్కూలులో మానభంగం చేశాడని, ఆ విషయం పిల్ల తండ్రి శ్రీ వెంకటరావు ఆర్జంటుగా పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ వార్త పట్టణంలో తీవ్ర సంచలనం కలుగచేసింది.

ఉపాధ్యాయులు కొందరు తమ విధులను సక్రమంగానిర్వర్తించడం లేదని, స్త్రీపురుషులు ఉపాధ్యాయులు కొందరు ఇష్టం వచ్చిన రీతిగా ప్రవర్తిస్తూ పాఠశాలలను నడకగదులుగా వాడుకుంటున్నారని గత మూడు నాలుగు నెలల నుండి పట్టణంలో సంచలనం బయలుదేరడం, ఈ శృంగార కార్యకలాపాలపై స్థానిక పత్రికలద్వారా ఆందోళన చేయడం జరిగింది. మునిసిపల్ అధికార్లు, చైర్మన్ ఈ ఘటనోర్ల విషయం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

గోదావరి బ్రిడ్జి వద్ద ముక్కలుగా తెగివున్న, యువతీ, యువకుల శవాలు

కొవ్వూరు వైపున గోదావరి బ్రిడ్జి వద్ద రైల్వే లైను మీద 3 వ తేదీ 15, 16 సంవత్సరాల వయస్సుగల ఒక యువకుడు, మరో యువతి శరీరాలు ముక్కలుగా తెగివడి ఉన్నాయి. వీరిద్దరూ రాజమండ్రి నుండి లెజవాడ పోయే గూడ్సు బండి క్రిందపడి వుంటారని భావించడమైనది.

ఈ శవాలప్రక్కన దొరికిన, ఒక తెలుగు పత్రిక దాబలా తూర్పుగోదావరిజిల్లా మండపేట దగ్గర ఏడిదగ్రామానికి చెందిన కె. వెంకట్రావు, ఆదిగ్రామం జి.పి.హెచ్ స్కూలు 9 వ తరగతిలోని పి. మాణిక్యం" అని సిరాతో పేర్లురాయబడివున్నాయి. ఇతర పేజీలలో "దయతో మరచిపొండి" "నాగుర్తులను గురించి అడగవద్దు" అని, హిందీలో "పరస్పరం ప్రేమించుకున్నాం" అనికూడా వుంది.

పై వివరాలవల్ల ఈ పేర్లు మరణించిన వారివేనని, వారిద్దరూ ప్రేమికులని, బుద్ధిపూర్వకంగా రైలుక్రింద పడి మరణించి వుంటారని భావించబడుతోంది.

రాజమండ్రి రైల్వేపోలీసులు జరిపిన దర్యాప్తులో దీనిని ఆత్మహత్యగా నిర్ధారణ చేశారు. శవాలను కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి పరీక్ష నిమిత్తం పంపారు.

ఆంధ్రవాల్‌చాడ్మింటన్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం

ఆంధ్రా బాల్ బాడ్మింటన్ ఎసోసియేషన్ కార్యవర్గ సమావేశం ఈ నెల 4 వ తేదీన శ్రీ ముప్పన రామచంద్రరావు అధ్యక్షతను ఇక్కడసమావేశమై మేనెల 9, 10, 11 తేదీలలో తేరపల్లిని క్విలన్‌లో జరుగబోయే 3 వ సౌత్‌జోన్ బాల్‌బ్యాడ్‌మింటన్ చాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనడానికి ఆంధ్రస్టేట్ తరపున 7 గురితో కూడిన ఒక టీమును పంపడానికి తీర్మానించారు. అంతేకాక ఎసోసియేషన్ అభివృద్ధికి వివిధకాల చర్యలను తీసుకోడానికి ఏర్పాటయిందారు.

24, 25, 26 వార్డుల ఉమ్మడి రోడ్డు అధ్వాన్న స్థితిని తొలగించాలి

స్థానిక కొత్తపేట యువజన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వోలుగు సూర్యనారాయణ తీర్మాంది ప్రకటన చేస్తున్నారు.

"రాజమండ్రి 24, 25, 26 వ వార్డులకు సంబంధించిన ఉమ్మడిరోడ్డు శ్యామలాంధ్ర గుడి దగ్గర వున్నది ఈ రోడ్డు మున్సిపల్ స్టేడియం రోడ్డుకు కలియుచున్నది ఈరోడ్డు కొంత భాగం త్రవ్వివేసినందున ప్రజలు ఆ రోడ్డు వెంబడి నడవడానికి చాలా ఇబ్బంది పడుచున్నారు. ముఖ్యంగా నిలువనీడు ఆరోడ్డు వెంబడి ప్రవహించుచుచే ఆ చుట్టుప్రక్కల కాపురముంటున్న ప్రజలు అనారోగ్యమునకు గురిఅవుచున్నారు. ఈ రోడ్డు అధ్వాన్న పరిస్థితిని మున్సిపల్ కౌన్సిల్‌వారు తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోడ్డు మరమ్మత్తుకు మూడు వార్డుల కౌన్సిలర్లు కృషి చేసి ప్రజల ఇబ్బందులను తొలగింపవలసిందిగా కోరుచున్నాను.

స్థానిక ప్రభుత్వ అనుమతి సూపరింటెండెంటు శ్రీ రామయ్య చెట్టిని వైద్యశాఖ మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్‌గా నియమిస్తూ, బదిలీ చేసిన సందర్భంలో ఈ నెల 1 వ తేదీ సాయంత్రం జిల్లా లేబరు యూనియన్ ఆధ్వర్యాన అనుమతిలో శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి అధ్యక్షతను ఒక వీడ్కోలు సభ జరిగింది.

శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ ఈ సందర్భంలో ప్రసంగించారు.

శ్రీ చౌదరి అధికార్లు సామాన్యుల పట్ల చూపేమంచికి చిహ్నంగా కార్మికులు హృదయపూర్వకంగా ఇస్తున్న వీడ్కోలనీ, ఇలాంటి వీడ్కోలు రాజమండ్రిలో కార్మికులు ఎవ్వరికీ ఇవ్వలేదని అన్నారు.

ఆసం ఎలక్ట్రికల్స్ అండ్ ఫ్రూట్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జనరల్ బాడీ

తూర్పు గోదావరిజిల్లా కడియం గ్రామానికి చెందిన ఆసం ఎలక్ట్రికల్స్ అండ్ ఇండియా ఫ్రూట్స్ఎంప్లాయీస్ యూనియన్ జనరల్‌బాడీ సమావేశం శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి అధ్యక్షతన ఇటీవల జరిగింది.

నూతన సంవత్సరానికి అధ్యక్షులుగా శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి, ఉపాధ్యక్షులుగా శ్రీ సి. కె. ఎస్. ధర్మరాజు. జనరల్ కార్యదర్శిగా శ్రీ వి.వి.రమణయ్య, కార్యదర్శిగా శ్రీ కె కృష్ణారావు, కోశాధికారిగా శ్రీ పి. వీర్రాజులను మరి 7 గురు సభ్యులను ఎన్నుకొన్నారు.

శ్రీయుతులు చిట్టూరి ప్రభాకరచౌదరి ముళ్ళపూడి సూర్యనారాయణలు కార్మికుల నుద్దేశించి ప్రసంగించారు. (వి. వి.)

ఖమ్మం ఆర్.టి.సి. కార్మికుల నిరాహారదీక్ష కొనసాగింపు

సంఘీభావాన్ని ప్రకటిస్తూ కార్పొరేషన్ అధికారులకు అనేక డిపోల కార్మిక సంఘాలు, నాయకుల టెలిగ్రాములు

(విశాలాంధ్ర విలేకరి)

ఖమ్మం ఏప్రిల్ 7

ఖమ్మం డిపో బస్సుల పరిస్థితిమెరుగవ్వాలని. కార్మికుల స్థితిగతులు బాగుపడాలని ఇప్పటికి 13 రోజులుగా కార్మికులు వంతులవారీగా కొనసాగిస్తున్న నిరాహారదీక్షను, బలపరుస్తూ అనేక డిపోలనుంచి కార్మికసంఘాలు, ప్రజలు, ప్రజానాయకులు, రాజకీయ పార్టీలు కార్మికుల పోరాటంపట్ల సంఘీభావాన్ని ప్రకటిస్తూ తక్షణమే కార్మికుల కోర్కెలను పరిష్కరించ వలసిందిగా కార్పొరేషన్ అధికార్లకు తెలియపర్చారు.

ఫలితంగా యీ నెల 2 వ తేదీ నాడు హైదరాబాద్ నుంచి కార్పొరేషన్ చీఫ్ ఇంజినీర్ మరియు వర్క్సు మేనేజరుగారలతో పాటు కృష్ణా డివిజన్ కంట్రోలర్ విజయవాడ నుంచి అసిస్టెంట్ మెకానికల్ ఇంజినీర్‌లు ఖమ్మం వచ్చి నిరాహారదీక్ష సల్పుతున్న కార్మికుల కోర్కెలను తెలుసుకుని డిపోకు వెళ్ళి అద్భుత అధ్వాన్నంగా పడివున్న బస్సులను డిపోలో ఏర్పాడిన నీటి కొరతను స్వయంగా తిలకించారు.

కార్పొరేషన్ అధికార్లతో నాయకుల చర్చలు

కార్మికుల సమస్యలు తెలుసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ఆర్ టి సి. యూనియన్ కార్యదర్శి శ్రీ హరిహరరావు మాదా వచ్చారు వారితోపాటుగా కృష్ణాడివిజన్ అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ కృష్ణమూర్తి కూడా వచ్చారు.

హైదరాబాదునుంచి వచ్చిన కార్పొరేషన్ అధికార్లను యూనియన్ నాయకులు వెళ్ళి కలుసుకొని యీ డిపో పరిస్థితినిగురించి డిపోమేనేజరు అవలంబిస్తున్న నిర్లక్ష్యవిధానాన్ని గూర్చి వివరించారు.

కార్మికుల జనరల్ బాడీ సమావేశం

ఈనెల 2 వ తేదీనాటి రాత్రి సత్యాగ్రహ శిబిరంవద్ద కార్మికుల సర్వసత్యా సమావేశం శ్రీ యస్. ఎ రహీం (ఖమ్మం డిపో కన్వీనర్) అధ్యక్షతన జరిగింది. యూనియన్ యిప్పటికి కార్మికుల కోర్కెలపైన నిర్వహించిన కార్యకలాపాలను, తదితర విషయాలను వివరించారు.

తిరిగి డిపార్టుమెంటు ఉన్నతాధికార్లతో సంప్రదించేందుకు యూనియన్ నాయకులు ఈనెల 3 వ తేదీన హైదరాబాద్ వెళ్ళారు

శ్రీ వి. శిఖామణి పరామర్శ

ఖమ్మం ఆర్. టి సి కార్మికులు జరుపుతున్న నిరాహార దీక్షను బలపరుస్తూ యీ రోజున వరంగల్‌డిపో కమిటీ డిప్యూటీ సెక్రటరీ శ్రీ వి. శిఖామణి వచ్చి కార్మికులను పరామర్శించి తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

కమ్యూనిస్టు పార్టీ

రాష్ట్ర వ్యాపితంగా శాఖా మహాసభలు

మానుకోట, ఏప్రిల్ 7

వరంగల్ జిల్లా, మానుకోట తాలూకా వసిడిపల్లె బొజ్జన్నపేట, సింగారం గ్రామాలల్లో జరిగిన శాఖా మహాసభలు, జనరల్‌బాడీ సమావేశాలకు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎం. వెంకటమల్లు కార్యవర్గ సభ్యులు శ్రీ యుతులు ధర్మారపు లాలయ్య, పి. మల్లారెడ్డి హాజరయ్యారు.

వసిడివల్లెలో

వసిడిపల్లె గ్రామ శాఖా మహాసభ మార్చి 27వ తేదీన శ్రీ కొమ్మనూరు నారాయణ అధ్యక్షతన జరిగింది శ్రీ బుదగం వెంకటయ్య కార్యదర్శిగా, శ్రీ గండసిరి రాములును సహాయ కార్యదర్శిగా బండ్యాల సోమయ్య, మూపతి బాలమల్లు బండ్యాల అంతయ్య గారిని కమిటి సభ్యులుగా యెన్నుకున్నారు.

బొజ్జన్నపేటలో

బొజ్జన్నపేట గ్రామ శాఖ మహాసభ మార్చి 30వ తేదీన శ్రీ పి జగదీశ్వరరావు అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు వల్లెర్ల ధర్మారావుగారిని కార్యదర్శిగా, బొటవంద పాపయ్యగారిని సహాయ కార్యదర్శిగా, తొమ్మిది మందితో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.

సింగారంలో

సింగారం పార్టీ జనరల్‌బాడీ సమావేశం మార్చి 29 వ తేదీన శ్రీ ఆగయ్య అధ్యక్షతన జరిగింది. జీతగాండ్లకు ఆరువందలు జీతం యివ్వాలని తీర్మానించారు.

ముస్లెలేడులో

ముస్లెలేడు గ్రామ జనరల్‌బాడీ సమావేశం మార్చి 20 వ తేదీన శ్రీ బసవయ్య అధ్యక్షతన జరిగింది. వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలదట్టం వెంటనే అమలు జర్పాలని తీర్మానించారు. పై అన్ని సమావేశాలలో తెలుగుజాతి ఐక్యంగా వుండాలని, ప్రత్యేక తెలంగాణారాష్ట్రం నెలకొల్పడం సరికాదని, తెలంగాణాకు యిచ్చిన హామీలు వెంటనే అమలుజర్పాలని తీర్మానించారు.

కొవ్వూరు తాలూకాలో

వట్రపు గోదావరిజిల్లా, కొవ్వూరుతాలూకా చిన్నాయిగూడెం గ్రామ కమ్యూనిస్టుశాఖ సమావేశంమార్చి27 వ తేదీనజరిగింది సమావేశానికి 25మంది సభ్యులు హాజరయ్యారు.

విశాలాంధ్ర విచ్చిన్నానికి జరుగుతున్న కుట్రలను, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను జిల్లా సమితి సహాయ కార్యదర్శి శ్రీ ఇందుకూరి సుబ్బరాజు వివరించారు.

ఏప్రియల్ చివరివారంలో శాఖా మహాసభ జరపాలనీ, 50 మంది పార్టీ సభ్యత్వం చేర్పించాలని, పార్టీ నిధి వసూలు పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

ధామ్మేరులో

దొమ్మేరు గ్రామ కమ్యూనిస్టుశాఖ సమావేశం మార్చి 28 తేదీ రాత్రి జరిగింది. ఈ సమావేశానికి శ్రీ గురుకొండ నారాయణ అధ్యక్షత వహించారు. 15 మంది సభ్యులు హాజరయ్యారు.

జిల్లా సమితి సహాయ కార్యదర్శులు శ్రీ యుతులు ఐందుకూరి సుబ్బరాజు, మారెళ్ళ నరసింహారావు, తాలూకా సమితి సహాయ కార్యదర్శి శ్రీ చేకూరి భద్రరాజు హాజరై పార్టీనిధి, సభ్యత్వం గురించి వివరించారు.

పార్టీనిధి రు. 1000 లు వసూలు చేయాలని నిర్ణయించారు.

కుటుంబ నియంత్రణ కేంద్రం నిర్వహణ

తిరువతిలో

తిరువతి, ఏప్రిల్ 7

స్థానిక శ్రీరాం నారాయణ అనుమతి యందు గత పది దినములనుంచి ప్రత్యేకముగా నిర్వహింపబడుతున్న కుటుంబ నియంత్రణ కేంద్రమున ఇంతవరకు సుమారు 450 మంది స్త్రీలు, 400 మంది పురుషులు ఆపరేషన్లు నిర్వహించుకున్నట్లు తెలియవచ్చినది, ఈ కుటుంబ నియంత్రణ కేంద్ర నిర్వహణ కృషిలో చిత్తూరుజిల్లా కలెక్టరు శ్రీ అజంత ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.

ఊటుకూరులో ప్రజా సేవాదళ్ సభ్యుల కవాతు

తిరువూరు, ఏప్రిల్ 7

ప్రజాసేవాదళ్ శిక్షణా శిబిరం ముగింపు సందర్భంలో ఊటుకూరు గ్రామంలో సేవాదళ సభ్యులు మార్చింగ్ చేశారు. ప్రజలందరూ వారి ప్రదర్శనను తిలకించారు. నిర్వాహకులు రామిశెట్టి కృష్ణయ్య, కె. విజయారావు సేవాదళ్ నిధులగురించి వివరించారు.

యీ సందర్భంలో హరిజనవాడలో జరిగిన బహిరంగసభకు రామిశెట్టి కృష్ణయ్య(సహాయ కార్యదర్శి, తాలూకా కమ్యూనిస్టు సమితి) ప్రస్తుత రాజకీయ పరిస్థితులు గురించి మాట్లాడినారు.

ఊటుకూరు గ్రామంలో పశువుల అసుపత్రి

సహాయార్థం నాటక ప్రదర్శన

తిరువూరుతాలూకా ఊటుకూరుగ్రామంలో పశువుల అసుపత్రి సహాయార్థం కె. వి సూరారి మెమోరియల్ ప్రజానాట్యమండలి వారు "కృతిసేవాదళ్" నాటకం ప్రదర్శించారు. ప్రజాసేవాదళ్ సభ్యులు నాటక ప్రదర్శన జరుగుటకు అవసరమైన సహకారం అందజేశారు.

కరాలపాడు గ్రామ పంచాయితీ ధనం దుర్వినియోగం

కరాలపాడు, ఏప్రిల్ 7

వల్లూరు తాలూకా కరాలపాడు గ్రామ పంచాయితీ సర్పంచ్ గ్రామంలో హడావిడిగా రోడ్లకు మరమ్మతు ప్రారంభించారు. మహమ్మదీయుల బజార్లో ఒక రోడ్డు, చావడి వద్ద ఒకటి, చెర్వుకట్టవెంట మరొక రోడ్డు మొత్తం మూడు రోడ్లు రిపేర్లు ప్రారంభించారు.

మరుమకాని, యిసుకకాని, మందెలు కట్టడంగాని, సూపర్‌వైజరువచ్చి కొలతలు కొలవడం కాని, ఏమీ లేకుండానే రోడ్డుపైన పర్చడం పారంభించారు. ఒక అంగుళం మందం కూడా మరుమ పర్చకపోవడంవల్ల ఇందులో బ్లాక్ అధికార్లు, సర్పంచ్ కలిసి కుంభకోణంచేసి పంచాయితీ డబ్బును స్వాహా చేస్తున్నట్లుగా ప్రజలు చెప్పుకొంటున్నారు. కాబట్టి పై అధికార్లు జోక్యం కలుగజేసికొని ఈ దుర్వినియోగాన్ని అడుపుచేయాలని ప్రజలు కోరుచున్నారు.

శృంగవృక్షంలో కుటుంబ నియంత్రణ శిక్షణా శిబిరం

భీమవరం, ఏప్రిల్ 17

భీమవరం తాలూకా, కొణితివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యమున శృంగవృక్షం గ్రామంలో మార్చి 29 వ తేదీ నుండి 31 వరకూ కుటుంబ నియంత్రణ శిక్షణా శిబిరం ఏర్పాటు చేయబడింది.

31వ తేదీన శృంగవృక్షంగ్రామ సర్పంచ్ శ్రీ కె. సత్రాజుచే 60 మంది కుటుంబ నియంత్రణ శిక్షణకు యోగ్యతా సర్టిఫికేట్లు యివ్వబడ్డాయి. శ్రీ యల్ సీతారామయ్య శిక్షణా కేంద్రమునకు సహకరించిన వారికి పతకములకు కంగన సమర్పణ చేసిరి (వి. వి.)

కనిగిరి సమితి ప్రాథమికోపాధ్యాయ సంఘ మహాసభ

మే 3, 4, తేదీలలో

జరుపుటకు నిర్ణయం

కనిగిరి ఏప్రిల్ 7

కనిగిరి సమితి ప్రాథమికోపాధ్యాయ సంఘ అర్గనైజింగ్ కమిటీ సభ్యుల సమావేశం, ఈ నెల 1 వ తేదీన కనిగిరిలో శ్రీ టి వి సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. శ్రీ అర్. సీతారామారావు కార్యదర్శి నివేదికను తీర్మానములను ప్రవేశపెట్టగా ఏకగ్రీవముగా ఆమోదించబడింది కనిగిరి సమితి ప్రాథమికోపాధ్యాయ సంఘ 7వ మహాసభను 1969 మే నెల 3 4 తేదీలలో కనిగిరిలో జరుపుటకును స్వాగత అర్గనైజింగ్ కమిటీయే ఆహ్వాన సంఘంగా వ్యవహరించి మహాసభను దిగ్విజయముగా జరుపుటకు కృషి చేయవలసినదిగా నిర్ణయించబడినది

అధ్యక్షులుగా శ్రీ టి వి. సుబ్బారావు, కార్యదర్శిగా శ్రీ అర్. సీతారామారావు, మరో 19 మంది సభ్యులతో ఆహ్వానసంఘం ఏర్పాటయింది.

బ్యాంకు వర్కర్ల శిక్షణా తరగతులు ప్రారంభం

భీమవరంలో

భీమవరం, ఏప్రిల్ 7

భీమవరంలో స్టేట్‌బ్యాంకు భవనంలో శ్రీ కె. శివరామకృష్ణరావు అధ్యక్షతన బ్యాంకు ఎంప్లాయీస్ శిక్షణా తరగతులకు ఈనెల 3 వ తేదీన ప్రారంభోత్సవంజరిగింది.

శ్రీ కె. సన్యాసయ్య (డి యస్. అర్. కాలేజి ప్రిన్సిపాల్) శిక్షణా తరగతులకు ప్రారంభోపన్యాసం గావించారు శ్రీ వేగేశ్న సోమరాజు ప్రధాన అతిథిగా విచ్చేసినారు. అంతకుముందు వి యస్. వి యస్. ప్రకాశరావు స్వాగతం చెప్పారు

టౌన్ హాలులో కళాకారునికి సన్మానం

భీమవరం టౌన్‌హాలులో 2 వ తేదీన కళాకారులయిన శ్రీ భావరాజు సుబ్బారావుకి సన్మానం జరిగింది.

వీరు ప్రఖ్యాత కథానటులయిన శ్రీ పాలగుమ్మి పద్మరాజుని మేనల్లుడు.

టౌన్‌హాలు ప్రెసిడెంటు శ్రీ వి. సోమరాజు మాట్లాడుతూ, కళాకారులను, కవులను, రచయితలను టౌన్‌హాలు ఇంతకు పూర్వం గూడా సన్మానించబడుతున్నదనీ, శ్రీ సుబ్బారావు కళారంగంలో యింకా అభివృద్ధి సాధించాలన్నాడు.

శ్రీ వి. వెంకట్రావు (మేజిస్ట్రేట్.) కళాకారునకు వస్త్ర (రు. 120) బహూకరించారు

భావరాజు సుబ్బారావు, (కళాకారుడు) సినీనటుల మాటల అనుకరణ "మానవుడు" అనే నాటిక.. "మరోమోహంజోదారువాటిక" రక్తకన్నీరు, అనారిలెండు రంగాలు ప్రదర్శించి ప్రజల మన్నన పొందినారు.

శ్రీరామనవమి సందర్భంగా నృత్య ప్రదర్శనలు

భీమవరంలో శ్రీరామనవమి ఉత్సవ సందర్భంగా మోటారు వర్కర్సువారిచే ఏర్పాటు చేయబడిన సందిరిలో ఈ నెల 3 వ తేదీని శ్రీ కోరాడ నరసింహారావుచే నృత్య ప్రదర్శన జరిగాయి. పేలాలిమంది వచ్చి ప్రదర్శనను ఆసక్తితో చూచినారు.

దొడ్డిపట్ల, శిరగారపల్లి గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం

దొడ్డిపట్ల, ఏప్రియల్ 7

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం తాలూకా దొడ్డిపట్ల, శిరగారపల్లి గ్రామాలలో మార్చి 29వ తేదీన విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయబడింది.

జిల్లా కలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు అధికారులు, అనధికారులు హాజరయ్యారు. (వి. వి.)

బోడిపాలెంలో పంచాయితీ పన్నులు పూర్త

విశాలాంధ్ర

1969 ఏప్రిల్ 8 మంగళవారం

చంద్రశేఖర్ ఉదంతం

మురార్జీ - బిర్లాల లాలూచీని బహిర్గతం చేసినందుకు శ్రీ చంద్రశేఖర్‌ను కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం మందలించింది. ఆ మందలింపు ఏ రూపంలో ఉండాలి అనే అంశం ప్రధాని ఇందిరా గాంధీకి వదలివేశారు.

చంద్రశేఖర్‌పై ఎట్టి క్రమశిక్షణాచర్య లేకుండా, ఏదో మామూలు మందలింపుతోనే సమస్య పరిష్కారమైనట్లు పైకి కనపడవచ్చు. కాని అసలు విషయం అదికాదు.

అధికార పదవిలో వుండి, గుత్త పెట్టుబడిదారులకు అగ్రగణ్యుడైన బిర్లాలకు చాటుమాటున ఎన్నో రాయితీలు కల్గిస్తున్న మురార్జీని అభిశంసించవలసిందిపోయి ఈ మోసాన్నంతా బహిర్గతం చేసిన చంద్రశేఖర్‌నా మందలించటం!

తాను ఈ విషయమై మురార్జీ దేశాయికి, ప్రధాని ఇందిరా గాంధీకి ఎన్నో లేఖలు ఇంతకుముందే వ్రాశానని చంద్రశేఖర్ తన సంజాయిషీలో స్పష్టం చేశాడు. వాటిని సకాలంలో పార్లమెంటరీ పార్టీలో ఎందుకు చర్చకు పెట్టలేదు.

ఇలా నెలల తరబడి సమస్యను వాయిదా వేయటం యాదృచ్ఛికంగా జరుగుతున్న ఘటనకాదు. బిర్లాలతో కాంగ్రెసు నాయకత్వానికిగల రహస్య అనుబంధాన్ని దాచిపెట్టడానికి ఉద్దేశ్యపూర్వకంగా జరుగుతున్న యత్నం.

ఈ లాలూచీ వ్యవహారాన్ని బహిర్గతంచేసిన చంద్రశేఖర్ ప్రజాతంత్ర శక్తులకొక సేవ చేశారు. ఇది సహించలేక, అతనిపై ఆంక్షలు విధించాలని, క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని మురార్జీవర్గం నిప్పులు కక్కుతున్నది. ఈ కుట్రకు ఇప్పుడు కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యవర్గం ఆమోదముద్ర లభించింది.

తాను చేసిన దాంట్లో, చెప్పిన దాంట్లో ఈషణ్మాత్రం దోషం లేదని ఇప్పటికీ చంద్రశేఖర్ స్పష్టం చేస్తూనే ఉన్నారు. అది హర్షనీయం.

చంద్రశేఖర్‌లాంటి కాంగ్రెసు పార్టీలోని ప్రజాతంత్ర వాదులు మరొక అడుగు ముందుకు సాగాలి.

కాంగ్రెసుపార్టీ పరిధిలోనే, మురార్జీవర్గం లాలూచీలను, కాంగ్రెసు నాయకత్వం అవక తవకలను బహిరంగపరచి ప్రయోజనంలేదు. కాంగ్రెసు నాయకత్వం అనుసరిస్తున్న విధానాలు ఆర్థిక వ్యవస్థను విదేశీ స్వదేశీ గుత్త వర్గాలకు తాకట్టు పెట్టేవిగా ఉన్నాయి. ఇందుకు వ్యతిరేకంగా వామపక్ష ప్రజాతంత్రపార్టీలు నిర్విరామంగా పోరాడుతున్నాయి.

ఈ శక్తులతో బాహాటంగా చేతులు కలిపి, సమైక్యంగా కృషి చేయటంద్వారానే శ్రీ చంద్రశేఖర్ వంటివారు తమ బాధ్యతను నిర్వర్తించిన వారౌతారు.

కాంగ్రెసు నాయకులలో ప్రతిఒక్కరూ ఏదో ఒక రూపంలో బిర్లాలనుండి ప్రతిఫలం పొందుతూనే ఉన్నారు. కొందరు మంత్రులు నెలసరి వేతనాలనే సంపాదిస్తున్నారు. మరి కొందరు తమ బంధు మిత్రులను బిర్లా సంస్థలలో పదిలమైన పదవులలో ప్రతిష్ఠించుకున్నారు కేవలం బిర్లాలు మాత్రమేకాదు, దేశంలోని గుత్త పెట్టుబడిదారీ కుటుంబాలన్నీ అటు కాంగ్రెసు వార్టీనో, ఇటు స్వతంత్రపార్టీనో బలపరుస్తున్నాయి. తమ స్వప్రయోజనాల సాధనకు ఈ పార్టీలను వినియోగించుకుంటున్నాయి.

గుత్త వర్గాల కబంధ హస్తం నుండి దేశ ఆర్థిక వ్యవస్థ బయటపడాలంటే, ముందుగా కేంద్రంలో సైతం కాంగ్రెసు పార్టీ అధికారం అంతంకావాలి. వామపక్ష ప్రజాతంత్ర శక్తుల సంఘటన రూపొంది, అధికారాన్ని స్వీకరించాలి. ఇట్టి సంఘటన రూపొందాలంటే కాంగ్రెసులోని వామపక్ష. ప్రజాతంత్ర వాదులు నిర్వర్తించవలసిన బాధ్యత ఎంతో ఉంది.

చంద్రశేఖర్ ఉదంతం ఇట్టి ఆవశ్యకతను మరొకసారి నిరూపిస్తున్నది. కాంగ్రెసులోని ప్రజాతంత్రవాదు లందరూ తమ స్థానం ఎక్కడో నిర్ణయించుకోవలసిన అవసరాన్ని నొక్కి చెబుతున్నది.

ఆదర్శజీవి, ప్రజాసేవకుడు శ్రీ దర్శి లక్ష్మయ్యకు జోహార్లు

తృతీయ వర్ధంతి సభలో వేలాది ప్రజల, కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తల శ్రద్ధాంజలి

పెదకూరపాడు, ఏప్రియల్ 7

ఆదర్శజీవి, పట్టుదలతో ప్రజలకు సేవ చేయాలని కాంక్షించిన మహనీయుడు అయిన శ్రీదర్శిలక్ష్మయ్య తృతీయ వర్ధంతి మార్చి 30 వ తేదీన పెదకూరపాడులో జరిగిన సందర్భంగా వేలాది ప్రజలు, కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు, తదితరు ప్రముఖులు ఆయనకు జోహార్లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు.

ఆ రోజు సాయంత్రం శ్రీ దర్శి లక్ష్మయ్య విగ్రహాన్ని ఎర్రజెండాల మధ్య గ్రామంలో ఊరేగించారు.

ఈ ఊరేగింపు సందర్భంగా ఇతర గ్రామాలనుండి కూడా అనేక వేలమంది ప్రజలు ఎర్రజండాలతో బ్యాండ్ వాయిద్యాలు, కళాకారులు చేసుకుంటూ వచ్చి బహిరంగమైన ప్రదేశంలో జరిపారు.

రాత్రి 10 గంటలకు స్థానిక స్మారక స్తూపంవద్ద జండా ఎత్తివేసిన అనంతరం అమరవీరులకు జోహార్లు అనే గేయాలు వత్తెవల్ల మువజ్జం సంతో వారు పాడారు.

తర్వాత జరిగిన బహిరంగ సభలో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ గంజి మునలయ్య అధ్యక్షత వహించారు. శ్రీ దర్శి లక్ష్మయ్యగారికి జోహార్లర్పిస్తూ, రాష్ట్ర కమ్యూనిస్టు (మార్క్సిస్టు) పార్టీ కార్యదర్శి శ్రీ మోటూరి హనుమంతరావు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యల సందేశాలు పంపారు.

శ్రీ దర్శి లక్ష్మయ్య పేద ప్రజల కొరకు ఎనలేని కృషిచేస్తూ వారి అభివృద్ధికి పాటుపడిన నిస్వార్థపరుడు ఆదర్శ ప్రజాసేవకుడు అన్నారు.

ఈ సభ జనుమద్రవరం కాలాలని కోరుతూ శ్రీ లక్ష్మయ్యగారికి జోహార్లర్పిస్తూ, రాష్ట్ర కమ్యూనిస్టు (మార్క్సిస్టు) పార్టీ కార్యదర్శి శ్రీ మోటూరి హనుమంతరావు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యల సందేశాలు పంపారు.

సభలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మండవాటి నాగిరెడ్డి మాట్లాడుతూ,

గాజు కొంపల్లో బ్రతికేవారు ఇతరులపై రాళ్లు రువ్వరాదు

భద్రాచలం ఐ.యల్.టి.డి. కార్మికుల్లోని బలాబలాల గురించి శ్రీ బాలాజీదాస్ తప్పుడు వ్రాతలు

భద్రాచలం బ్రాంచి ఐ.ఎల్.టి.డి. కంపెనీ వర్కర్సుయూనియన్ అధ్యక్షులు శ్రీ పి. నాగేశ్వరరావు. బ్రాంచి సహాయ కార్యదర్శి శ్రీ వి. భూపతిరావు గార్లపైన అబద్ధాలతోకూడిన వార్తను మార్చి 22 వ తారీఖున ప్రజాశక్తి పత్రికలో శ్రీ బాలాజీదాసు వ్రాశారు

భద్రాచలం బ్రాంచిలో 413 మంది కార్మికులని, తమకు శ్రీల నియోజక వర్గములో 188 మంది ఓట్లు చేశారని, అది రివిజనిస్టులకు చెంపపెట్టుఅని, భద్రాచలం కార్మికులపైన మా నాయకులు దౌర్జన్యాలను జరిపినారని, వేలరూపాయలు కాజేసినారని ఇంకా వగైరా కొన్ని వ్రాసుకున్నారు.

మేము వెనుక విశాలాంధ్రలో వ్రాసిన వార్తలో మాకు మొత్తం కార్మికులలో మెజార్టీ వున్నదని వ్రాశాము. అది యిన్నటికి యదార్థమే? రెన్నుర్లు 19 మందిలో ఎన్నికల ముందుగానే మాకు 16 గురు పక్షత్వం చెల్లించారు. వారికి ముగ్గురు మాత్రమే చెల్లించారు. ఇది గాదని నవాలు చేయగలరా?

మగవారి అభ్యర్థికి మీ కెన్ని ఓట్లు వచ్చాయి

మగవారిలో మాకు శ్రీ పెరమయ్య గెలిచినట్లు శ్రీ దాసు వ్రాశారు. గాని ఆయనకు వచ్చిన ఓట్లు వ్రాయలేదు మగవారి నియోజకవర్గంలో శ్రీ పెరమయ్యకు 73 ఓట్లు, శ్రీలలో 138, రెన్నుర్లు 16. మొత్తం 227 మంది మాకు మెజారిటీ వున్నట్లు వ్రాశాము. మగవారిలో వారిఅభ్యర్థికి 14 ఓట్లు మాత్రమే వచ్చినవి, మేము వ్రాసిన వార్తలో వక్రీకరణ ఏమిటో మాకు తెలియటలేదు.

వారికి పెద్ద మెజారిటీ ఏమిటో కూడా వారి పత్రికలో ఓట్ల వివరాలు యిన్ని తమకు వచ్చినట్లు వ్రాయకుండా ఆడవారిలో అధికంగా ఓట్లు వచ్చినట్టు మాత్రం వ్రాసుకున్నారు. వారికి కార్మికులలో నిజంగా బలం వుంటే వారి ఫెడరేషన్ బ్రాంచి కార్యదర్శి, నా పైన, క్యాంటీన్ కమిటీకి నామినేషను వేసి ఎందుకు ఉపసంహరించుకున్నట్లు? శ్రీ దాసు చెప్పగలరా?

ఆడవారిలో కొద్ది మెజార్టీ రావడానికి కారణం, మార్చి 7వ తేదీ రాత్రి భద్రాచలం బ్రావెలర్సు బంగళాకు కొందరు మేస్త్రీలను, ముఖ్యంగా తర్ల కార్మికులను పిలిచి, శ్రీయుతులు బాలాజీదాసు, చంద్రం, చంద్రరావులు వుండగానే, చంద్రరావు చెప్పిన పచ్చి అబద్ధాలు యిచి.

"ఇదిగో నేను రామానందరావుగారి దగ్గరకు వెళ్ళి లోను 20 వేలు తెచ్చాను. కొంత మార్చివాను." మిగిలినది బ్యాంకులో వున్నది. యిదిగో అని బల్లమీద నోట్ల కట్టలుచూపించి, "రేపు ఓట్లు అయిపోయిన వెంటనే మొత్తం డబ్బు మార్చి తమ ముఠావార్కి మనిషి కి 100/ చొప్పున యిస్తాను." అనిచెప్పినమాటలు యదార్థం గాదా?

అప్పారావేదని, యిక రాదని, తేల్చిన శ్రీ దాసుగారు, చంద్రంగాడ్లు ప్రక్కనే వుండి అబద్ధాలను ఎందుకు ఖండించలేదు.

ఈడబ్బు ఆశ చూపినది యదార్థమని మేము రుజువు చేస్తాము. రేపు డబ్బు యిస్తారుగదా అని, ఆశతో శ్రీ కార్మికులు

శ్రీ

సుందరపు మృత్యుంజయఆచారి

కొందరు మోసపోయారు. అందులో తర్ల కార్మికులు మరీ మోసపోయారు. అయినప్పటికి వారు సాధించినదేమిటి? ఎన్నికలయిన తెల్లవారినుండే అప్పు ఏది, ఎప్పుడు యిస్తారు, అని చంద్రరావును నిలదీసి కార్మికులరుగుచున్న మాట నిజంగాదా?

బహిరంగసభ ఎందుకు జరుపలేదు?

ది 22.1.69 న శివాలశెట్టి ఆంజనేయులు, బాలాజీదాసు, ఒ మీటింగు భద్రాచలంలో జరుగుతుందని కొంగా సూర్యారావు పేరుతో కరపత్రం వేసి, తర్ల నుండి, ఎర్లబూర్ల, కార్మికులందరకు బస్సుచార్జీలు యిస్తాం భోజనాలు పెడతామని. ప్రతిమారినా ఆ రోజు కార్మికులు రాకపోతే 23.1.69 వరకు శివాలశెట్టి భద్రాచలంలోవుండినా (శ్రీదాసురాలేదు) 28 మంది కార్మికులు మాత్రమే హాజరయినారు; వారితోమాట్లాడినారు. 23.1.69 ఉదయ కంపెనీలోకి వెళ్ళి, శ్రీ శివాలశెట్టి గుమాస్తాగనుక కంపెనీలోవున్న లీఫ్‌హేండింగ్ సూపర్‌వైజర్లను, హెడ్డుసూపర్‌వైజర్లను కల్సుకొని, తమ పెడరేషనుకు అనుకూలంగా ప్రచారం చేయమని పరుపు నిలబెట్టమని, ప్రతిమాలుకున్నది. యదార్థం గాదా?

ఆ తరువాత వర్కిట్టు కొని, హెడ్ సూపర్‌వైజరు, లీఫ్‌హేండింగ్ సూపర్‌వైజరు, కార్మికులపై నిత్యం వత్తిడి తెస్తూ, ఎగ్రిమెంటు ప్రకారం చేయండి? లేకపోతే బయటకు పోతారు. యిది మల్లయ్యలింగం భూపతిరావుగార్లు చేసుకొన్న ఎగ్రిమెంట్. గనుక సరిగా పనిచేయండి. చేయకపోతే పని నుండి తొలగిస్తానని, అంటూ బహిష్టు అయిన కార్మికులను గూడా బయటకు పోనివ్వకుండా అపు చేసి యిలా పోకుండా మీ నాయకులు ఎగ్రిమెంటు అయినారు. అని ప్రచారంచేస్తూ వారానికి 7 గురు చొప్పున నోటీసులు ఇవ్వడం. యదారంగాదా?

ఈ విషయం కంపెనీ కార్మికులకు తెలియదా? ఈ విషయం కార్మికులను బహిరంగంగా విచారించుదాము, దమ్ముదుంటేనిలవండి?

అప్పటినుండి మా కార్మికులపై తీవ్రమైన వత్తిడులు సూపర్‌వైజరు చేసినందువలనే ఎన్నికల కాలంలో మరీ తీవ్రంగా పెంచినందున, శ్రీలలో సహజంగా కొందరు ఓట్లు వేశారు.

అబద్ధాలకు అంతుండాలి

మాకు వందమంది కార్మికులున్నారు. మీకే మెజార్టీ వున్నదని, మానంపు అధ్యక్షులు శ్రీ పి. నాగేశ్వరరావు, శ్రీ దాసుతో అన్నట్లు మరొక అబద్ధం. యదార్థంగా బాలాజీదాసే గతసంవత్సరం, మాకు రెండువంతులు. మీకు ఒకవంతు. బలమున్నది. అని గిరిప్రసాద్‌గారితో మాట్లాడుచుండగా, యింతలో నాగేశ్వరరావు కన్పించగా ఈ సంవత్సరం యిప్పుడు ఓట్లు ఫలితాలు ఎలా వుంటవో చెప్పలేమ. అని స్టేటు ఫిరాయించిన శ్రీ దాసుగారు ప్రజాశక్తిలో తల్లక్రిందులుగా వ్రాసుకున్నారు.

మా యూనియన్ సహాయ కార్యదర్శి వేల రూపాయలు కాజేశారని, మెజార్టీ తెస్తానన్నారని, చెప్పినట్లు నాగేశ్వరరావుగారు పెద్దయ్యారి అయినట్లు వ్రాశారు.

ఇదియా? తైగే దొంగే దొంగ అని అరిచినట్లుంది.

చంద్రరావు ఒక పెద్ద కాంట్రాక్టరు

మీ ఫెడరేషన్, డాయింటు కార్యదర్శిగా చలామణీ అవుచున్న, బండారు చంద్రరావు, తూర్పు గోదావరి జిల్లా వానపల్లినుండి ప్రతికలేక భద్రాచలం వచ్చి, ఆ్యాడీ కంపెనీలో చేరి, (వర్కరుగా) 12 గంటలవరకు పనిచేసి, మధ్యాహ్నము రెస్టు కూడా తీసుకోకుండా కంపెనీలో పనిచేయుచున్న గుమస్తాలకు అన్నం క్యారేజీలను, మోసిన సంగతి ఈ కార్మికులకు తెలియదా?

భద్రాచలంసర్పంచ్, శ్రీవందిరి రామిరెడ్డి వ్యవసాయంలోపనిచేసి, తాపీమేస్త్రీల దగ్గర యిటుకలు, మట్టి మోసి, రోజు కూలీచేసుకొన్న సంగతి మరచిపోయారా? ఇప్పుడు ఒక పెద్ద కంట్రాక్టరుగామారిపోయారు! ఈ వేలరూపాయలు మీరు యిచ్చారా? లేక మీ పార్టీ యిచ్చినదా? లేక ఇంద్రజాల, మహేంద్రజాలమా? ఏమిటి యీ మార్పుకు కారణం?

కార్మికుల శ్రమశక్తిని దోచుకునేవారు కంట్రాక్టరు. సంవత్సరాల తరబడి, కంట్రాక్టులు చేస్తూ పుల్లకూపు కంట్రాక్టరుగాను, రోడ్డు కంట్రాక్టరుగాను మారుపేర్లతో చేస్తూ, కార్మికులశ్రమశక్తిని దోపిడీ చేస్తుంటే, మీ పార్టీగాని, మీరుగాని ఈరోజువరకు ఏమి చర్యలు జరిపారు? ఇది మీకు తెలియదు గాబోలు!

పారెస్టు డిపార్టుమెంట్‌వారు, కోయలను కష్టపెట్టకుండా అపుచేసినపుడు పట్టణ కమిటీ ఆందోళనచేసి. ఆర్థిక వనరులు సమకూర్చి, బోరా అప్పులరెడ్డి పేరుతో కూపుపాటపాడి కూపుపెత్తనం ఈ చంద్రరావుకు అప్పచెప్పి తేఅందులో అప్పుచేసి, కొన్ని వేల రూపాయలు మిగలగా అసలు మిగలలేదని పార్టీని, ప్రజలను, మోసగించి, ఈ వేల రూపాయలు ఈచంద్రరావుకాజేసినసంగతి తమరికి తెలియకపోవచ్చునుగాని, ఈ ప్రాంత ప్రజలకు, కార్మికులకు తెల్సును.

ఇది యాథార్థంగాదని నిలబడగలరా అని సవాలు చేస్తున్నాం.

పరాభవించబడేది ఎవరు?

మేము ఎవరిచేతా యింతవంకకు పరాభవింపబడలేదు. అటువంటిదశరాదుగూడా? కంపెనీ కార్మికులకు ఎన్నికలకు ముందు మీ చంద్రరావు. చెప్పిన అబద్ధాలు, (లొమ్ములుయిస్తామని) అవలు జరగలేదని కార్మికులు బజారులో నిలదీసి అడుగుచుంటే, సమాధానం. చెప్పలేక, అడలేక మద్దెల ఓడగట్టు, మా యూనియన్ నాయకులపై తప్పుడు ప్రచారం చేస్తున్నాడు.

ఇంతచేసిన మీ శిష్యుడు మీ దృష్టిలో మంచివాడే?

గాజు కొంపల్లో కాపురముంటూ యితరుల మీద రాళ్లువేయడం మహా ప్రమాదమని శ్రీ బాలాజీదాసుగారు గమనించాలి.

కాబట్టి యీ పోటీ నాయకుడు బాలాజీదాసు, ప్రజాశక్తి తప్పుడు వ్రాతలను నమ్మవద్దు. ఇంతటినీచ ప్రచారంచేసినప్పటికిన్నీ భద్రాచలం కార్మికులు మన యూనియన్‌కు ఈరోజుకు 288మంది సభ్యత్వం చెల్లించారు. ఈసంవత్సరం నూటికినూరుమంది మనకే సభ్యత్వం చెల్లిస్తారు. ప్రజాశక్తి తప్పుడు వ్రాతలను నమ్మి మోసపోవలదని, ఆంధ్రలోన్ని అన్ని బ్రాంచీలవారికు కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

కాపుసారాయి అంగళ్ల పెరుగుదల

—తిరువూరులో

తిరువూరు, ఏప్రిల్ 7

తిరువూరులో కాపుసారా దుకాణాలు 25 వరకు వున్నాయి. మొత్తం ప్రొహిబిషన్ సిబ్బంది ఏన్నెండుమంది ఇక్కడ వున్నారు వీరు ఒక్కొక్కషాపు నుండి రు 25 నుండి 50 రూ ల వరకు మామూళ్ళు పుచ్చుకుంటూ సారా వ్యాపారులకు తొడ్పడుతున్నారు. ఈ పోలీసు స్టేషన్‌కు సంబంధించిన యేరియా గ్రామాలైన గంపలగూడెం, కొత్తపల్లి, మునుకుళ్ళ, వాముకుంట్ల, కంభంపాడు, పల్లేల, పెనుగొలనులలో కూడా నెలవారి మామూళ్ల ద్వారా అయిదువేలు రూపాయలు ముట్టుతుంటాయి.

కాపుసారా అమ్మకం వలన పై గ్రామాల కలాలీలు తమ కల్లు అమ్ముడుపోక ప్రభుత్వానికి పాట మొత్తాలు చెల్లించలేక పోతున్నారు. కాపుసారా దుకాణాలను గురించి జిల్లా వున్నతాధికారికి అనేక నివేదికలు పెట్టుకున్నారు. ఫలితం యేమీలేదు.

ఒక్క తిరువూరులోనే గీత కార్మికులు నెలకు రు 1410-00 పాటమొత్తం, చెట్టు 1 కి రు. 12-50 లు ఫీజు. చెట్టు యజమానికి మూడు రూపాయలు చెల్లించవలసి వస్తూంది. అవినీతికి ఆలవాలమైన యీ పద్ధతిని రద్దు చేయాలని గీత కార్మికులు కోరుతున్నారు.

(వి. వి.)

పెడనలో ఎరువుల ధర పెరుగుదల

పెడన, ఏప్రియల్ 7

కృష్ణాజిల్లా పెడన, చుట్టుపల్లి గ్రామాలలో ఎరువుల నూటికి 10 రూపాయల వరకు పెరిగాయి కృష్ణాజిల్లా మార్కెటింగు సొసైటీ ఏజంటుగావున్న స్థానిక సహకార సంఘంలో ఎరువుల లేని కారణంగా ఈ ప్రాంతంలో ఎరువుల ధరలు మరికొంత హెచ్చుగా పెరుగుతున్నాయి అంటున్నారు

ఏది రోజులుగా రైతులు స్థానిక సొసైటీ చుట్టూ తిరుగుతున్నారు. ఇదుగో వస్తాయి అదిగో వస్తాయి అంటున్నారు. రైతులు నీరస పెట్టిపోతున్నదని తలుపుతట్టుకున్నారు.

మూలవేతనంలో కరువుభత్యాన్ని కలపాలి

ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ తీర్మానం

విజయవాడ, ఏప్రిల్ 7

మూలవేతనంలో కరువుభత్యమును కలిపివేసి డి. ఎ. పెద్దరు స్కేళ్లు రూపొందించుటవలన ఉద్యోగులకు ఉపాధ్యాయులకు లాభము కలుగుతుందని, 1969 జనవరి 30 వ తేదీ వరకు వున్న కరువుభత్యాన్ని మూలవేతనములలో కలిపివేసి డి.ఎ పెద్దరు స్కేలు రూపొందించి అమలుజరపాలని, 1969 ఫిబ్రవరి 1 వ తేదీ నుండి పెంచిన కరువుభత్యాన్ని, కరువుభత్యంగా బత్వాడా చేయాలని, మార్చి 29, 30 తేదీలలో విజయవాడలో జరిగిన ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ జనరల్ కౌన్సిల్ సమావేశం తీర్మానించింది.

ఈ సమావేశమునకు సంఘాధ్యక్షులు శ్రీ నరసింహస్వామి అధ్యక్షత వహించారు

ఈ సంవత్సరము మే నెల 25, 26, 27 తేదీలలో కృష్ణాజిల్లా గుడివాడ పట్టణంలో ప్రదేశ్ ఫెడరేషన్ మహాసభ మరియు విద్యా వైజ్ఞానిక మహాసభలు జరపడానికి కౌన్సిల్ నిర్ణయించినది.

ఈ నెల 20 నుండి మే 3 వ తేదీ వరకు గల కాలంలో జిల్లా సంఘాలు ఎన్నికలు నిర్వహించడానికి తేదీలు నిర్ణయించడమేగాక ఎన్నికలు నిర్వహణాధికారులను గూడా సమావేశం నియమించినది.

ప్రధాన కార్యదర్శి శ్రీ సింగరాజు రామకృష్ణయ్య కార్యదర్శి నివేదికను, ఫెడరేషన ఉపాధ్యాయ జూ - ఖర్చులను ప్రవేశపెట్టారు ఆయా జిల్లా సంఘాల బాధ్యులు జిల్లా సంఘాలు కృషి నివేదికను ఇచ్చారు. చర్చల అనంతరం ఏకగ్రీవంగా ఆమోదించారు.

మార్చి 7, 8 తేదీలలో ఆంధ్రజిల్లాల కలెక్టర్ల కార్యాలయములు ముందు అంగీకృత సమస్యల పరిష్కార నిమిత్తమై జరిగిన నిరాహారదీక్ష కార్యక్రమమును సమీక్షచేసి తదుపరి కార్యక్రమాన్ని నిర్ణయించారు

ఖమ్మంజిల్లా వైద్య ఉద్యోగుల సంఘ సమావేశాలు

ఖమ్మం, ఏప్రిల్ 7

ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఖమ్మం జిల్లాలోని తాలూకా యూనిట్ సంఘాల ఎన్నికలు ఇటీవల జరిగాయి. ఎన్నికలను జిల్లా బ్రాంచి కార్యదర్శి శ్రీ ఆర్. మోహన్‌రావు శ్రీ జాన్ మహమ్మద్‌లు నిర్వహించారు.

ఇల్లెందు తాలూకా

కార్యదర్శిగా శ్రీ యాకూబ్‌ఖాన్, సహాయ కార్యదర్శిగా శ్రీ వి వెంకయ్య కోశాధికారిగా శ్రీమతి పి. చంద్రమతిలు ఎన్నికయ్యారు.

పాలవంచ

కార్యదర్శిగా శ్రీ వి. వి. బాబు, సహాయ కార్యదర్శిగా శ్రీ సులేమాన్‌ఖాన్‌లు ఎన్నికయ్యారు.

బూర్గంపాడు తాలూక:

కార్యదర్శిగా శ్రీ ఎ. రామచందర్, సహాయ కార్యదర్శిగా శ్రీ నయ్యబ్ మహబూబు ఎన్నికయ్యారు.

భద్రాచలం డివిజన్ కమిటి:

అధ్యక్షులుగా శ్రీ ఐ భగవాన్‌రాజు, ఉపాధ్యక్షులుగా శ్రీ కె లక్ష్మిరెడ్డి, కార్యదర్శిగా శ్రీ కె. కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శిగా శ్రీ కె సత్యనారాణ కోశాధికారిగా శ్రీ కె కోదండరామయ్యలు ఎన్నికయ్యారు.

(వి. వి.)

రామచంద్రాపురం 20 మైళ్ళ దూరంలోవున్న, ఎండపేటలోని విజయ మహల్‌లో గత బుధవారంనాడు జరిగిన ఒక సభలో సినీ నటుడు శ్రీ అల్లూరామలింగయ్య రచయిత శ్రీ భమిడిపాటి రామకృష్ణలను సన్మానం జరిగింది సభకు మున్సిపల్ చైర్మన్ శ్రీ వి నీరాజు అధ్యక్షత వహించారు.

గుంతకల్లులో నాటిక, నాటకాల పోటీలు

గుంతకల్లు, ఏప్రియల్ 7

మేనెల 26 నుండి గుంతకల్లు కళా పరిషత్ దశమ నాటిక, నాటక, ఏకపాత్రాభినయం పోటీ భారీఎత్తున జరుపుటకు కార్యవర్గం నిర్ణయించింది.

బహుమతి ప్రదానోత్సవానికి సినీనటుడు జగ్గయ్యను ఆహ్వానించుటకు నిశ్చయించారు. దరఖాస్తు చేయుటకు ఆఖరుతేది ఈనెల 24. వివరాలకు హెచ్. అబిబుల్ రహమాన్ కార్యదర్శి, రైల్వే యస్టిట్యూట్, గుంతకల్లుకు వ్రాసి పొందవచ్చును.

నీటి కొళాయిల తొలగింపు

ఒంగోలులో మున్సిపాల్టీ దుశ్చర్య

ఒంగోలు, ఏప్రిల్ 7

(విశాలాంధ్ర విలేకరి)

ఒంగోలు పట్టణంలో ప్రస్తుతంవున్న నీటి కుళాయిలు చాలవని, కనీసం జనసమ్మర్థం ఎక్కువగావుండే అద్దంకి గేటులాంటి కూడలివద్ద నీటి కుళాయిలు వుండవలసనవి పట్టణప్రజలు గోలపెడుతుండగా వున్నకుళాయిలను తీసివేయుటకు పూనుకుంటున్నారు. ఆ రకంగా కొన్ని కుళాయిలను తీసివేయుటకు మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మానం కూడా చేశారు.

అందులో దాదాపు రెండు వందలమంది హరిజన బాలుర హాస్టలు వద్ద కుళాయి. బి ఆర్. ఆర్. మెమోరియల్ హాస్పిటలు వద్ద కుళాయి ఒకటి. హరిజనహాస్టలువారు ఆ ఒక్కదాపైన ద్వారా తప్పితే దగ్గరలో ఎక్కడా నీటివసతిలేదు బి ఆర్.ఆర్. మెమోరియల్ హాస్పిటలులో వందలమంది రోగులు వారి వెంట వుండేవారు వుంటారు. వారికి కూడా ఇది ఒక్కటే దిక్కు.

ఇది లేకపోతే వారు నీటికి యిబ్బందిపడవలసి వస్తుంది కనీసం యీ రెండు స్థలాల్లో ఒక్కొక్కచోట రెండేసి కుళాయిలు వసరం వున్నది.

అలా చేయకపోగా కౌన్సిలువారువున్నవాటిని తీసివేయవలెనని తీర్మానం చేయడం చాలా విచారకరం. ఈ విషయం తెలిసి పై రెండు ఎంపులు తీసివేయకుండా వుండగలందులకు ఒంగోలు రేట్ పేయర్స్ యూనియన్ వారు మున్సిపాలిటీపై దావా వేసి పెంపరరీ ఇంజక్షను పుత్తత్వాలు పొందినారు.

ప్రతి విషయంలోను యిదేవిధమైనఅక్రమ పద్ధతులకు కౌన్సిలువారు పూనుకున్నారు.

యిదివరలో పూరిపాకలమీద దాడి చేశారు. యిప్పుడు నీటి కుళాయిలు మీదకు దాడిని త్రిప్పారు. ఎవరైనా తెలియక వర్మిషన్ లేకుండా యిల్లు కట్టుకుంటున్నా రిపేర్లు చేసుకుంటున్నా, తమ సిబ్బందిని వారిమీదికి నిమిషాంమీద పంపుతారు. యిటీవల కౌన్సిలరు శ్రీ రామారావు సంతపేటలో గల్లికిగాను వదలిన స్థలమును కూడా కబ్జాకావి వర్మిషను లేకుండా యిల్లు కడుతుంటే అడిగేవాడులేడు.

ఒంగోలు విద్యార్థి ఫెడరేషన్ నిరసన

ఒంగోలు విద్యార్థి ఫెడరేషన్ ప్రెసిడెంటు శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు. సెక్రటరీ శ్రీ పై వి. శంకర్‌రావులు మున్సిపాలిటీవారు హరిజన విద్యార్థి హాస్టలువద్ద నున్న నీటి కుళాయిని తీసివేయవలెనని చేసిన తీర్మానమునకు తమ నిరసన తెలియజేశారు.

4 లక్షల పార్టీ నిధి

రు. 5 వేల వాగ్దానం రు. 1000 వసూలు

కందుకూరు తాలూకాలో

కందుకూరు, ఏప్రిల్ 7

కందుకూరు తాలూకాలో ఈనెల 1 వ తేదీ నాటికి కమ్యూనిస్టు పార్టీ నిధికి రు. 3000 వాగ్దానాలు వచ్చాయి. రు. 1000 లు వసూలయింది.

మొత్తం 13 గ్రామాలలో ఈ వాగ్దానాలు, వసూళ్లు జరిగాయి.

వాగ్దానాలు, వసూళ్ళు వరుసగా పీరిదేవిలో రు 560, రు. 360, చోడవరంలో రు. 150, రు. 50, పమిడిపాడులో రు 590; రు.150 కొఠవరంలో రు.400, రు 225, ఉప్పలదిన్నెలోరు.116, రు.50 కామేపల్లిలో రు 200, కరిక్రాయిలో రు. 400. జడుగుపల్లిలో రు. 400, లేముపాడులో రు. 116, ఇటుకకోతవ్యవసాయ కార్మికులు రు.160 రు.160 జగ్గరాజుపాలెంలో రు.25, నర్సరాజుపాలెంలో రు. 50 జరిగాయి.

చనుబండ ఏరియాలో రు. 400 వాగ్దానం రు. 200 వసూళ్లు

తిరువూరు, ఏప్రిల్ 7

తిరువూరు తాలూకా చనుబండ ఏరియాలో కమ్యూనిస్టుపార్టీ నిధికిగాను 400 రూపాయల వాగ్దానాలు, 200 రూపాయల వసూలు జరిగాయి.

శ్రీయుతులు నుంకర వీరభద్రరావు, ఎ. జగన్నాధాచార్యులు, కామిశెట్టి కోటయ్య, మిద్దె రాములు దళంగా తిరిగి యీ కార్యక్రమం తీసుకున్నారు.

చనుగొండలో రు. 240 వాగ్దానం, రు. 130 వసూలు. కొర్లబండలో రు. 80 వాగ్దానాలు. రు. 70 వసూలు. లక్ష్మీపురంలో రు. 80 వాగ్దానాలు జరిగాయి.

(వి. వి.

భీమబండలో ఆటల పోటీలు

యువజనసంఘం ఆధ్వర్యాన

భీమబండ, ఏప్రిల్ 7

కృష్ణాజిల్లా, తిరువూరుతాలూకా భీమబండ గ్రామంలో శ్రీ రామనవమి ఉత్సవాల సందర్భంగా యువజన సంఘం తరపున శ్రీ వి. వి. రామకోటిరెడ్డిగారి అధ్యక్షతన ఆటల కమిటీ ఏర్పడి మార్చి 27 నుండి 30 వరకు చెదురుగుడు. బ్యాట్ మెంటను ఆటల పోటీలు నిర్వహించబడినవి. (వి. వి.)

ఆంధ్రలో పిండిమర పరిశ్రమ స్థితి

హైదరాబాద్, ఏప్రిల్ 7

గోధుమ ఉత్పత్తులపై అమ్మకంపన్ను ఎక్కువగా విధించడంవల్ల ఆంధ్రలో పిండిమర పరిశ్రమ బాగా దెబ్బతిన్నట్టు, రాష్ట్ర ఫ్లోర్‌మిల్లర్ల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎ సుదర్శన్ విన్న యిక్కడ పేర్కొన్నారు.

భీమసింగ

రాష్ట్రాలకు విస్తృత అధికారాలు

జయప్రకాశ్ సూచనలు

కలకత్తా, ఏప్రిల్ 6

మొత్తం కేంద్ర - రాష్ట్ర సంబంధాలు బాగా సమీక్షించవలసిన అవసరంవుందని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాష్‌నారాయణ నేడిక్కడ యు. యన్ ఐ. విలేకరి కిచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.

ఇది ఎంత త్వరగా జరిగితే అంత మంచిది అని ఆయన అన్నారు.

విశాలంగా కేంద్రవిషయాలకు సంబంధించి కేంద్రం గట్టిగా వుండాలని, అలాగే కేంద్రంలో గట్టి నాయకత్వం వుండాలని నేను చాలాకాలం నుండి అభిప్రాయ పడుతున్నాను. అదే సమయంలో రాష్ట్రాలకు గమ్య వ్యవహారాలు నిర్వహించుకోవడంలో స్వేచ్ఛను యివ్వాలని అభిప్రాయ పడుతున్నాను.

రాష్ట్రాలకు అధిక బాధ్యతలు, అధికారాలు యిస్తే కేంద్ర-రాష్ట్ర సంబంధాలు మెరుగు పడగలవని భావిస్తున్నానని అన్నారు.

భారత రాజ్యాంగ సవరిచినే 22 సంవత్సరాలుగావున్న సాంప్రదాయాలలోనే యిది సాధించవచ్చునని భావిస్తున్నానని అన్నారు.

ఏది యేమైనా రాజ్యాంగ సవరణ అవసరమైతే యెందుకు చేయకూడదు" అని ఆయన అన్నారు.

రాష్ట్రప్రభుత్వం ఆర్థిక పరిస్థితి నిరంతరం పరిశీలిండటానికి శాశ్వత ఆర్థిక కమిషన్ నియేయాలని సూచించారు.

బెంగాల్ ఐక్యసంఘటన ప్రభుత్వాల పని తీరును ప్రస్తావిస్తూ ఇంతవరకూ ఎలాంటి చెడు చెయ్యలేదని అన్నారు. వాస్తవంగాసాధించే దేమీలేదని అన్నారు.

బీహార్ ముఖ్యమంత్రికి శోషిత్‌దళ్, స్వతంత్ర పార్టీల అల్టిమేటమ్

పాట్నా, ఏప్రిల్ 6

బీహార్‌లో కాంగ్రెసుపార్టీ నాయకత్వాన మిశ్రమ ప్రభుత్వంలోవున్న స్వతంత్ర, శోషిత్‌దళ్‌లు ముఖ్యమంత్రి శ్రీ హరిహర సింగ్‌కు అల్టిమేటం యిచ్చాయి.

తమ సమస్యలను పరిష్కరించనట్లయితే ప్రభుత్వానికి మద్దతు కొనసాగించే విషయమై తాము ఆలోచించుకోవలసివుంటుందని ఆ పార్టీలు హెచ్చరించాయి.

మంత్రివర్గాలకు కేబినెటయిపు తిరిగి ఇవ్వగలని శోషిత్‌దళ్ డిమాండుచేస్తున్నది. మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణలు పరిశీలించేందుకు ఏర్పాటుచేసిన అయ్యర్, మదోల్కర్ కమిషన్‌లను రద్దుచేయాలని స్వతంత్రపార్టీ కోరుతున్నది.

మంత్రివర్గంలోవున్న శోషిత్‌దళ్ ప్రతినిధి శ్రీ జగదేవ్ ప్రసాద్‌కు ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి, నదీలోయ ప్రాజెక్టులను కేటాయించాలని శోషిత్‌దళ్‌నాయకుడు శ్రీ బి. పి. మండల్ ముఖ్యమంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

విద్యుత్ కమిషన్‌లను రద్దు చేయనట్లయితే తమ పార్టీ మద్దతును ఉపసంహరించుకోవలసి వస్తుందని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ యశ్వంత్ కుమార్ చౌధురి హెచ్చరించారు.

ప్రతిపక్షాల సహకారం

కామరాజ్ పిలుపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

ప్రముఖంగా వున్న జాతీయ సమస్యలను పరిష్కరించడానికి అన్ని పార్టీలు సహకారం యివ్వాలని కాంగ్రెస్ నాయకుడు శ్రీ కామరాజ్ నేడిక్కడ పిలుపు యిచ్చారు.

నాగర్ కోయిల్ పార్లమెంటరీ నియోజకవర్గం నుండి ఎన్నికైనందుకు ఏర్పాటు చేసిన సన్మానసభలో ఆయన ప్రసంగించారు.

రాజకీయ విభేదాలున్నా జాతీయ సమస్యలు అన్ని పార్టీల సహకారంతో పరిష్కరించాలని అన్నారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో తలెత్తుతున్న విచ్ఛిన్నకర శక్తులపట్ల ఆందోళన ప్రకటించారు. ఈ ధోరణులను అన్ని పార్టీలు ధైర్యంగా ఎదుర్కొని దేశఐక్యతను కాపాడాలని అన్నారు.

అంతకుముందు రైల్వేమంత్రి డా॥ రామ సుభాస్‌సింగ్ ప్రసంగించారు.

'67-68 సం॥లో రు. 150.75 కోట్లు బకాయిలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

1967 68 సంవత్సరంలో సహకార సంస్థలకు పరిమితిదాటిన బకాయిలు 150.75 కోట్లు అని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ సహకార విభాగం వార్షిక నివేదికలో తెలియజేయబడింది.

1966-67 సంవత్సరంలో యిది 160.15 కోట్లు వున్నాయి

దీర్ఘకాల, మధ్యకాల రుణాలకు సంబంధించిన బకాయిలు సహకార పరపతి సంస్థలలో తీవ్రమైన బలహీనంగా కొనసాగుతున్నది. ప్రాథమిక స్థాయిలోనే యీ బకాయిలు 30 శాతం వుంటున్నాయి సహకార పరపతి సక్రమంగా కొనసాగడానికి ప్రతిబంధకం అయింది అని తెలిపింది.

కృష్ణాజిల్లాలో లెవీ వసూళ్లు

మచిలీపట్నం ఏప్రిల్ 7

1969మే నుండి నవంబరులో పుకృష్ణాజిల్లా నుండి బయట జిల్లాలకుగాను 1.5 లక్షల టన్నుల దాన్యం పంట వరిని సరఫరా చేయడానికి ఆంధ్రప్రదేశ్ రెవిన్యూబోర్డు ఒక పథకాన్ని నిర్ణయించిందని పౌరసరఫరా అధికారులు తెలిజేస్తున్నారు.

ధాన్యం నిల్వదారులు వద్దనుండి ఉత్పత్తిదారుల వద్దనుండి ధాన్యం లెవీ వసూలు చేయడానికి లెక్కలు తయారు చేయవలసింగా రెవిన్యూ అధికారులకు ఆదేశాలివ్వబడ్డాయి.

మధురై మున్సిపల్ ఎన్నికలు

కమ్యూనిస్టు, డి. యం. కె.ల సంఘటన ఏర్పాటు

మధురై, ఏప్రిల్ 6

త్వరలో జరుగనున్న మధురై మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసేందుకు డి. యం. కె. కమ్యూనిస్టు, స్వతంత్ర, పార్వర్డు బ్లాకులు కలసి ఐక్యసంఘటనగా ఏర్పడ్డాయి.

డి. యం. కె. మార్క్సిస్టుపార్టీలు మధ్య వాటు వారి సర్దుబాట్లపై జరిగిన చర్చలు విఫలమవటంతో మార్క్సిస్టు పార్టీ, యస్. యస్. పి. పి. యస్ పి, ముస్లింలీగ్‌లు మరొక సంఘటనను ఏర్పాటు చేశాయి.

మున్సిపల్ కౌన్సిలులో అధికార పక్షమైన కాంగ్రెసుపార్టీ44వార్డులలో పోటీ చేస్తున్నది ఎన్నికల్లో యింకా జనసంఘ్. ఇండిపెండెంట్లు పోటీచేస్తున్నారు. పోలింగ్ ఏప్రిల్ 29 వ తేదీన జరుగుతుంది.

సింగపూర్‌తో వ్యాపార చర్చలు

మురార్జీ వెల్లడి

సింగపూర్, ఏప్రిల్ 6

భారత ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నేడిక్కడకు వచ్చారు. సింగపూర్‌లో మూడు రోజులు అధికారపూర్వకంగా పర్యటిస్తారు.

విమానాశ్రయంవద్ద ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ యిది మైత్రీ పర్యటనే నని ప్రత్యేకించి సింగపూర్ ప్రభుత్వ నాయకులతో చర్చించవలసిన విశేషాలు యేమి లేవనీ అన్నారు.

పరస్పర సంబంధాలు ప్రత్యేకంగా ద్వైపక్ష వాణిజ్యంపై చర్చలు జరుపుతామని అన్నారు.

రేపు సింగపూర్ అధ్యక్షుడు ప్రధానిని యితర మంత్రులను కలుసుకుంటారు.

శంకరాచార్యకు శిక్ష విధించాలి

రిపబ్లికన్‌పార్టీ తీర్మానం

బొంబాయి, ఏప్రిల్ 6

అస్పృశ్యతను పాటించవలసిందిగా ప్రచారంప్రారంభించిన పూరీశంకరాచార్యపై కేసులుపెట్టి శిక్షించాలని భారత రిపబ్లికన్ పార్టీ నేడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఈ నెల 4,5 తేదీలలో యిక్కడ జరిగిన పార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశం ఒక తీర్మానం ఆమోదిస్తూ సాంఘిక వ్యతిరేక జాతీయ వ్యతిరేక కార్యకలాపాలు జరుపుతున్న అయినను శిక్షించాలని తీర్మానించింది.

ఇజ్రాయిల్ సైనికులవధ

అమ్మాన్, ఏప్రిల్ 6

ఉత్తర జోర్డాన్ లోయలో ఇజ్రాయిల్ పాలస్తీనా విముక్తిదళాలకు సంఘర్షణ జరిగిందనీ, అనేకమంది గాయపడ్డారనీ పాలస్తీనా విముక్తి ఉద్యమానికి చెందిన ప్రతినిధి చెప్పారు.

పోరాటంలో ఇజ్రాయిల్ రాకెట్లు మరతుపాకులు ధ్వంసం అయినాయి.

కచ్‌పై భారత్ - పాక్ చర్చలు ముగింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

కచ్ - సింధు సరిహద్దు రేఖపై వున్న వివాదాలను తొలగించుకునేందుకు భారత - పాకిస్తాన్‌ల ప్రతినిధివర్గం తొమ్మిది గంటలపాటు జరిపిన చర్చలు నేటి తెల్లవారుఝామున 1 గంటకు అంతమయ్యాయి.

చర్చలలోని సారాంశం ఇదమిత్థంగా ఇప్పుడే తెలిసేలాగు లేదు.

తెలంగాణా సమస్య పరిష్కారానికి ఐదు అంశాల కార్యక్రమం

మార్క్సిస్టుపార్టీ సూచన: ప్రత్యేక తెలంగాణాకు వ్యతిరేకం

కలకత్తా, ఏప్రిల్ 6

తెలంగాణా సమస్య పరిష్కారానికి మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ పొలిట్ బ్యూరో నేడు 5 అంశాల కార్యక్రమాన్ని సూచించింది.

తెలంగాణా, ఆంధ్రప్రాంతాలలో ప్రభుత్వ ఉద్యోగాలలో 2:1 విస్తృతిలో తెలంగాణా ప్రాంతం వారికిఉద్యోగ అవకాశాలు చూపించాలి. విద్య అవకాశాల గ్యారంటీలు కల్పించటంతోపాటు ఉద్యోగ అవకాశాలు లభించేంత వరకు నిరుద్యోగులకు నిరుద్యోగ స్టయిపండును ఇవ్వాలని మార్క్సిస్టు పొలిట్ బ్యూరో సూచించింది.

మార్క్సిస్టుపార్టీ ఈ క్రింది సూచనలను కూడా చేసింది.

తెలంగాణా ప్రాంతంలో పూర్తి చేయవలసివున్న ఇరిగేషన్, పారిశ్రామిక ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు ఐదు చేయకుండావున్న తెలంగాణా మిగులునిధులను వెంటనే ఉపయోగించాలి.

బేదఖల్ నిరివేసేసి, బంజరు, దీయదూములను పేదలకు పంచిపెట్టాలి.

త్వరితంగా పారిశ్రామికీకరణకొనసాగించేందుకు లే ఆఫ్‌లను, రిట్రెంచ్‌మెంటును, నిషేధించాలి జీవనవ్యయ సూచిక పెరుగుదలతో పాటు కరువు భత్యాన్ని పెంచాలి.

కార్మిక, రైతు నాయకులపై పెట్టిన కేసులను ఎత్తి వేయాలని, భూస్వాములు, పోలీసుల పాశవిక దౌర్జన్యం అరికట్టాలని పొలి! బ్యూరో సూచించింది.

ప్రత్యేక తెలంగాణా నినాదానికి వ్యతిరేకత

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంకొరకు జరుగుతున్న ఆందోళనపట్ల పొలిట్ బ్యూరో తన వ్యతిరేకతను ప్రకటించింది.

పెద్ద భూస్వాములు పెత్తనం చెలాయించే తెలంగాణా కాంగ్రెసువర్గం తన దోపిడీ పెత్తనాన్ని కొనసాగించేందుకు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కొరకు ఆందోళన జరుపుతున్నది సిండికేట్ జిల్లాలో కూడా శక్తివంతమైన భూస్వామ్య వర్గం తమ సంకుచిత ప్రయోజనంకొరకు తెలంగాణా ప్రాంతంను వదలిపుచ్చరాదని ప్రయత్నిస్తున్నదని పొలిట్ బ్యూరో సృష్టీకరించింది

విప్లవ ప్రతిఘాతుక భూస్వామ్య రాజకీయ వేత్తల అభివృద్ధి నిరోధక ప్రయత్నాలలో పున్న ప్రమాదాన్ని గుర్తించవలసిందిగా కార్మికులను, కర్షకులను, ఇతర ప్రజాస్వామ్య శక్తులను పొలిట్ బ్యూరో హెచ్చరించింది

దేశంలో ప్రజాస్వామిక విప్లవ ఉద్యమానికి భంగం కలిగించే ఆ ప్రయత్నాలను త్రిప్పికొట్టవలసిందిగా ప్రజాతంత్ర శక్తులకు పొలిట్ బ్యూరో విజ్ఞప్తి చేసింది.

శ్రీ గురుమూర్తి హర్షం

హైదరాబాద్, ఏప్రిల్ 6

ఏప్రిల్ 10 వ తేదీన ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఏర్పాటుచేసిన ఉన్నత స్థాయి సమావేశంవల్ల రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి శ్రీ బి. గురుమూర్తి హర్షం వెలిబుచ్చారు.

ప్రస్తుత సమావేశం విస్తృత ప్రతిపాదికపై జరగాలనే అభిప్రాయాన్ని శ్రీ గురుమూర్తి వెలిబుచ్చారు. తెలంగాణా ప్రజలకు గ్యారంటీలను కలుగ చేసేందుకు అవసరమయిన పరిష్కార మార్గాన్ని రూపొందించటంలో అన్నిరకాల అభిప్రాయాలు గల వారికి అవకాశం కల్పించాలని ఆయన నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రతిపక్ష నాయకులనుకూడ ఆహ్వానించవలసింది

ఏప్రిల్ 10 వ తేదీ ఉన్నతస్థాయి సమావేశానికి శాసనసభ ప్రతిపక్ష నాయకులను, రాష్ట్ర రాజకీయనాయకులను ప్రధాని ఆహ్వానించి వుండవలసిందని రాష్ట్ర జనసంఘ్ ఉపాధ్యక్షులు శ్రీ ఎ. లక్ష్మీనారాయణ నేడొక ప్రకటనలో పేర్కొన్నారు

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని వివిధ రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నాయని ఆయన అన్నారు.

బ్రహ్మానందరెడ్డిని తిరిగి నిలబెట్టేచర్య

ముఖ్యమంత్రిగా శ్రీ బ్రహ్మానందరెడ్డిని నిలబెట్టేందుకు ప్రధాన మంత్రి ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారని రాష్ట్ర జనసంఘ్ సహాయ కార్యదర్శులు విమర్శించారు.

నిరుద్యోగ ఇంజనీర్లకు నిర్బంధ అప్రెంటిస్‌షిప్ పథకం

ప్రభుత్వ పరిశీలనలో వున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

ఇంజనీర్లలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్య ఉధృతిని కొంతమేరకు తగ్గించేందుకు ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు నిర్బంధ అప్రెంటిస్‌షిప్ పథకాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నది

ఈ విషయాన్ని నేడిక్కడ ఆరోగ్యం, పర్యాటక, పట్టణ అభివృద్ధి శాఖ స్టేట్‌మంత్రి శ్రీ బి. యస్ మూర్తి తెలిపి చేశారు.

ఇంజనీర్ల నిరుద్యోగ సమస్యను ఎలా పరిష్కరించాలి. అనే సమస్యపై గోష్ఠి విస్తారంగా జరిపిన ఇంజనీర్లు యూనివర్శిటీలు వదలిరావడంతోనే అప్రెంటిస్‌షిప్ అవకాశాలు కల్పించవలసిందిగా అన్ని కంట్రాక్టింగ్ సంస్థలను కోరటంజరుగుతుందని శ్రీ మూర్తి తెలియచేశారు.

సలహా సంఘాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. ఇంజనీర్లు చిన్నరకపు పరిశ్రమలు స్థాపించేలాగునేందుకు ఆర్థిక సహాయాన్ని అందించేందుకు ప్రభుత్వం ఒక పథకాన్ని తయారుచేస్తున్నదని శ్రీ మూర్తి అన్నారు. ఏమైనప్పటికి ఇంజనీర్లలో నిరుద్యోగ సమస్యను తీర్చడానికి ఒక పథకాలు మాత్రమే పరిష్కరించగలవని అన్నారు.

ప్రభుత్వ రంగంలోని ఎరువులు, ఉక్కు ఫ్యాక్టరీలు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌వంటి పెద్ద పరిశ్రమలు నిరుద్యోగ ఇంజనీర్లకు కొత్త ఉద్యోగాలు కల్పించవచ్చునని శ్రీ మూర్తి పేర్కొన్నారు. వివిధ యూనివర్శిటీలనుండి ప్రవేశసంవత్సరం అనేక వందలమంది ఇంజనీర్లు బయటకు వస్తున్నందువలన నిరుద్యోగ సమస్య మరింత అధ్వాన్నంగా తయారయిందని శ్రీ మూర్తి పేర్కొన్నారు.

సైగాన్ ప్రభుత్వ "శాంతి పథకం"

సైగాన్, ఏప్రిల్ 7

దక్షిణ వియత్నాంలో "శాంతి సాధన" పేరుతో ఆరుఅంశాలతో కూడిన ఒకపథకాన్ని సైగాన్ ప్రభుత్వ అధ్యక్షుడు గుయేన్ వాన్ థియూ నేడు ప్రతిపాదించారు. "ఉత్తరవియత్నాం" సైనికదళాలు లక్ష్యటిని ఉపసంహరించాలనీ, అంతర్జాతీయ కంట్రోల్ విధానాన్ని నెలకొల్పాలనీ ఆ పథకంలో సూచించారు.

శాంతి నెలకొన్న తర్వాత, వీత్నాంగ్ రాజకీయ హక్కులకు హామీ యిస్తానని థియూ చెప్పుకున్నాడు.

"ఇప్పుడు మాకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తున్నవారు, హింసాధోరణలకు స్వస్తి చెప్పి, జట్టాన్ని గౌరవించాలనీ, వారిని తమ దేశ పౌరులుగా గౌరవిస్తామనీ ఆయన చెప్పుకున్నాడు."

ముస్సోరీ కొండల్లో రాక్ ఫాస్ఫేటు నిధులు

డెహ్రాడూన్, ఏప్రిల్ 7

ముస్సోరీ కొండలలో రాక్‌ఫాస్ఫేటు నిధులు వున్నట్లు భూగర్భ పరిశోధకులు తమ గొన్నారు. ఈ కొండలలోని కొన్ని ప్రాంతాలలో రాక్ ఫాస్ఫేటు ఉత్పత్తి చేసే పెద్ద నిధులు వున్నట్లు ప్రాథమిక సమాచారం వల్ల తెలుస్తుందని భారతీయ ఎరువుల సంస్థ వీప్ ఇంఛార్జీ శ్రీ యస్. యస్. సిన్హా తెలియజేశారు.

భారతీయ భూగర్భ పరిశోధక శాఖవారు జాతీయ ఖనిజ అభివృద్ధి శాఖవారు కలసి ఆ ప్రాంతంలో పరిశోధనలు జరుపుతున్నట్లు శ్రీ సిన్హా పత్రికా విలేకరులకు తెలియజేశారు ఎరువుల కర్మాగారానికి రాక్‌ఫాస్ఫేటును సరఫరా చేయడానికి ముందు, దాన్ని పరిశుభ్రం చేయటకు ఒక ఫ్యాక్టరిని దాల్లి కాలువ గట్టుపై నిర్మించదలచామన్నారు ఈ ఫ్యాక్టరీ 200 మంది నిపుణులైన కార్మికులకు పనిచేయగాలను కల్పిస్తుందన్నారు. రు. 2 కోట్ల వ్యయంతో నిర్మించే ఈ ఫ్యాక్టరీ 2 సంవత్సరాల కాలంలో వుత్పత్తిని ప్రారంభిస్తుందన్నారు.

ప్రస్తుతం 10 లక్షల టన్నుల ఫాస్ఫేటును దిగుమతి చేసుకుంటున్నామని, 1971 నాటికి 3 లక్షల 50 వేల టన్నుల ఫాస్ఫేటు అవసరమౌతుందన్నారు.

రు. 192 కోట్ల విదేశీ నూనె పెట్టుబడులు

శ్రీ త్రిగుణసేన్ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

భారత దేశంలో విదేశీ నూనె కంపెనీలు రు. 192 కోట్ల పెట్టుబడులు పెట్టాయని కేంద్ర పెట్రోలియం, రసాయనాల మంత్రి త్రిగుణసేన్ నేడు లోక్‌సభలో ప్రకటన ప్రారంభంగా తెలియజేశారు.

పెట్టుబడులలో ఎస్సో నూనె కంపెనీలు ప్రధాన స్థానాన్ని అలంకరించాయి. అవి 70 కోట్ల రూపాయల పెట్టుబడులతో నడుస్తున్నాయి బర్మాషెల్ ద్వితీయ స్థానం పొందింది దీని పెట్టుబడులు రు. 45 కోట్లు. బర్మా నూనె కంపెనీ రు. 38 కోట్లు పెట్టుబడి పెట్టింది.

భారత తమిళ, హిందీ చిత్రాలపై పూర్వం ప్రతిపాదించిన ఆంక్షలను సడలించడానికి నిర్ణయం నిర్ధరించింది.

నెల్లూరు విద్యార్థులచే శంకరాచార్యుల దిష్టిబొమ్మ దహనం

నెల్లూరు ఏప్రిల్ 7

నెల్లూరు కళాశాల, హైస్కూలుకు చెందిన దాదాపు 300 మంది విద్యార్థులు పూరి శంకరాచార్యకు వ్యతిరేకంగా ఆయన దిష్టిబొమ్మను ఎట్టుకొని నేడు పట్టణంలోని ముఖ్యవీధులగుండా పెద్దపూలేగింపుతిరిపారు. "పూరిశంకరాచార్య డౌన్, డౌన్", "శంకరాచార్యను అరెస్టుచేయాలి". "అంటరానితనం నశించాలి" అని వారు పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

హరిజన హాస్టలువద్ద మొదలైన ఈ పూరేగింపు నుబేదార్ పేట, కనకమహల్ రోడ్డు, ట్రంకు రోడ్డు గుండా కి. శే. శ్రీ ఎ. సీ సుబ్బారెడ్డి బొమ్మ దగ్గరికి వెళ్ళింది అక్కడ పూరి శంకరాచార్య దిష్టిబొమ్మను తగులబెట్టారు. తరువాత జరిగిన సమావేశంలో అంటరానితనాన్నిఖండించిన శంకరాచార్యను విమర్శిస్తూ విద్యార్థి నాయకులు. శ్రీయుతులు ఈశ్వరరెడ్డి ఏ మధుసూదన రెడ్డి, జె. వెంకయ్య, లక్ష్మీనారాయణ, సుబ్బారావు, కృష్ణమూర్తి మొదలగువారు ప్రసంగించారు.

శంకరాచార్యులపై ఆర్యప్రతినిధి సభ అధ్యక్షుని విమర్శ

హైదరాబాద్, ఏప్రిల్ 7

అంటరానితనం హిందూమత ధర్మంలో ఒక భాగమని హిందువులు దాన్ని పాటించాలని పూరి శంకరాచార్యులు చేసిన ప్రకటన హిందూ మతానికి ఒక మచ్చకొనిరావటమే కాక, పవిత్రమైన శంకరాచార్య పీఠం గౌరవాన్ని మంటకలిపిందని ఆర్య ప్రతినిధిసభ అధ్యక్షులు పండిట్ నరేంద్రజీ అన్నారు.

హిందూ మతానికి నాయకులమని చెప్పుకొనుచున్నవారు, హిందూ ధర్మాన్నిగురించి కొన్ని సంకుచిత అభిప్రాయాలను వెలిబుచ్చుటవల్ల, వేలాది హిందూ మతస్తులు సేరే శుభాలను అవరంభిస్తున్నారన్నారు.

శ్రీ శంకరాచార్య వెలిబుచ్చిన అభిప్రాయాలు వేదాలకు, కొన్ని పవిత్రమైన గ్రంథాలకు వ్యతిరేకమన్నారు రవి వ్యక్తులు ఈలాంటి బాధ్యతారహితమైన ప్రకటనలు శ్రీ శంకరాచార్య చేయరని ఆశిస్తున్నానన్నారు.

విశాఖజిల్లా కలెక్టర్ క్షమాపణ

బెదిరింపుల నుండి దిగివచ్చిన వైనం

(విశాలాంధ్ర విలేకరి)

విశాఖపట్నం, ఏప్రిల్ 7

ఆందోళనకు దిగితే, తాను 'మేజిస్ట్రీరియల్ పవర్సు'ను ఉపయోగిస్తానంటూ జిల్లా పరిషత్ సమావేశంలో బెదరింపులకు దిగిన జిల్లాకలెక్టరు శ్రీ శివరాం, ప్రజాప్రతినిధులు కలెక్టరు వైఖరిపట్ల ఆగ్రహావేశాలను ప్రకటించటంతో, తానన్న మాటలను ఉపసంహరించుకోవలసివచ్చింది,

జిల్లాకు అవసరమైన మోతాదులో ధాన్యం సప్లయి జరిగేట్లు చూడాలనీ, లేదా పెద్ద ఎత్తున ప్రజాందోళనలు సాగించవలసి వస్తుందని కమ్యూనిస్టు నాయకులు శ్రీ భద్రం సమావేశంలో హెచ్చరించారు.

ఆందోళనకు దిగితే తాను 'మేజిస్ట్రీరియల్ పవర్సు' ఉపయోగించవలసి వస్తుందని శ్రీ శివరాం వ్యాఖ్యానించటంతో, శ్రీ భద్రం ప్రభృతులు అభ్యంతరం చెబుతూ, కలెక్టరును ఆ వ్యాఖ్యానాన్ని ఉపసంహరించు కోవలసిందిగా డిమాండ్ చేశారు. ఈసమయంలో సమావేశంలో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది.

గత్యంతరంలేని స్థితిలో కలెక్టరు తన మాటలను ఉపసంహరించుకున్నారు.

నెల్లైంబరు మాసంవరకు కరువు నివారణ పర్యవలను కొనసాగించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ జిల్లా పరిషత్ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

పంచాయితీ ఎన్నికలను ఒక సంవత్సరం పాటు వాయిదా వేసిన దృష్ట్యా, జిల్లా పరిషత్‌ల పాలనా నిర్వహణ బాధ్యతలను కలెక్టర్లకు, పంచాయితీ సమితుల పాలనా బాధ్యతలను ఆర్. డి. వోలకు వప్పగించాలని ప్రభుత్వాన్నికోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ సాగి సీతారామరాజు దర్యకు ఆనుమతివ లేదు. (వి. వి)

దేశంలోని ధనికుల సంఖ్య తగ్గుదల?

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

దేశంలో 50 లక్షలకుపైగా ఆస్తివున్న వారిసంఖ్య 1965.66 లో 86 మంది కాగా, 1967-68 లో 67 మందికి తగ్గిందనీ నేడు లోక్‌సభలో శ్రీ ఎ. ఎస్. తథారియా ప్రశ్నకు శ్రీ మురార్జీదేశాయ్ వ్రాతమూలకంగా తెలియజేశారు.

1965-66 లో ఆస్తివిలువ 112 కోట్లు 41 లక్షలు కాగా 1967.68 లో 85 కోట్ల 30 లక్షలు మాత్రమే నన్నారు.

పీడిత వర్గాలకు కార్మికవర్గం అండ

విశాఖ సభలో శ్రీ విజయకుమార్ వివరణ

(విశాలాంధ్ర విలేకరి)

విశాఖపట్నం, ఏప్రిల్ 7

కార్మిక వర్గం దేశంలోని పీడిత ప్రజల పోరాటాలకు ఎల్లప్పుడూ నాయకత్వం వహిస్తుంది. ఇప్పుడు కూడా మే 1 వ తేదీనలోకీ సభకు కోటి సంతకాలతో సమర్పించబోయే విజ్ఞప్తి పత్రంలో కార్మిక హక్కులకు సంబంధించిన అంశాలే కాకుండా, పీడిత ప్రజానీకానికి సంబంధించిన రాజకీయ పరమైన కోర్కెలను కూడా పొందుపరచటం జరిగింది. అని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ విజయకుమార్ నేడిక్కడ వివిధ కార్మిక సంఘ ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ స్పష్టం చేశారు.

మేనెలలో లోక్‌సభకు సమర్పించనున్న విజ్ఞాపనపత్రంపై పంతకాల సేకరణకు సంబంధించిన కార్యక్రమాన్ని జయప్రదం చేసేదృష్ట్యా ఈ సమావేశాన్ని ఎ. ఐ. టి. యు. సి అనుబంధ కార్మిక సంఘాల నాయకులు ఏర్పాటుచేశారు.

సమావేశానికి రైల్వేమెన్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ మూర్తి అధ్యక్షత వహించారు

విజ్ఞాపన పత్రంలోని కోర్కెల వెనుకగల రాజకీయ ప్రాధాన్యతను శ్రీ విజయకుమార్ తన ప్రసంగంలో వివరించారు

తెలంగాణాలో పేర్పాటు ధోరణలకు దారితీసిన పరిణామాలను వివరిస్తూ కాంగ్రెసు ప్రభుత్వం ఏవిధంగా గత 12 సంవత్సరాలుగా తెలంగాణా రక్షణల అమలును విస్మరించిందీ తెల్పారు.

బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిందనీ, తెలంగాణా ప్రజలకు, ముఖ్యంగా తమకు న్యాయం కలుగదనే నమ్మిక ఏర్పడిన పరిస్థితిలోనా, బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం రాజీనామా యివ్వవలసిన అవసరం వున్నదని, ప్రస్తుత పరిస్థితుల్లో విశాలాంధ్ర పరిరక్షణను బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గ బర్తరఫ్‌ను ప్రజాస్వామిక శక్తులన్నీ ఐక్యంగా పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు.

స్థానిక ఫెడ్ యూనియన్ నాయకులు శ్రీ ఎం. భద్రమూర్తిశర్మ, పిఠాపురం వస్త్రం లోని కోర్కెలను వివరిస్తూ ప్రసంగించారు.

రాజ్యసభ సభ్యులు, జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎం. వి. భద్రం ప్రసంగిస్తూ, తెలంగాణా ప్రజల ఆర్థికాభివృద్ధికి ప్రధానమైన పోదంపాడు ప్రాజెక్టు కాంగ్రెస్ ప్రభుత్వం ఏవిధంగా ప్రక్కకు నెట్టి తెలంగాణా ప్రజలకు ద్రోహం చేసిందీ వివరించారు.

కాంగ్రెస్ నాయకులు తమముఠా తగవుల కోసం తెలుగు జాతిని చీల్చివేసే దుష్ట యత్నాలకు దిగుతున్న నివధోరణిని శ్రీ భద్రం తన ప్రసంగంలో తీవ్రంగా ఖండించి, బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం బర్తరఫ్‌కు ప్రత్యేక కార్యాచరణ సన్నద్ధం కావలసిన అవసరాన్ని వివరించారు.

ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. గురుమూర్తి, బీడీకార్మిక సంఘ నాయకులు శ్రీ నరసింహారావు, ఐ యన్ టి. యు. సి అనుబంధ కార్మిక సంఘ నాయకులు శ్రీ రామ్మూర్తి ప్రభృతులు సభకు హాజరయ్యారు.

ఆర్థికాధికారాల వికేంద్రీకరణ

కేంద్ర - రాష్ట్ర సంబంధాలపై కాంగ్రెసు కార్యవర్గంలో చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

రాష్ట్రాలకు అధిక స్వయం ప్రతిపత్తి యివ్వాలన్న ఏ డిమాండునైనా పరిశీలించే టప్పుడు కేంద్రాన్ని కూడా గట్టిగావుండేటట్లు చూడ వలసిన అవసరం వుందని ప్రధాని ఇందిరాగాంధి, హోంమంత్రి చవాన్‌లు కాంగ్రెసు కార్యవర్గంలో అభిప్రాయపడినట్లు తెలుస్తున్నది.

కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై జరిగిన చర్చను ముగిస్తూ రాష్ట్రాలు ఎదుగుతున్న సాంఘిక బాధ్యతలు తీర్చుకోవడానికి వీలుగా ఆర్థికాధికారాలు వికేంద్రీకరణ చేయడాన్ని కేంద్రం పరిశీలిస్తున్నదని ప్రధాని అన్నారు.

అయితే దేశంలోనూ బయట ప్రస్తుతం వున్నపరిస్థితి దృష్ట్యా బలమైన కేంద్రం ఉండడం అవసరం అని తెలిపారు.

చవాన్ ధర్మసందేహం

అధిక ఆర్థికాధికారాలు పొందడానికి రాజ్యాంగాన్ని సవరించాలన్న కాంగ్రెసేతర ప్రభుత్వ డిమాండ్‌ను చవాన్ ప్రస్తావిస్తూ ఇతర విషయాలలో గూడా అధిక అధికారాలు యివ్వవలసిందిగా అడగగలరన్న సందేహం వెలిబుచ్చారు.

ప్రధాని చవాన్‌లు యీ పైభరిమాలంగా ఉపప్రధాని లేనందువల్ల ఆర్థిక సంబంధాల సర్దుబాటు సమస్య, వ్యవసాయం, ఆరోగ్య

ఆగ్నేయాసియా సాయుధ పోరాటాలకు మావో వత్తాసు

పెకింగ్, ఏప్రిల్ 7

బర్మా, థాయిలాండ్, ఇండోనేషియా, మలేషియా, తదితర దేశాల ప్రభుత్వాలను వ్యతిరేకంగా జరిగే సాయుధ విప్లవ పోరాటాలకు సహాయం చెయ్యటమే చైనా విధానంగా 9వ పార్టీ మహాసభ చర్చలవల్ల తెలియ వస్తోంది.

ఆసియా, పసిఫిక్ ఆసియా, ఆఫ్రికా పరిస్థితులపై మహా సభానంతరం యిప్పుడే ఇక్కడ ప్రచురింపబడిన మూడు సిద్ధాంత వ్యాసాల సారాంశం యిదేనని యిక్కడ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

చైనా దృక్పథం మేరకు ఈ మూడు ప్రాంతాల్లోని రాజకీయ పరిస్థితుల్లోనూ వున్న విభేదాలు అవి వాటిల్లో స్పష్టం చెయ్యబడ్డాయి.

"చైర్మన్ మావో పట్ల అపరిమిత ప్రేమ గౌరవాలు ప్రదర్శిస్తూ, ఆయన రచనలను అధ్యయనం చేసి, ఆయన భావాలను అనుసరిస్తున్న ఆసియా ప్రజలు" అన్నది ఒక వర్గానికి మకుటం.

పార్టీకి అంత్యక్రియ

మాస్కో రేడియో వ్యాఖ్య

మాస్కో, ఏప్రిల్ 7

ఇటీవల పెకింగ్‌లో జరిగిన చైనా కమ్యూనిస్టుపార్టీ 9వ మహాసభ ఒక పెద్ద ప్రహసనమని, పెకింగ్‌లోని కొన్ని అంగడి కిటికీలపై చైనాపార్టీ ఒకటవ, తొమ్మిదవ మహాసభ వంతర్సరాలైన 1921-1963 అంకెలు వెయ్యబడుతున్నాయనీ బహుశా యీ సంవత్సరాలు చైనా కమ్యూనిస్టుపార్టీ ఆధ్యాంతాలను సూచిస్తూ వుండవచ్చునని, బహుశా యీ మహాసభ అనంతరం చైనా పార్టీ కార్యకలాపాలు విలీనిపోవచ్చునని మాస్కో రేడియో వ్యాఖ్యాత బోరిస్ కుజ్నెట్సోవ్ చెప్పాడు. 9వ పార్టీ మహాసభ దాదాపు చైనా పార్టీకి రహస్యంగా జరుపబడిన అంత్యక్రియ. అవసర్మ మాత్రమేనని కూడా ఆయన వ్యాఖ్యానించాడు.

చైనాలో యిటీవలి పుటనలను పరిశీలిస్తే చైనా కమ్యూనిస్టు పార్టీని రూపుమాపి, దాని స్థానంలో మావాదం గుడ్డిగా అనుసరించే జనంతోకూడిన మార్క్సిస్టు - లెనినిస్టు వ్యతిరేక పార్టీ నిర్మాణానికి జరిగిన ప్రయత్నాలుగా బోరిస్ జరపిన కాల్పుల్లో మాస్కో వ్యాఖ్యాత చెప్పాడు.

జోర్డాన్ లోయవెంట కాల్పులు

అమ్మాన్, ఏప్రిల్ 7

ఉత్తర జోర్డాన్ లోయ ప్రాంతంలో ఇజ్రాయిల్, జోర్డాన్ సైన్యాల మధ్య నిన్న 15 నిమిషాలసేపు మరుతుపాకులతో కాల్పులు జరిగాయని జోర్డాన్ సైనిక ప్రతినిధి పిన్న యిక్కడ తెలియజేశారు.

జోర్డాన్ భూభాగంలో 12 కిలో మీటర్లు లోపలికి వచ్చి ఇజ్రాయిల్ దళాలు కాలు లు సాగించినట్లు ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

అప్పుడు ఇరు పక్షాల మధ్య 15 నిమిషాలు కాల్పులు జరిగినట్లు. జోర్డాన్ సైనికులెవరూ గాయపడలేదు అని ఆయన అన్నారు.

నిన్న వేకువజామున కూడా ఇరుపక్షాల మధ్య 30 నిముషాల పాటు శతఘ్ని కాల్పులు జరిగాయి జోర్డాన్ స్థావరాలపై భారీ శతఘ్నులతోను మోర్టార్లతోను ఇజ్రాయిల్ దాడిచేసింది.

ఈ పోరులో 4 గురుఇజ్రాయిల్ సైనికులు మరణించినట్లు ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

ఉపాధ్యాయులకు విద్యామంత్రి హామీ

హైదరాబాద్, ఏప్రిల్ 7

దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాల కళాశాల ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనలను విశ్వవిద్యాలయాల గ్రాంట్సుకమిషన్‌తో సంప్రదించి పరిశీలించేందుకు ఒక కమిటీని నియమించడానికి కేంద్ర విద్యాశాఖమంత్రి హామీ యిచ్చారని అఖిలభారత విశ్వవిద్యాలయ, కళాశాల అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి ప్రొ॥ ఎ. కె. బోరిల్ నేడిక్కడ చెప్పారు.

ఈ సంఘ ప్రధాన కార్యదర్శి ప్రెసిడెంటు ప్రొ॥ ఆర్. సత్యన్నారాయణ (ఉస్మానియా) వివిధ రాష్ట్రాలనుండి ప్రతినిధులు కలసి గత వారం ఢిల్లీలో విద్యామంత్రికిఒక మెమోరాండం సమర్పించారు.

ఆ మెమోరాండంలో భారతదేశంలోని అన్ని కళాశాలల ఉపాధ్యాయులకు ఒకే విధమైన వేతనాలు యివ్వాలని కోరారు.

విశ్వవిద్యాలయ సంఘాలలోను సెనేట్లలోను, అకాడమిక్ కౌన్సిళ్ళలోను, విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల నియామకంలోను ఉపాధ్యాయులకు హెచ్చు ప్రాతినిధ్యం కావాలని ప్రతినిధివర్గం కోరింది.

విశ్వవిద్యాలయాలలో వి అన్ని కళాశాలల అధ్యాపకులచే ఎన్నుకోబడిన యిద్దరు ప్రతినిధులకు యూనివర్సిటీ సిండికేట్‌లో స్థానం వుండాలని వీరు ప్రధానంగా కోరారు

కమ్యూనిస్టు అభ్యర్థి ఏకగ్రీవ ఎన్నిక

తిరుపతి మున్సిపాల్టీలో; 24 సీట్లకు 185 మంది పోటీ

తిరుపతి, ఏప్రిల్ 7

తిరుపతి పురపాలక సంఘ 20 వార్డులలో గల 24 సీట్లకు 185 మంది నామినేషన్లు దాఖలుచేశారు. ఉపసంహరణలు యీనెల 28వ తేదీన జరుగనున్నవి.

షెడ్యూల్డుప్రైబ్సు సీటు అయిన 18 వార్డు నందు శ్రీ గంగయ్య తప్ప మరి ఎవరూ నామినేషన్ వేయలేదు. అందువలన శ్రీ వెలుగోటి గంగయ్య ఎన్నికైనట్లు ప్రకటించబడినది.

శ్రీ గంగయ్య తిరుపతి పురపాలక కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి పట్టణ కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు కూడా.

నామినేషన్ వేసినవారిలో తిరుపతి పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ డి. జగన్నాథం కూడా వున్నాడు. వీరు 10 వ వార్డులో పోటీచేస్తున్నారు.

గతంలోవున్న పురపాలక సంఘ కౌన్సిలర్లలో శ్రీ నారాయణశెట్టి (8 వ వార్డు) మాత్రం యీ ఎన్నికలలో నిలబడుటలేదు. మిగతా అందరు యీ దఫాకూడా పోటీ చేస్తున్నారు.

కలకత్తాలో పోలీసు కాల్పులు: ఇద్దరి మృతి

కళా ప్రదర్శన సందర్భంగా

కలకత్తా ఏప్రిల్ 7

నిన్న సాయంత్రం దక్షిణ కలకత్తాలో రవీంద్ర సరోవర్ ప్రాంతంలో ఉద్రిక్త జనసమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు జరిపిన కాల్పులలో ఒక వ్యక్తి మరణించినట్లు, సుమారు 100 మంది గాయపడినట్లు పోలీసులు తెలియజేశారు

రవీంద్రసరోవర్ స్టేడియంలో బొంబాయి, పశ్చిమ బెంగాల్‌కు చెందిన కళాకారుల ప్రదర్శనలు చూడానికి ప్రజలు వచ్చారు. మైక్‌లు పనిచేయకపోవడంతో, స్టేడియంలోని ప్రేక్షకులు రెచ్చిపోయి కుర్చీలు, బల్లలు విరగగొట్టారు. కొన్నింటికి నిప్పు పెట్టారు.

శాంతియుతంగా చుట్టవలసిందిగా కళాకారులు చేసిన విజ్ఞప్తులు ఫలప్రదమైనాయి.

బయటవున్న ప్రజలు స్టేడియంలోకి తోసుకురాకుండడానికి ప్రయత్నించారు దానితో అక్కడి వాలంటీర్లతోనూ పోలీసులతోనూ ప్రజలు ఘర్షణ పడ్డారు. ప్రజలు రాళ్లు రువ్వినట్లు పోలీసులు పేర్కొన్నట్లు పోలీసులు తెలియజేశారు.

పోలీసులు లాఠీఛార్జి జరిపి, సుమారు 50 రౌండ్లు బాష్పవాయువు ప్రయోగించారు. 50 మంది పోలీసులతోసహా సుమారు 100 మంది ప్రజలు గాయపడ్డారు చికిత్సనిమిత్తం వారిని ఆసుపత్రిలో చేర్చారు.

అల్లర్లు దక్షిణకలకత్తాలోని వివిధ ప్రాంతాలకు వ్యాపించాయనీ వచ్చిపోయే కార్లపైన ప్రజలు రాళ్ళుదుపి సుమారు దశను కార్లకు నిప్పుపెట్టినట్లు పోలీసులు చెప్పారు.

అగ్నిమాపక దళంవారు మంటలను ఆర్పుతుండగా ప్రజలు వారిపై రాళ్లదుర్వారు. కొందరికి దెబ్బలు తగిలాయి. అగ్నిమాపక దళానికి చెందిన వాహనాలు దెబ్బతిని పోయాయి. ఈ సందర్భంగా ఎలుపురిని అరెస్టు చేశారు అర్ధరాత్రి జరిపిన కాల్పుల్లో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు.

వరదలవల్ల 20 మంది మరణం

టెహరాన్, ఏప్రిల్ 7

ఇరాన్‌కు వాయువ్యంగాను అజర్‌బైజాన్ ప్రాంతంలో గత శనివారంనాడు వచ్చిన వరదలవల్ల దాదాపు 20 మంది మరణించి వుంటారని తెలుస్తుంది. వరదలవల్ల చాలా ప్రాంతం కొట్టుకొని పోయింది.

ఇరాన్. రిష్యా సరిహద్దు ప్రాంతంలోని 310 గ్రామాలలో ఎక్కువగా మరణాలు సంభవించినట్లు తెలుస్తుంది. వరద ప్రాంతాలలో వార్తా సంబంధాలు తెగిపోయినట్లు అధికారులు తెలియజేశారు. హెలికాప్టర్ల ద్వారా ఆహారం మొదలగు పదార్థాలను సరఫరా చేస్తున్నారు.

సినీ ఉద్యోగుల సదస్సు వాయిదా

రాజమండ్రి, ఏప్రిల్ 6

రాష్ట్రంలో నెలకు పరిస్థితి ఉన్న కారణంగా ఏప్రిల్ 20 21 లలో జరుగవలసిన ప్రథమ ఆంధ్రప్రదేశ్ సినీ ఉద్యోగుల సదస్సు జూన్ మొదటి వారానికి వాయిదా పడింది.

అచ్చటమైన తేదీ తర్వాత ప్రకటించబడుతుంది

తమిళనాడులో వర్షాలు

మద్రాసు, ఏప్రిల్ 7

కోయంబత్తూరు పట్టణానికి మంచినీరు సరఫరాచేయు శిరువాణి ప్రాంతంలో వర్షాలు పడుటవల్ల, రాష్ట్రంలోని తీవ్ర కరువు పరిస్థితులు కొంతవరకు తొలగిపోవచ్చును అ ప్రాంతంలో ఏప్రిల్ 5 వ తేదీ రాత్రి 17 అంగుళాల వర్షం పడింది. కోయంబత్తూరుకు నీటి సరఫరాలో పడిచిన కోతను తాత్కాలికంగా తొలగించారు.

పెరియార్ ఆయకటు ప్రాంతంలో గత వారం సాయంత్రంనుండి వర్షాలు పడుతున్నట్లు వార్తలందాయి. ఈ ప్రాంతంలో 20 మి. మీ. నుండి 52 మి మీ వరకు వర్షం పడినట్లు వివిధ ప్రాంతాలవారి రిపోర్టులవల్ల తెలుస్తున్నది. అదేరోజు రాత్రి మధురలోనూ చిన్న చిన్న జల్లులుండ్డాయి.

తిరునల్‌వేలికొండా శనివారం రాత్రి భారీ వర్షం పడింది. ఎండు మిరపలు నాటిన ఆయకట్టులకు ఈ వర్షం చాలా వుపయోగపడుతుంది. ఉత్తర ఆర్కాటుజిల్లాలో 10 అడుగులపాటు వర్షం కురిసింది

కేరళ రాష్ట్రంలోని కాలికట్, తిరువనంతపురం ప్రాంతాలతో బారీవర్షాలు పడుతున్నట్లు వార్తలందాయి

పశ్చిమాసియాపై అగ్రరాజ్యాల సూచన

ఇజ్రాయిల్‌కు ఆత్మహత్యా సదృశ్యమట!

టెల్‌అవీవ్ ఏప్రిల్ 6

పశ్చిమాసియా సంక్షోభ పరిష్కారానికి నాలుగు అగ్రరాజ్యాలుపెట్టే షరతులను అంగీకరించడం ఇజ్రాయిల్‌కు ఆత్మహత్యా సదృశ్యమైన విషయమని, ఇజ్రాయిల్ రక్షణ మంత్రి జనరల్ మోషేదయాన్ నేటి రాత్రి చెప్పాడు

కార్మెల్ పర్వతశ్రేణి గ్రామాల విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూ జనరల్ దయాన్ "అగ్రరాజ్యాల ఒత్తిళ్ళకి అంగీకరించం"అని చెప్పాడు

సూయజ్ కాలువనుండి తమను ఈజిప్టు సైన్యాలు గెంటివేసే స్థితిలో లేవని ఆయన అన్నాడు.

అలాచేయడానికి వారికి శక్తిలేదు. వచ్చే వేసవిలోగాని మరే సమయంలోనైనా వారేమి చేయలేరు.

పశ్చిమాసియాలో పరిస్థితి మందుగిడ్డంగిలాటిది. అది ఏ నిమిషాన పేలుతుందో తెలియదు గాబట్టి అగ్రరాజ్యాల ఒత్తిళ్ళం తప్పనిసరియని ఎసిడెంట్ నిక్సన్ చెప్పిన దానిని కుడానవేసికొని ఈజిప్టు యుద్ధానికి సిద్ధపడుతున్నదని ఆరోపించాడు.

ఇదంతా పట్టకల్పన అని శ్రీ దయాన్ చెప్పాడు ఎగ్జిమాసియా సంక్షోభం రగుల్పటలేదు అరబ్ రాజ్యాలు అందుకు సమాయత్తం కావడంలేదు. అందువల్ల అమెరికా రష్యాల మధ్య ఆయుధపోటీ జరుగదని ఆయన అన్నాడు.

సూయజ్ సంక్షోభం చల్లారలేదు ఈజిప్టు మానవ గనుల త్రవ్వకం, కాలువ పొడవున వున్న పట్టణాల విషయంలో ఇంకా వివాదముంది. అరబ్, ఇజ్రాయిల్‌ల మధ్య యుద్ధ ప్రమాదం లేదు. ఎందుకంటే అరబ్‌లు మమ్మల్ని జయించలేరు కాబట్టి మాపై యుద్ధాన్ని యికముందు ప్రకటించరు అని ఆయన అన్నాడు.

కాన్సర్ నివారణకు క్రొత్త ఔషధం

టోకియో, ఏప్రిల్ 7

పుట్టు గొడుగులనుండి కాన్సర్ వ్యాధి నివారణకు శక్తివంతమైన ఔషధాన్ని కనుగొనుటలో జపాను డాక్టర్లు విజయం సాధించినట్లు యోమీరి అనే వార్తాపత్రిక నేడు ప్రకటించింది

జాతీయ కేన్సర్ కేంద్రంలో పని చేయుచున్న డాక్టర్ గోరోచి హరా ఆయన అనుచరులు ఈ ఔషధాన్ని కనుగొన్నట్లు ఆ పత్రిక తెలియజేసింది.

ఈ ఔషధంతో ప్రయోగాత్మకంగా కొన్ని వేల ఎలుకలకు వ్యాపింపజేసి కేన్సరును నివారించారు. మానవులు వుపయోగించే విధంగా ఈ ఔషధాన్ని తయారు చేయుటకు డాక్టర్లు ప్రయత్నిస్తున్నారు.

ఆంధ్ర సాంస్కృతిక సమితి ఆధ్వర్యాన నృత్య ప్రదర్శన ఇచ్చిన కుమారి లంక అన్నపూర్ణ

త్వరలో బీహారు మంత్రివర్గం విస్తరణ

40 మందివరకువుండవచ్చునని ముఖ్యమంత్రి వెల్లడి

పాట్నా, ఏప్రిల్ 6

బీహార్ మంత్రివర్గాన్ని ఏప్రిల్ 8న విస్తృతం చేయనున్నట్లు బీహారుముఖ్యమంత్రి సర్దార్ హరిహరసింగ్ నేడు పి. టి. ఐ. కి చెప్పారు. ఆయన ఢిల్లీనుండి నేడు యిక్కడికి తిరిగి వచ్చారు.

విస్తరణ అనంతరం మంత్రివర్గంసంఖ్య సుమారు 40 వరకు వుంటుందని పత్రికా గోష్ఠిలో ఆయన చెప్పారు ప్రస్తుతం సమాన సంఖ్యగల మంత్రులు స్టేట్ మంత్రులలో కూడిన రెండు అంతస్తుల మంత్రివర్గాన్ని. నెలకొల్పాలని మాత్రమే ఆలోచిస్తున్నారు.

మార్చి 7న ప్రమాణస్వీకారం చేసిన 12 మంది మంత్రులలో జనతాపార్టీ నాయకుడు రాంఘరీరాజా కామాత్య నారాయణ సింగ్ మంత్రి ఎవరికి రాజీనామా యిచ్చిన విషయం పాఠకులకు విదితమే.

"ఏ పని అయినా ఆలోచించి చేయాలి"

విజయవాడలోని శ్రీ వాణీ దాల విద్యాలయం విద్యార్థుల అభినయం

నగర గర్భంలో నగరం

గౌహతి, ఏప్రిల్ 7

గౌహతి నగరం మధ్యలో గల అంబరీ ప్రాంతంలో జరిగిన త్రవ్వకాల్లో భూమి ఉపరితలానికి అయిదడుగుల లోతున పురాతన జనావాసమొకటి యిటీవల బయట పడింది.

ఈ త్రవ్వకాల్లో బయట పడిన బొగ్గులు, నల్లని నునుపైన కుండపెంకులు వంట పొయ్యిలు, యిటుకలు గూడలను బట్టి యిదొక పురాతన జనావాసమని తలస్తున్నారు. ఇది ఎంత పురాతనమైనదో అందనా వెయ్యటానికి కాశీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పండమెంటల్ రీసెర్చిలో పరిశోధనలు జరుగుతాయి.

బొగ్గులు, కచ్చికలతో కూడిన ఒక పొర కూడా కనుగొనబడింది.

ఈ త్రవ్వకాలను గౌహతి విశ్వవిద్యాలయానికి చెందిన మానవ శాస్త్ర విభాగాధిపతి శ్రీ ఎమ్. సి. గోస్వామి నాయకత్వం వహించారు.

కచికల పొరను బట్టి పురాతన జనావాసం పెద్ద అగ్ని ప్రమాదంలో నాశనమై యుండవచ్చుననీ లేక అది శ్మశానమై యుండవచ్చుననీ త్రవ్వకాలను పరిశీలిస్తున్న డాక్టర్ టి.సి. శర్మ అభిప్రాయ పడుతున్నారు.

మత సామరస్య రక్షణకు బెంగాల్ ప్రభుత్వ నిశ్చయం

కలకత్తా, ఏప్రిల్ 6

పశ్చిమ బెంగాల్‌లో మత సామరస్యాన్ని పరిరక్షించేందుకు ఐక్య సంఘటన ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని మత కొట్లాటలను రెచ్చగొట్టే వారికి ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు హెచ్చరిక చేశారు.

గత వారం హుగ్లీ జిల్లా తెలినిపారాలో జరిగిన అల్లర్లలోను, తరువాత జరిగినపోలీసు కాల్పుల్లోను 13 మంది వ్యక్తులు చనిపోయిన విషయం విశాలాంధ్ర పాఠకులకు విదితమే.

తెలినిపారాలో జరిగిన బహిరంగ సభలో జ్యోతిబాసు ప్రసంగిస్తూ పైహెచ్చరిక చేశారు.

ముందున వేసుకున్న పథకం ప్రకారం, రాజకీయోద్దేశాలతో పై విచ్ఛిన్న చర్యలు కూరుకునివున్నవని ఆయన అన్నారు.

శ్రీ యస్. ఎం. జోషి సమర్థన

బెంగాల్ ఐక్య సంఘటన ప్రభుత్వంలో చేరనందుకు

కలకత్తా, ఏప్రిల్ 6

పశ్చిమ బెంగాల్లో ఎర్రిస్థితి కలవరపెట్టేగా వుందనీ అందుచేతనే తాము ఐక్య సంఘటన ప్రభుత్వంలో భాగస్వామిగా చేరలేదనీ. సంయుక్త సోషలిస్టు పార్టీ చైర్మన్ శ్రీ యస్. యం. జోషి నేడిక్కడ చెప్పాడు.

నక్సల్‌బరీ వాదులకు వ్యతిరేకంగా పోరాడిన తమ కార్యకర్తలను విడుదల చెయ్యకుండానే, నక్సల్‌బరీవాదులను విడుదల చేశారనీ; అదే కలవరపెట్టేదిగా తయారైందనీ పార్లమెంటులో ప్రసంగిస్తూ జోషీ అన్నాడు.

ఇప్పటికే పెద్దదిగావున్న మంత్రివర్గాన్ని మరింతగా విస్తరించడం తనకు ఇష్టం లేదనీ, ప్రధానమైనది ఐక్యతేనని అన్నాడు.

తెలంగాణాలో జరుగుతున్న వేర్పాటు వర్యలను పరిశీలనలో కి తీసుకోనందుకు జాతీయసమైక్యతామండలిఅధ్యక్షురాలు ప్రధాని ఇందిరాగాంధీని ఆయన విమర్శించారు.

అహింసామార్గ ఆవశ్యకత

అజయ్‌ముఖర్జీ ప్రసంగం

కలకత్తా ఏప్రిల్ 6

ప్రజలలో అహింసామార్గాన్ని ప్రచారం చెయ్యవలసిన అవసరముందని పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి శ్రీ అజయముఖర్జీ నేడిక్కడన్నారు.

భారతీయ సంస్కృతి సంస్థచే ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీపై గోష్ఠిలో ఆయన పాల్గొంటూ గాంధీ హింసాయుత పద్ధతుల కంటే అహింసాయుత చర్యలే శక్తివంతమైనవని చూపించారనీ. అహింస ఆధ్యాత్మిక శక్తిమీద ఆధారపడిందని అన్నారు.

శ్రీ కె.ఎల్. మహేంద్ర హైదరాబాద్ రాక

హైదరాబాద్, ఏప్రిల్ 7

హైదరాబాద్ కమ్యూనిస్టు పార్టీ సిటీ కౌన్సిల్ కార్యదర్శి కామ్రేడ్ కె. యల్. మహేంద్ర తన జన్మను పర్యటన ముగించుకొని విన్న యిక్కడికి తిరిగివచ్చారు.

అమెరికాలో 50వేల మందితో వియత్నాంయుద్ధ వ్యతిరేక ప్రదర్శన

—పెంటగన్ కలవరం

న్యూయార్క్, ఏప్రిల్ 7

వియత్నాంలో అమెరికా జరుపుతున్న ఘాతుకాన్ని వ్యతిరేకిస్తూ, వియత్నాం యుద్ధాన్ని వెంటనే ఆపుచేయాలని కోరుతూ నిన్న అమెరికాలో 50 వేలమంది ప్రదర్శకులు మూడు మైళ్ళన్నర పొడవున్న యాత్ర జరిపారు.

ఈ ప్రదర్శనలో పౌర దుస్తులలో 200 మంది సైనికులు కూడా పాల్గొన్నారు. పౌర కూడరినుంచి సైనిక శిబిరాలవరకూ గల మూడున్నర మైళ్ళదూరం వరకు ఈ ప్రదర్శన జరిగింది.

"యుద్ధాన్ని వెంటనే నిలుపుజేయండి" అన్న బోర్డులను ధరించి ప్రదర్శన జరిపారు.

గత సంవత్సరం ప్రెసిడెంట్ క్యాంప్ సమ్మెలో తిరుగుబాటు చేశారన్న ఆరోపణపై అరెస్టుచేసిన 27 మంది సైనికులను వెంటనే విడుదల చేయాలని వీరు డిమాండు చేశారు.

ప్రదర్శన ప్రారంభానికి ముందు ఏ విధమైన ఉపన్యాసాలు లేవు. ప్రెసిడెంట్ క్యాంపులో సైనికులు ప్రదర్శన చేసిన సందర్భంలో ఒక క్యాంపులోనుండి కాల్పులకు మరణించిన సైనికుని తల్లి శ్రీమతి ఇంగా బంచ్ ప్రసంగించారు.

ఈ ప్రదర్శన అమెరికా సైనిక కార్యాలయానికి తీవ్ర ఆందోళన కలిగించింది

1968 మార్చి 31 వ తేదీన అమెరికా అధ్యక్షుడు తాను, రిడైర్ అవుతున్నట్టు ఎక్కడికక్కడనే శాంతి యాత్రలు ఆగిపోయాయి. జనవరిలో ప్రెసిడెంట్ నిక్సన్ అధికారంలోకి రాగానే, శాంతి సాధన నిమిత్తం అమెరికా విధానంలో మార్పు వుండగలదని ప్రజలు ఆశించారు.

శాంతిధారకోసం పారిస్‌లో రహస్య చర్చలు జరుగుతున్నాయని ప్రముఖ్యాధికారులు ప్రకటనలు చేస్తున్నా, యుద్ధవ్యతిరేక ప్రదర్శనలు శాంతి ఎప్పుడు గిడకన్న భావనను కోర్పుతున్నారు

అమెరికాలో నిరుద్యోగి అరెస్టు

(అర్పన్) న్యూయార్క్, ఏప్రిల్ 6

అమెరికా అధ్యక్షుడు శ్రీ రిచర్డ్‌నిక్సన్‌ను దంపగలనని బెదిరించిన 20 సంవత్సరాల వయస్కుడైన ఒక నిరుద్యోగిని నేడు పోలీసులు అరెస్టు చేశారు.

నిరుద్యోగియైన మిఖాయిల్ సేస్కీ బెలిపోసులో మాట్లాడుతూ ప్రెసిడెంటు నిక్సన్‌ను దంపగలనని బెదిరించాడు. అనవేటర్ పోలీసులు వీర్యాడు చేయగా పోలీసులు అతనిని అరెస్టు చేసినట్లు హర్యాన్ పోలీసు చెప్పాడు

ప్రెసిడెంటును ఎందుకు దంపుతానని బెదిరించాడో వీరు తెలుపలేదు

ఎమెస్ మంత్రి త్వరలో భారత్‌రాక

ఏథెన్స్, ఏప్రిల్ 6

దక్షిణ ఎమెస్ విదేశాంగ మంత్రి ఫైజల్ అబ్బాస్ లిబియాత్వరలో భారత దేశాన్ని ఇతర దేశాలను సందర్శించి వచ్చునని విదేశ మంత్రిత్వ శాఖ వర్గాల ద్వారా తెలియవచ్చింది. స్నేహ దేశాలు. అరబ్బు దేశానికి సంబంధాలను పటిష్టం చేయడానికి ఈ పర్యటన ఉపయోగ పడగలదని ఆ వర్గాలు చెప్పాయి.

కుటుంబ నియంత్రణ శిక్షణా కేంద్రం

వానపల్లి ఆరోగ్య కేంద్రంలో

అంబాజీపేట ఏప్రిల్ 8

తూర్పుగోదావరిజిల్లా కొత్తపేట సమితికి చెందిన వానపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యాన గతనెల 28-30 తేదీలలో కుటుంబ నియంత్రణశిక్షణాశిబిరం నిర్వహింపబడినది.

వానపల్లి పంచాయతీ సర్పంచ్ శ్రీ బండారు సత్యనారాయణమూర్తి జాతీయతా కాన్ని ఆవిష్కరించారు. సమితి అధ్యక్షులు శ్రీ చింతం వెంకట్రామయ్య శిక్షణా తరగతులను ప్రారంభించారు. దేశ ఆర్థిక పరిస్థితులు, జనాభా గురించి శ్రీ టి. సుబ్బారావు (బి. డి. వో.) వివరించారు. మూడురోజుల పాటు నిర్వహింపబడిన శిక్షణా తరగతులలో కుటుంబ నియంత్రణ అవశ్యకత, దాని వలన కలుగు సత్ఫలితాలు, విద్యకు-కుటుంబ నియంత్రణకుగల సంబంధం. దంపతిద్వారా పోషణ-తల్లుల కర్తవ్యం, పరిమిత కుటుంబంవలన కలుగు లాభాలు మున్నగు విషయాలపై శ్రీయుతులు; డా. వెంకంరత్నం, రమణమూర్తి, ఎ. సంపదరావు, జి పుల్లయ్య, ఎ. నారాయణమూర్తి, డా॥ బి భాస్కరరావు, కుమారి. బి. దమయంతిగార్లు ప్రసంగించారు. శిక్షణ తరగతులకు 60మంది హాజరయ్యారు. తరగతులలో పాల్గొన్నవారికి శ్రీ చింతం వెంకటామయ్యచే యోగ్యతా పత్రాలు బహుకరింపబడ్డాయి మెడికల్ ఆఫీసర్ (ఎస్.పి) డా॥ భాస్కరరావు వందన సమర్పణ చేశారు. (వి. వి.)

డెల్టా గన్నవరం హత్య కేసు

సెషన్సుకోర్టులో ఏప్రిల్ 15 నుండి విచారణ ప్రారంభం

(విశాలాంధ్ర విలేకరి)

అంబాజీపేట ఏప్రిల్. 8.

తూర్పుగోదావరి జిల్లా డెల్టా గన్నవరం జంట హత్యల నేర విచారణ జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ కె. వెంకటరంగయ్యగారిచే ఈ నెల 15 నుండి ప్రారంభం కానున్నది. ప్రాసిక్యూషన్ తరపున సాక్షులైన 26 మందిని 15-10 తేదీలలో విచారణజరుపుతారని తెలుస్తున్నది అమేరకు. ఆయా తేదీలలో సాక్ష్యమిచ్చుటకు సెషన్స్‌కోర్టుకు హాజరు కావలసిందిగా సాక్షులకు సమన్లు జారీచేయబడినట్లు తెలుస్తుంది.

మట్పు రైలు ప్రమాదంలో 5 గురి మరణం

మట్పు, ఏప్రిల్ 7

జపాన్‌లో మట్పు రైల్వేస్టేషన్ వద్ద నున్న కావలాలేని రైల్వేగేటు దగ్గర ఒక వ్యాను రైలు ఢీకొన్న పరితంగా 5 గురు మరణించారు.

వ్యానులోనున్న 4 గురు ప్రయాణీకులు డ్రైవరు అక్కడి కక్కడే మరణించారు. మరియొక వ్యక్తి ఆస్పత్రికి తీసుకవెళ్లిన తరువాత మరణించారు. రైలు మొదటిపెట్టెకొంచెం దెబ్బతిన్నదని, అందులోని ప్రయాణీకులెవ్వరూ గాయపడలేదని పోలీసులు తెలియజేశారు.

ప్రీమియమ్ తగ్గింపు పథకాల్ని ఎల్. ఐ. సి అన్వేషణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

ప్రీమియమ్‌ను తగ్గించాలని సిఫారసు చేసిన కమిటీ నివేదికను ఎల్. ఐ. సి వారికి లిస్తున్నదని కేంద్ర ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ పి. సి. సేఠీ నేడు ప్రశ్నోత్తరాల సమయంలో లోక్‌సభకు చెప్పారు.

పరిపాలనాసంస్కరణల కమిటీసిఫార్సుల మేరకు ఎల్. ఐ సి.వి పునర్నిర్మించాలని కొందరు సభ్యులు కోరగా యిటీవల భీమా సంస్థ యిచ్చు కట్టుకోవడానికి ఒక నిర్దిష్ట కార్యక్రమాన్ని చేపట్టిందని, తద్వారా లక్ష జనాభాకు తగ్గకుండావుండే 50 పట్టణాలలో యీ పథకాన్ని విస్తరింప జేయడానికి నిర్ణయించడమైనదని మంత్రి చెప్పారు.

(లక్షపైగా జనాభావున్న పట్టణాలకే యీ పథకం పరిమితం.)

వెలువడింది

అన్నదాత

వ్యవసాయదారుల పవిత్ర మాస పత్రిక

ఏప్రిల్ సంచిక

అరటిపండ్లరాజు శ్రీ భాస్కరరాజుపై ప్రత్యేక సచిత్ర వ్యాసం, నూతన వ్యవసాయ పరికరం "రామపలక" పరిచయం, ధాన్యం పురుగు పట్టకుండా నిల్వచేసే విధానాలపై నిపుణుని వ్యాసం, స్ప్రింక్లర్ పద్ధతి సాగుపై వివరజ్ఞాత్మక వ్యాసం, ఈ సంచికలోని ప్రత్యేక ఆకర్షణలు. ఎరువుగా పశువుల పేడ, కొడవలి-కోత యంత్రం, రాష్ట్రంలో ప్రత్తి అభివృద్ధి, పశువుల అర్రు వాపు, గొఱ్ఱెల పెంపకం, ఇత్యాది వ్యాసాలు, మామూలు శీర్షికలతో, అన్నదాత ఏప్రిల్ సంచిక వెలువడింది. నేడే మీ కాపీని ఏజంటు వద్ద కొనండి. ఏడాది చందాకడితే మీ కాపీ నెలనెలా మీ యింటికే వస్తుంది.

విడిప్రతి వెల రూపాయి

సాలుచందా పన్నెండు రూపాయలు

అన్నదాత

అబిడ్ సెంటర్,

హైదరాబాదు-1

ఫోన్: 46626

Kiron

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: వేమూలపల్లి శ్రీకృష్ణ, ముద్రణ : వ్యక్తంత్ర ఆఫ్సెట్ ప్రింటర్స్, విజయవాడ-4.